

దేవుడమ్మ
దేవుడమ్మ
దేవుడమ్మ
దేవుడమ్మ
దేవుడమ్మ
దేవుడమ్మ

సచిత్ర మాస పత్రిక

7 A. శివాజీ స్ట్రీట్

టి. నగర్. మద్రాసు-17.

విడి ప్రతి వెల :

ఒక రూపాయి

ఏడాది చందా

పన్నెండు రూపాయలు

సంపుటి 11

మార్చి 1973

సంచిక 2

సంస్థాపకులు :

శ్రీ. కే. వి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్ :

శ్రీమతి వి. లీలావతి రాఘవయ్య

అసోసియేట్ ఎడిటర్:

వ్యాస్‌చంద్

Edited & Published by V. Leelavaty Raghavaiah, 7-A, Sivaji Street, Madras-17 and Printed by B. V. Narasimha Rao, at Sri Krishna Chitra Printers 7, NageswaraRao Road, Madras-17 Associate Editor: Vyaschand

ముఖ చిత్రం :

దీపి ఇంటర్ నేషనల్ వారి

"దేశోద్ధారకులు"



రామవిజేతా ఫిలింస్

రామరాజ్యం

లక్ష్మీ ఫిలింస్ రిలీజ్


స్క్రీన్‌ప్లే-దర్శకత్వం కె.బాబూరావు • నిర్మాత కె.ఏ.ప్రభాకర్

తొలిమాట

రైళ్ళ రాకపోకలు సరిగా లేనందువలన ఫిబ్రవరి సంచిక అపుజేసి మార్చి సంచిక విడుదల చేస్తున్నాము. ఈ విషయం పాఠకులు, ఏజంట్లు, ప్రకటనదారులు గ్రహించ ప్రార్థన.

* * *

ఈనెల ఉత్తరాల శీర్షికలో ప్రచురితమైన రచయిత శ్రీ వల్లూరి విజయకుమార్ గారి జవాబు మాకు తృప్తి కలిగించింది. పాఠకులు కూడా మాతో ఏకీభవిస్తారనుకొంటాము.


పద్మనాభం సమర్పించు 1000 నవ్వుల హాస్యచిత్రం
రేఖా & మురళీ ప్రొడక్షన్స్
ఆజన్మ బ్రహ్మచారి
నిర్మాత: బి. పురుషోత్తం
స్క్రీన్‌ప్లే - దర్శకత్వం
పద్మనాభం

ఉత్తరాలు

ఎడిటర్‌గార్కి-

యివాళ అనుకోకుండా జ్యోతి చదవటం తటస్థించింది. అలవాటు ప్రకారం తొలిమాటతో ప్రారంభించాను. అందులో రామచిలకని గురించిన విమర్శ చదివాక నివ్వెరపోయాను ఉత్తరాలద్వారా చలి-చీకటి అబ్బాయి నవంబరులో ప్రచురితమయిందని గ్రహించాను. నేను నెల్లాళ్ళుగా టూరింగ్‌లో వుండటం మూలాన కథలు చదవగలిగేంత టైంలేకపోయేది.

పాకల సీతగారు రాసిన వుత్తరం నాకు దిగ్భ్రాంతి బాధ కలిగించింది, ప్రచురితమయిన కథలనే ప్రచురించటాని కిచ్చేంత మూర్ఖుడిని ఆశపోతునూ కాను. తొలిమాటలో మీరు నామీద ఘాటయిన విమర్శనచేసి! కర్తవ్యాన్ని నెరవేర్చారు కానీ మీరు బాగా యెరిగిన వ్యక్తి యిలా చేస్తాడని యెలా అనుకుంటున్నారు! దానికి కారణం వుందో లేదో అనే ఆలోచన లేకుండా ఒకే కథని పలుపత్రికల్లో ప్రచురించుకోవాలనుకుంటున్నట్టు భావించేసారు. అది నా దురదృష్టం.

మీకు మీ ద్వారా పాఠకులకి నేను చెప్పాల్సిందొక్కటుంది. 1970 లో నేను రామచిలక కథ వ్రాసాను. తర్వాత సరస సంపాదకుని కలిసాను. ఆయన తర్వాత చెబుతానని అన్నారు. ఇది 197- ఆగస్టు లేక సెప్టెంబరు నెలల్లో జరిగుంటుంది. తర్వాత 1972 లో మీరు ప్రచురిస్తున్నట్టు చెప్పారు. వెంటనే సరస సంపాదకులని కల్సుకోవాలని వెళ్ళాను ఆయనలేరు. నా కథ గురించి అక్కడే పనిచేసే ఒక వ్యక్తి పెండింగ్ ఫైల్లో చూసి కథని సెలక్టు చెయ్యలేదన్నారు.

కథని తిరిగివ్వమని కోరాను. అది దొరకలేదు. వారికి యీ కథని మీరు ప్రచురిస్తున్నట్టు చెప్పి నా కర్తవ్యాన్ని నెరవేర్చాను. తర్వాత ఆగసు 72 లో మీరు ప్రచురించారు.

కానీ యిప్పుడే తొలిసారిగా 1971 జూలైలో సరసలో ప్రచురించబడ్డట్టు పాకల సీతగారి లేఖ ద్వారా తెలిసింది. ప్రచురించిన వారు కనీసం ప్రతి కూడా పంపలేదు. ఇలాగే 1970 లో 'భరించలేని జాలి' కథని వాలి కేకకి పంపాను, నాకా పత్రిక ప్రతి 1971 సెప్టెంబరులో వచ్చింది దాని మీద 1971 జూన్ అని ముద్రితమయి వుంది. ఇప్పుడా పత్రికే లేదు. పొరపాట్లు జరుగుతాయి. కానీ నా మీద అభిమానం వుంచిన పాఠకులని సంపాదకులని నేను మోసం చెయ్యను. చెయ్యలేను.

పాఠకులు మీరు ఆలోచించి నా కథలు పత్రికలలో ప్రచురించుకోవాలన్న కోరికున్నదని భావిస్తే తప్పు నాదే అని నిర్ణయిస్తే—నేను వెంటనే రచయితగా విరమిస్తాను. దయచేసి నన్నెరిగిన నా పాఠకులు సంపాదకులు తప్పక జవాబివ్వగలరని పత్రికా ముఖంగా యెదురు చూస్తూ

—వల్లూరి విజయకుమార్

తోషిబా పాప్యులారిటీ పోటీ

ఎంట్రీ ఫీజు లేదు. **మీరు బహుమతి పొందగలరు.**

మొదటి బహుమతి : ఒక స్కూటర్ వెస్పా లేక ఆల్విన్ రెఫ్రిజిరేటర్. ద్వితీయ బహుమతి : ఒక టేప్ రికార్డర్ లేక ఆటోమేటిక్ కెమేరా లేక రేడియోగ్రామ్. మూడవ బహుమతి : (100) తోషిబా జపాన్ మోడల్ రూ. 275-00 లు విలువచేసే త్రీ బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టరు. నాల్గవ బహుమతి : (10) తోషిబా జూనియర్ జపాన్ మోడల్ రూ. 250-00 లు విలువచేసే త్రీ బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్.

మీరు చేయవలసినది ?

42 (నలభైరెండు) నుంచి 57 (యాభైఏడు) వరకు గల అంకెలను నిలువుగా, అడ్డముగా, అయిమూలలుగా ఎటు కూడినా 198 (నూట తొంభై ఎనిమిది) మొత్తం వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి వాడి పై గడులను పూరించవలయును.

ఎంటన్స్ ఫీజు : లేదు. ఇది పాప్యులారిటీ పోటీ మాత్రమే.


ఆఖరి పోస్టింగ్ తేది : 15-3-73 ఫలితముల తేది : 25-3-73


సహాయము కొరకు 190 మొత్తముగల నమూనా.

52	42	51	45
47	49	40	54
41	55	46	48
50	44	53	43

పోటీ నిబంధనలు : 1) ఎంట్రీలకు సాధారణ కాగితం వాడవలెను. 2) దిద్దులు, సవరణలుగల ఎంట్రీలు అంగీకరింపబడవు. 3) ప్రమోటర్ల తీర్మానమే ఖాయమైనది. చట్టబద్ధముగా న్యాయమైనది. 4) ఎంట్రీ యొక్క సక్రమము మా అఫీషియల్ సీల్డు సొల్యూషన్‌తో సరిపోల్చి ఖచ్చితముగా చూడబడును. నగదు రూపంలో ఏ బహుమతీ యివ్వబడదు. 5) మొదటి బహుమతి : అఫీషియల్ సొల్యూషన్‌తో సరిపోయినదానికి యివ్వబడును 6) ద్వితీయ బహుమతి : (5) అఫీషియల్ సొల్యూషన్‌తో సరిపోయేట్లున్న పై మూడు అడ్డ వరుసలకు. 7) మూడవ బహుమతి : (100) ఏ వరుసలోనైనా, ఏ సంఖ్యతోనైనా అఫీషియల్ సొల్యూషన్‌తో సమానంగా వున్నవాటికి. 8) అదృష్టవంతులైన ఎంట్రాంట్స్‌కు 10) నాల్గవ బహుమతి. 9) గెలుపొందినవారు సదరు బహుమతులు పొందుటకు పోస్టేజి, ప్యాకింగ్, లైసెన్స్ ఫీజులు చెల్లించవలయును. 10) మూడవ బహుమతి పొందినవారుకూడా పైన తెల్పిన ఖర్చులతోసహా ట్రాన్సిస్టరు ఖరీదులో సగం చెల్లించటమేకాకుండా మా షరతులకు లోబడి వుండాలి, 11) ఫలితముల కోరువారు 45 పైసల పోస్టల్ స్టాంప్స్ పంపవలెను. 12) ఒక కుటుంబంనుంచి ఒక ఎంట్రీమాత్రమే పంపాలి. 13) మీ విలాసము ఇంగ్లీషు లేక హిందీలోనే వ్రాయవలెను. 14) కటింగు లేక నిబంధనల కాపీ భవిష్యత్తులో ఉపయోగార్థం మీ వద్ద ఉంచుకోండి.

CONTROLLER CONTEST: JAPAN ARTS (M-198)
POST BOX NO. 15:4, NEW DELAI-6


1
2
3
4



ఆంధ్ర జ్యోతి వీక్లీ తిరగేస్తున్నాను. కొత్త కెరటాలులో ఎవరో రచయిత్రి గురించి పడింది, ఆంధ్రుల అభిమాన రచయిత్రిట' నేనూ ఆంధ్రుణ్ణే! కానీ ఒక్క తెలుగు పుస్తకం కూడా చదివిన పాపాన పోలేదు అందుకే ఆవిడ అభిమానుల్లో చేరలేకపోయాను. ఒక్కక్షణం ఆవిడ ఫోటోవైపు చూశాను. క్రింద ఆవిడ గురించి రాసిన వాక్యాలు బావున్నాయి ది మోస్ట్ గ్లామరస్ రైటర్ ఇన్ తెలుగూట' సంచలనం కలిగించే నవలలు రాసిందిట! సస్పెన్స్‌తో పాఠకులని ఉద్రూత లూగిస్తుందిట!

అంత గొప్పపేరు సంపాయించుకున్న ఆవిడ మీద నాకు కాస్సేపు జెలసీ వేసింది? అన్ని నవలలు ఎలా రాయగలదో అన్పించింది నాకు నాటకం పెట్టాలి చేసే బద్ధకం! ఒక్క ఆ రచయిత్రి మీదే కాదు అన్ని రంగాల్లోనూ పేరు ప్రఖ్యా

తులు పొందుతున్న వాళ్ళంటే-ఎందుకో తెలియదుగానీ నాకు జెలసీ వేస్తుంది ఘంటసాల గొంతు రేడియోలో విన్పిస్తుంటే తాయారు సర్వం మర్చిపోయి రేడియోని అతుక్కుపోతుంది అలాంటి సమయాల్లోనూ—నేనూ కాలేజీలో చదువుకునేటప్పుడు ఆడపిల్లలు రాజేష్‌ఖన్నా అంటే వెర్రెత్తిపోయేవారు అలాటప్పుడు,

మా ఫ్రెండ్సంతా కిషోర్‌కుమార్ ఆరాధకులు। కిషోర్ రికార్డ్స్ ఒక్కటి కూడా వదలకుండా కొనేస్తారు-అప్పుడూ

ఇలాగే నేను ఘంటసాల, రాజేష్ ఖన్నా, కిషోర్‌కుమార్‌ల మీద, విపరీతంగా జెలసీపడేవాణ్ణి. నేనే వాళ్ళయి వుంటే బావుండేది అన్పించేది. ఇప్పుడిప్పుడు నాకు శత్రుఘ్న సిన్హామీద కోపంగా వుంది. ఎందుకంటే మా క్రింది అంతస్థులో ప్రొఫెసర్ గారమ్మాయి ఈ మధ్య అతణ్ణి గురించే కలవరిస్తూందిట। ఆ అమ్మాయేకాదు మొత్తం దేశంలోని అమ్మాయిలందరూ। మొన్న స్టార్ అండ్ స్టయిల్‌లో అతని ఫొటో చూశాను పెద్దబొమ్మవేసి ఆడపిల్లలు అతని చేతులమీంచి, కాళ్ళ మీంచి వేళ్ళాడుతున్నట్టు వేశారు అంత అభిమానంట ఆడపిల్లలకి అతనంటే। ఇంక అతను గొప్పలు కొట్టడం కూడా అలాగే వుంది తను తప్పకుండా యింటర్నేషనల్ స్టార్ అయితీరుతాడట.

నాకు అతన్ని అభిమానించే అమ్మాయిల మీద వెర్రికోపం వచ్చింది ఈ అమ్మాయిలకసలు బుద్ధిలేదు వాళ్ళవెనక పడ్డానికి। ఛ ఛ। వాళ్ళ విలువ వాళ్ళే పోగొట్టుకుంటున్నారు అనుకున్నాను.

నా ఆలోచన్లు తాయారు వైపు మళ్ళాయి గోడ గడియారం ఎనిమిది చూపిస్తోంది తాయారు మార్నింగ్ వాక్ నుంచి ఇంకా తిరిగిరాలేదు. ఒక్కో వయసులో ఒక్కో రకంగా మార్పులు వస్తూ వుంటాయి మనిషి శరీరంలో। అది సహజం। పెళ్ళికి ముందు సన్నగా గాలి వీస్తే ఎగిరిపోయేలా వుండే తాయారుకి నాతో పెళ్ళయ్యాక ఏడాదికి బాగా ఒళ్ళొచ్చేసింది, నేనేం దానికి పట్టించుకోలేదుగానీ తాయారు మాత్రం పెద్ద రాద్ధాంతం చేసేస్తోంది

అసలు దానిది విచిత్ర స్వభావం। అది అమాయకత్వమో, వెర్రో, నాకే అర్థం కాదు ఒక్కోసారి। తాయారు హిందీ సినిమా తారల ఆరాధకురాలు। వాళ్ళల్లా వుండాలని తెగతాపత్రయ పడుతుంది ప్రపంచం అడవిలాంటిది, అందులో గంధపు చెట్లూ వుంటాయి అడవి మానులూ వుంటాయి, కావాలంటే మాత్రం అడవి మానుకి సుగంధం వస్తుందా। తాయారుకి హిందీ స్టార్స్ లావణ్యం వస్తుందా?

“నువ్వు సినీస్టార్‌లా లేకపోయినా, నాకు నువ్వంటే ప్రాణం। అని నచ్చ

చెప్పినా తాయారు విన్పించుకోలేదు. పోనీ ఆ చేసే డైటింగ్ సక్రమంగా కూడా చెయ్యదు. అన్నం తగ్గించిందికానీ చిల్లర తిళ్ళు విపరీతంగా పెంచేసింది. విటమిను టాబ్లెట్స్ కాకుండా, బలం అని పొద్దున్నా సాయంత్రం, నాలుగేసి గోధుమ రొట్టెలు పావుసేరు పాలు తాగుతుంది, రాత్రిఅరటి



యాపిల్ మొదలైన పళ్ళు। వీటివల్ల విపరీతంగా పెరిగిపోతున్న శరీరం తగ్గడానికి రోజూ ఎక్సర్‌సైజు క్రింద మార్నింగ్ వాకు. అవీ తాయారు పద్ధతులు। శరీరం తగ్గడానికివేరే ఎక్సర్‌సైజు చెయ్యక్కర్లేదు. ఆడవాళ్ళకి ఇంటిపనే ఎక్సర్సైజ్।" అనిచెప్పాను ఓసారి. వినలేదు సరిగదా నన్ను తినేసేటంత తీవ్రంగా చూసింది.

మాకు వంటకి ఇంటిపనికి, బట్టలు తకడానికి వేరేవేరే ముగ్గురు పని వాళ్ళున్నారు. తాయారుకి పనిచేస్తే ఎక్కడ నీరసించి పోతానోనని భయం। ఓసారి వంటవాడు రాకపోతే వంటలో నాకు సహాయం చేసినందుకు ఆ సాయంత్రం పాలుకాపివి ఎక్కువ తాగి, రెండ్రోజులు రెస్టుతీసుకుంది. ఇంక శరీరం పెరగదూ మరి?

తొమ్మిదిన్నరకి నేను భోజనంచేసి,

యూనివర్సిటీకి వెళుతూండగా. వచ్చింది తాయారు. మొహం పీరవంగా. దిగులుగా వుంది. తాయారు వైపు సరిగా చూడని నేను బైకట్టుకుంటూ అడిగాను.

"ఏం డియర్! ఇంత లేటయింది? మర్చిపోయి ఆ జ్యోతిలో జోక్‌లా అనకాపల్లిదాకా వెళ్ళిపోలేదుకదా కొంపతీసి!"

సన్నగా ఏడుస్తున్న శబ్దం వినిపించింది ఉలిక్కిపడి వెనక్కి తిరిగాను తాయారు తప్పుచేసినదానిలా కొంగునోట్లో పెట్టుకుని వెక్కివెక్కి ఏడుస్తోంది.

"అరె! ఏమైంది?" నేను ఒక్క ఒక్క అంగలో తాయారు దగ్గరికి వెళ్ళాను బైపక్కన పడేసి నేను అడగడమే ఆలస్యం తాయారు భోరుమంది

"ఏమిటా ఏడుపు పిల్లీగా! ఏమైంది?" తాయారు మొహంపైకెత్తాను. వెక్కిళ్ళ మధ్య తాయారు చెప్పిన మాటలకి, నాకు కోపం, నవ్వూ రెండూ వచ్చాయి. తెలవారుజామున నాలుగున్నరకి తాయారు మార్నింగ్‌వాక్‌కి బీచ్‌వెంబడి వెడుతుంటే ఎవడో దొంగ కత్తిచూపించి మెడలోవీ చేతులవీ నగలన్నీ మంగళసూత్రంతో సహా తీసేసుకున్నాడుట. ఆ తర్వాత నాకు తెలిపిన విషయమేమంటే ఇరవై మూడో నెంబరు ఇంటి వాళ్ళింట్లోకూడా తెల్లవారుజామున ఎవడో దొంగ కన్నం వేశాడుట. నయమే. తాయారుని ప్రాణాలతో వదిలాడు. నేను విట్టూరుస్తూ తాయారుతో ఓదార్పుగా అన్నాను.

"పోతే పోయాయిలే వెధవ నగలు! ఆ కత్తితో ఆ వెధవ పొడిచివుంటె ఏం చేసేదానివి?"

తాయారు కళ్ళముందు ఆ దొంగ మెదిలాడేమో, భయంతో నన్ను కరుచుకుపోయింది. భుజాలుపట్టి దూరంగా నెట్టాను. నాకు బాగా కోపం వచ్చింది.

"వెధవ ఎక్సర్‌సైజులు మానెయ్! ఆడదానివి ఒక్కత్తివీ ఆ చీకట్లో ఛఛ! నువ్వు మనిషివికాదు. బుద్ధివుంటే ఇలా ప్రవర్తించవు. ఇంకనుంచీ ఆ ఎక్సర్‌సైజ్ నువ్వు చెయ్యడానికి వీల్లేదు" అన్నాను ఖచ్చితంగా! తాయారు నావైపు భయంగా చూస్తుండిపోయింది. నా కళ్ళముందు ఆ దొంగ. తాయారు, బీచ్ వాకింగ్ మెదిలాయి.

* * *

రెండ్రోజులు వాకింగ్ మానేసినందుకు తాయారు విలవిలలాడి పోయింది. తన శరీర లావణ్యం తగ్గిపోయినట్లు దిగులుపడిపోయింది! ఈ మధ్య విజయచిత్రలో జయలలిత, జీనత్ అమన్ మొదలైన స్టార్స్ ఆడవాళ్ళకి అందంగా వుండడానికి కొన్ని ఎక్సర్‌సైజుల గురించి రాశారు. ఏదో పెన్నిధి దొరికినంత సంబరపడిపోయింది తాయారు. నేనే లేకపోతే ప్లేన్ టిక్కెట్టు కొనుక్కునివెళ్ళి

ఆ జయలలితకి. బొంబాయిలో జీనత్ అమన్‌కి పాదనమస్కారాలు చేసివచ్చే దేమో! వాకు ఆ స్టార్స్‌మీద ఒళ్ళు మండిపోయింది. అవి వాళ్ళు రాసినవి కావనీ. వాళ్ళ సెక్రటరీలు రాసినవనీ తాయారుకి చెప్పినా మానదు. నా కోపం అంతా మాగ్‌జైన్స్‌మీదకి మళ్ళింది. పనీ పాటా లేకపోతే సరి ఇలాటి శీర్షికలు వెయ్యడానికి! తాయారులాంటి ఇల్లాళ్ళకి అవి చూస్తే వికట బుద్ధులు పుడతాయని వాళ్ళకి తెలియదా?

నా గోడు తాయారే వినలేదు. ఇక



భగవంతుడు వింటాడా? మర్నాడు తాయారు ఎక్సర్‌సైజు మొదలెట్టింది. వాటిల్లో స్కిప్పింగ్, శిరసాసనం ముఖ్యమైనవి. నిజంగా ఈ రెండు ఎక్సర్‌సైజులూ మంచివే. శిరసాసనం వెయ్యడం వల్ల రక్తప్రసారం బాగా జరుగుతుంది. రక్తం తలక్రిందులుగా ప్రవహించడం వల్ల, నరాలన్నీ ఉత్తేజంగా ఉండి కొత్త ఉత్సాహం పుట్టుకొస్తుంది. అది వేసిన పది నిమిషాలవరకూ తల భారంగావుంటుంది కానీ. ఆ తర్వాత హాయిగా వుంటుంది. చక్కగా నిద్రపడుతుంది.

తాయారు పడగ్గదిలో సామాన్లన్నీ ఓ మూలకి జరిపేసి, గోడదగ్గర తలగడా వేసింది. తలుపులు వేసుకుంటూ నన్ను చూసి ఓసారి వెక్కిరించింది. నే నవ్వాను. నా చిరునవ్వు రెండునిమిషాల్లో చెరిగిపోయింది. పడగ్గదిలో ధబ్ మన్న చప్పుడు వినిపించింది. ఏదైనా క్రింద పడిందేమో! నేను అలాగేకూర్చుని కిటికీ లోంచి ఎండలో వెండిలో తళతళా మెరుస్తూ, దూరంగా కన్పిస్తున్నసముద్రం వైపు చూస్తున్నాను. క్రింద మెట్లమీంచి ప్రొఫెసర్‌గారమ్మాయి కాలేజీకి కాబోలు వెళ్ళడానికి దిగుతోంది. క్రింద రోడ్డు మీద నీలంరంగుకారు ఎండలో మెరుస్తోంది. బీచ్ మా యింటికి చాలా దగ్గర పడంవల్ల ఇరవైనాలుగు గంటలూ సముద్రపు హోరు విన్పిస్తూనే ఉంటుంది. తుఫానులాంటి గాలివాన వచ్చినప్పుడయితే ఈ యూనివర్సిటీసైడ్ క్వార్టర్సులో వుంటున్న నాలాంటి వాళ్ళకి గుండెలు పీచుపీచుమంటాయి. ఆ తుఫానుకి సముద్రం పొంగి ఇళ్ళని ముంచేస్తుందేమోనని భయంవేస్తుంది. సాధారణంగా యూనివర్సిటి క్వార్టర్స్ అన్నీ రెండేసి అంతస్థులు. మాకు పై వాటా ఇచ్చారు. అలాంటి వాన సమయాల్లో మా పై భాగం కూలిపోతుందేమో క్రిందకి వెళ్ళి నుంచోవాలనిపిస్తుంది. ఆ వాన తగ్గేవరకూ కాలూ-చెయ్యీ ఆడదు. తర్వాత మామూలుగా ఎండొచ్చాక, నా ఆలోచనంకి, నా భయానికి సిగ్గువేస్తుంది నాకు!

గదిలోంచి మూలుగు వినిపించింది. గబగబ తలుపుదగ్గరకి పరిగెత్తాను. గబ గబ తలుపుతట్టాను.

"తాయారూ! తలుపుతియ్యి!"

"లేవ లేకపోతున్నాను" ఎక్కెక్కి ఏడుపు వినిపించింది. నాకు కంగారుతో మతిపోయింది. తాయారే క్రిందపడిపోయింది. ఏ చెయ్యో విరిగిపోలేదుకదా! తలుపు విరక్కొట్టేలా తోశాను. ఠక్కున తెరుచుకుంది. తాయారు శిరసానంవేస్తూ క్రిందపడిపోయింది వెల్లకిలా పడిపోతూ భయంతో చెయ్యితో నేలని ఆసరాగా చేసుకోబోయిందట! కుప్పలా మూలపడి వుంది. ఆచెయ్యి ముట్టుకు చూశాను కెవ్వుమనిఏడ్చింది ఆచెయ్యి కదపలేక పోతోంది. బాధతో ఏడుస్తోంది. కోపం తెచ్చుకోవల్సిన సమయంకాదది. ఒక్క క్షణం అలాగే తాయారువైపుచూసి ఒక్కంగలో కిటికీదగ్గరకి నడిచాను.

ప్రొఫెసర్ గారమ్మాయి కారులోఎక్కి కూర్చుంటోంది గట్టిగా చప్పట్లు చరుస్తూ పిలిచాను. ఆ అమ్మాయి ఆగి తల పైకెత్తి నా వైపు విచిత్రంగా చూసింది. పరిచయం కూడాలేని నేను అలా అసందర్భంగా పిలవడం ఆ అమ్మాయికి కోపం తెప్పించిందేమో!

పదినిముషాల్లో ప్రొఫెసర్ గారమ్మా

నూతన సంవత్సర పాప్యులారిటీ పోటీ

ఈ పత్రిక పాఠకులందరికీ వేలరూపాయల విలువచేసే బహుమతులు గెలుపొందండి. ఎంట్రీఫీజు లేదు.

మొదటి బహుమతి. ఒక స్కూటర్ వెస్పా లేక ఆల్విన్ రిఫ్రిజిరేటర్. ద్వితీయ బహుమతి: ఒక టేప్ రికార్డర్ లేక ఆటోమేటిక్ కెమేరా లేక రేడియోగ్రామ్ మూడవ బహుమతి: (540) జపాన్ మోడల్ యాషికా సూపర్ డీలక్స్ త్రీ బ్యాండ్ రూ. 275-00 లు విలువ గల ఆల్వరల్డు ట్రాన్సిస్టర్లు. నాల్గవ బహుమతి: (10) జపాన్ మోడల్ యాషికా జూనియర్ రూ. 275-00 లు విలువగల త్రీ బ్యాండ్ ఆల్వరల్డ్ ట్రాన్సిస్టర్లు.

మీరు చేయవలసినది ?

7 (ఏడు) నుంచి 22 (ఇరవై రెండు) అంకెలవరకు ఒకేపర్యాయం వాడుతూ ఖాళీగళ్ళు అడ్డముగా, నిలువుగా, ఐమూలలుగా కూడిన 58 (యాభైఎనిమిది) వచ్చునట్లు పూర్తిచేయవలెను.

ప్రవేశరుసుము లేదు. ఇది ఒక పాప్యులారిటీ పోటీమాత్రమే.

ఆఖరి పోస్టింగ్ తేది: 8-3-73 ఫలితముల తేది: 10-3-73

సహాయము కొరకు 54 మొత్తముగల నమూనా.

20	7	8	19
10	17	14	13
15	12	11	16
9	18	21	6

పోటీ నిబంధనలు: 1) సాధారణ కాగితం వాడవలెను. 2) దిద్దులు, సవరణలుగల ఎంట్రీలు అంగీకరింపబడవు. 3) ప్రమోటర్ల తీర్మానమే ఖాయమైనది. 4) నగదు రూపములో ఏ బహుమతీ ఇవ్వబడదు 5) మొదటిబహుమతి: 1) అఫిషియల్ సీల్డ్ సొల్యూషన్‌తో సరిపోయిన దానికి యివ్వబడును. 6) రెండవ బహుమతి 1) అఫిషియల్ సొల్యూషన్‌తో సరిపోయేటువున్న పై మూడు అడ్డవరుసలకు. 7) మూడవ బహుమతి. 540) ఏ వరుసలోనైనా. ఏ సంఖ్యలోనైనా అఫిషియల్ సొల్యూషన్‌తో సమానముగా వున్నవారికి. 8) నాల్గవ బహుమతి: 10) అదృష్టవంతులైన ఎంట్రాంట్స్‌కు. 9) గెలుపొందిన వారు సదరు బహుమతులు పొందుటకు పోస్టేజి, ప్యాకింగ్, లైసెన్సు ఫీజులు చెల్లించవలయును. 10) మూడవ బహుమతి గెలుపొందినవారుకూడా పై తెలిపిన ఖర్చులతో సహా ట్రాన్సిస్టరు ఖరీదులో సగం చెల్లించటమే కాక మా షరతులకు లోబడి వుండాలి 11) ఫలితములు తెలిపిన తరువాత లైసెన్సుఫీజు మొదలైనవి డిపాజిట్ చేయవలయునని విజేతలకు ఉత్తరం వ్రాయబడును. 12) ఫలితములకొరకు 25 పైసల స్టాంపులు పంపండి. 13) ఒక కుటుంబమునుంచి ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. 14) మీ విలాసమును ఇంగ్లీషు, హిందీలోనే వ్రాయవలెను. 15) కటింగు లేక నిబంధనల పత్రమును భవిష్యత్తులో ఉపయోగార్థం మీవద్ద ఉంచుకోండి.

ASAHI JAPAN CORPORATION
KATRA KHUSHALRAI, NEW DELHI

యికి జరిగిందంతా చెప్పాను. తాయారుని ఆకార్లోనే కింగ్‌జార్జి హస్పిటల్‌కి తీసుకెళ్ళడానికి ఆ అమ్మాయి సాయపడింది తాయారు ఎక్సర్‌సైజ్ సంగతి నేను ఆ అమ్మాయికి చెప్పలేదు. పెట్టె చేతిమీదపడి చెయ్యి నలిగిందన్నాను.

కారులో అంతబాధలోనూ కూడా తాయారు ప్రొఫెసర్ గారమ్మాయి నాజూకయిన శరీరలావణ్యంవైపు కళ్ళు విప్పార్చి చూస్తోంది. నేను కోపంగా చూసేసరికి కళ్ళు వాల్చుకుంది.

ప్రొఫెసర్ గారమ్మాయి ఎంత అందగత్తో, అంత ముభావి. కారులో నాతో కాస్సేపు బాతాఖానీ వెయ్యలేదు. నేను థ్యాంక్స్ చెప్పి మొహం పక్కకి తిప్పుకుని ఎటో చూస్తూ, 'నో మెన్షన్ ప్లీజ్!' అంది.

తాయారుని డాక్టరుగారు పరీక్షించారు. చెయ్యి ఫ్రాక్చర్ అయిందిట! కనీసం మూడు నెలలయినా హాస్పిటల్‌లో వుంచాలిట! నేను ఒక్కణ్ణీ నీరసంగా యింటికి వచ్చాను

* * *

మరో మూడ్రోజుల తర్వాత-తాయారుని హాస్పిటల్లో చేర్పించిన మూడో రోజు మంచి శుభవార్త తెలిసింది, మేం రిపోర్ట్ యిచ్చిన పోలీస్ స్టేషన్‌లో ఆ దొంగ పట్టుబడ్డాడు తాయారు నగల్లో మంగళసూత్రం మాత్రం దొరికిందిట!

హాస్పిటల్‌కి కేరియర్ తీసుకెళ్ళినప్పుడు, అది తాయారుకి చూపించాను. భక్తిగా కళ్ళకద్దుకుని మెడలో వేసుకోబోయింది. అటు ఇటూ ఎవ్వరూ లేకుండా చూసి నేను చప్పున దాని చెయ్యి పట్టుకుని ఆపి, మంగళసూత్రం నేనే మెడలో వేశాను. తాయారు మంచం మీది నుంచి నావైపు వత్తిగిల్లుతూ అమాయకంగా నవ్వింది.

"మనకి మళ్ళా పెళ్ళయింది!"

"అవును! మనిద్దరం వధూవరులం! ఆ దొంగ పురోహితుడు. సరేనా? మరి శోభనం రాత్రెప్పుడు?" తాయారు పెదవుల మీదకి వంగబోయాను. చప్పున తడబడి సరిగ్గా కూర్చున్నాను డాక్టరుగారు లోపలికి వచ్చారు.

తాయారు మెడచుట్టూ చేతికి కలిపి పెద్ద కట్టువుంది, నేనే అన్నం కలిపి తినిపించాను.

* * *

మరో మూడు నెలల్లో తాయారు హాస్పిటల్ నుంచి డిశ్చార్జి అయి ఇంటికి వచ్చింది హాస్పిటల్ నుంచి మొహమాటం కొద్దీ తక్కువ అన్నం తినడం వల్లనే, ఏమో తాయారు బాగా చిక్కిపోయింది.

"నీ ఎక్సర్‌సైజ్‌కి థ్యాంక్స్ చెప్పాలి! నువీ మధ్య బాగా కనిపిస్తున్నావ్" ఇంటికి రాగానే ఆత్రంగా తాయారుని దగ్గరకి లాక్కున్నాను. తాయారు కట్టు తీసిన సంగతి మర్చిపోయిందేమో. చెయ్యి

మడిచే వుంచడం అలవాటయింది ఆమెకి. నేను ఆ చెయ్యివితీసి నా భుజంమీద అదిం చాను. తాయారు గారాబంగా.

"మూడు నెలలనుంచీ ఎక్సర్‌సైజు చెయ్యడంలేదు. రేపట్నుంచీ.. ."

"వీల్లేదు."

"అదికాదండీ!...."


"ఏదికాదు! మళ్ళా నీ హాస్పిటల్ ఖర్చు నేను భరించలేను."

"అయ్యో రామా! అస్తమానూ పడ తానా ఏమిటండీ?"

"వీల్లేదన్నానుగా!"

"అయితే నాతో మాట్లాడకండి! తాయారు అలిగింది. ఆ రోజంతా నాతో మాట్లాడలేదు. మూడు నెలలనుంచీ తాయారు ఎడబాటే దుర్భరంగా వుంది నాకు. ఇక అది కళ్ళముందు కదులుతూ, మాట్లాడకపోతే ఎలావుంటుంది? తాయా రుని ఆసనాలు తప్ప మిగిలిన ఎక్సర్ సైజ్‌లు ఏవైనా చేసుకో మన్నాను. మర్నాడు స్కిప్పింగ్ చేస్తానంటూ గది లోకి వెళ్ళింది. వెంటనే నోటికి చెయ్యి అడ్డం పెట్టుకుని తిరిగివస్తూ గబగబ పెరట్లోకి పరిగెత్తింది బాత్‌రూం వైపు.

నేను మళ్ళా ఏమైందోనని భయ పడుతూ బాత్‌రూంలోకి వచ్చేసరికి తాయారు పైప్ దగ్గర మొహం కడు క్కుంటోంది.



"తాయారూ!" పిల్చాను సిగ్గుపడింది నేను దగ్గరకి వెళ్ళి మొహం పైకెత్తాను.

"ఇంక మరో ఏడాదివరకూ ఎక్సర్ సైజ్ చెయ్యడానికి వీల్లేదుకదూ!" తాయారు సిగ్గుపడిపోతూ, తలూపింది.

"థాంక్ గాడ్!" నేను దాన్ని దగ్గరకు లాక్కుని చెవిలో.

"పోనీలే నీ వెయిట్ సగం మనబాబుకిచ్చెయ్యి!" అన్నాను. తయారు ఆ సిగ్గులోనే.

"నాకు పాపే కావాలి!" అంది. అదిరి పడ్డాను.

"ఎందుకూ? నా లాంటి వాడి కొంప ముంచడానికా? వద్దు వద్దు. నాకు బాబే కావాలి!"

తయారు సమాధానం చెప్పలేనట్టుగా నాలో పరవశంగా వదిగిపోయింది. బహూశా ఆ పరవశం. పుట్టబోయే పాప చెయ్యబోయే ఎక్సర్ సైజ్, డైటింగ్ గురించే లేక బాబయితే, వాడా బస్కీలా తియ్యడం గురించి కలలు కనడం వల్లనో! నాకు తెలియలేదు.

గ్రామ్స్: "Eataraee" | ఆఫీసు ఫోను: 35970

ప్రొ: డి. జయశంకర్ | రెసిడెన్సు: 446593

లలితా ఏజన్సీస్

65, గోవిందప్ప నాయక్ వీధి, మద్రాసు - 1.

లేబరేటరీ, యిండస్ట్రియల్, టెక్నికల్ కెమికల్సు

డైస్ దొరుకును.

కబుర్లు

చలసాని ప్రసాదరావు

ప్పాపం! అమాయకులు! వాళ్లలో వాళ్లే తన్నుకు చస్తున్నారు!" "అని మనమీద జాలిపడి దయ దలచినట్లున్నారు కేంద్ర సాహిత్య అకాడమీలోని ప్రభు వరేణ్యులు." అలన్యం అయితే. తెలివి మీరిపోయి వాళ్లంతా కలిసి ఏకంగా మనల్నే తంతారేమో అని కూడా సదరు సాహిత్య ప్రభువులు దూరాలోచనచేసి ఉండవచ్చును. ఏమయితేనేం గానీ. చాలా సంవత్సరాలుగా తెలుగు వాళ్లకు సాహిత్యం అంటూ ఉందనే సంగతే మరచిపోయిన ఢిల్లీ సాహిత్య పాదుషాలు ఈసారి తెలుగువాళ్లకు చమ్కీటోపీని ప్రసాదించేరు.

ఏనాడో ఈ అకాడమీలు పుట్టక ముందు శ్రీ శ్రీ వ్రాసిన కవితల్నివాడు తీరికగా చదివించుకు విని "ఫర్వాలేదు. బాగానే ఉన్నట్లున్నాయే! కుర్రవాడు పైకి రాగల వాళ్లాగే ఉన్నాడు ఇప్పుడే కాస్త మంచి చేసుకుందాం!" అను కున్నట్లు న్నారు.

"నాయనా! విప్లవం-విప్లవం అంటు న్నావు. ఇబ్బందుల్లో ఉన్నట్లున్నావు. ఇంద! ఓ వంద ఫుల్ బాటిల్స్. ఓ ఓ వంద ఫుల్ చికెన్స్ ప్రసాదిస్తున్నాం. అందుకో!" అన్నట్లుగా అనవాయితీగా పెట్టే సాహిత్య వార్షికాల పదులోంచి ఓ అయిదువేల రూపాయల వాయినం ప్రకటించేరు.

ఈ వాయినాల్ని. వార్షికాల్ని సదరు శ్రీ శ్రీ ఏనాడో హేళన చేసిఉన్నాడు. అకాడమీల్ని "అగాధమీలు. అనాథమీలు" అంటూ ముద్దు ముద్దుగా వాటిని ప్రశంసించే ఉన్నాడు. అంధ పరదేశ సాహిత్యా గాధమీలో తన కోసం వేసిన చందన ప్పీటను లోగడనే విరసం వాళ్ళకు భోగి మంటల్లో వేసుకుని వేడెక్కమని ఉదారంగా దానంచేసి పారేశాడు కూడా.

ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలుగా వర్ధిల్లే సదరు అగాధమీల కన్నింటికి హెడ్డాఫీసయిన ఢిల్లీలోని కేంద్రసాహిత్య అకాడమీ వాళ్ళు ఇప్పుడు శ్రీశ్రీ దగ్గర కొచ్చి "ఫర్వాలేదు. తమరూ ఓ కవి లాగే కన్పిస్తున్నారు. ఇదుగో మేం కూడా ఓ సర్టిఫికేట్ ఇస్తున్నాం." అన్నట్టు ఫోజుపెట్టి అయిదువేల పువ్వు

కని తరింపమంటున్నారు. పనిలో పనిగా విప్లవాత్మకతను కూడా గుర్తించ మంటు న్నారు.

"రెండు పెగ్గులు బిగించి. రెండు శ్రీలు ధరించి వెలుగు కవితా విపంచి" అని శ్రీశ్రీని వర్ణించాడో పెద్దమనిషి, ఆ శ్రీలూ. పెగ్గులూ తరిగినా-పెరిగినా అతను మాత్రం కవి హృదయాల్లో వెలుగుతూనే ఉన్నాడు. నేటికి సరిగా మూడేళ్ళనాడు అత నికి అభిమానులంతా కలిసి ఘనమైన సన్మా నంచేసేరు. ఆనాడు దొరికిన శ్రీశ్రీ సమస్త రచనల్నీ పోగేసి ఆరు సంపు టాలుగా అచ్చేసి అతనికే సమర్పించేరు. మరేకవికీ జరగని గౌరవమది.

ఇది జరిగిన మూడేళ్ళకు మన అకా డమీ దుశ్శాలువాల శాస్త్రుల్లు నిద్రలేచి మేమూ ఉన్నాం అంటూ బయల్దేరేరు.

శ్రీశ్రీకి ఈ గౌరవాలూ. వేలూ క్రొత్తవేంగావు. కేవలం కవిత్వంతో సినీ వ్యాపారుల మీద మెరుపుదాడిచేసి శ్రీని లాక్కొచ్చి కాళ్ళ వద్ద పడేసుకొన్నాడొక నాడు. అంత త్వరగానే ఆవిడ పరారై పోతే నిర్లిప్తంగా నవ్వుకోగలిగాడు కూడా

పెగ్గుమీద పెగ్గువేసి ఎవరికీ అక్కర్లేని కవితల్లి కాలక్షేపం చేసిన రోజులూ ఉన్నాయి. అందుకు అపాలజీలు చెప్పు కున్న క్షణాలూ-ఉన్నాయి.

"తప్పులయితే అందరూ చేస్తారు: త్యాగాలు కొందరే చేయగలరు" గానీ శ్రీశ్రీ తప్పులు సునాయాసంగా చేసేయ గలడు. ఎత్తి చూపితే "అయ్యో! నే చేసింది తప్పన్న మాట: సరే: అయాం దేదో అయిందిలే!" అనేసి లెంపలు వేసు కోగలడు అమాయకంగా: ఉంటే. ఉన్న దాన్ని కళ్ళు మూసుకోకుండానే త్యాగమూ చేసేయగలడు. అందుకే శ్రీశ్రీ అంటే అందరికీ ఇష్టం.

అది అతి లౌక్యం అని గిట్టని వాళ్ళ ఉవాచ. కాదు. చిన్నపిల్లల అమాయకత్వం లాంటి నిష్కల్మషత అని అభిమానులు సమర్థన ఏమయినా తిడుతూ కూడా తన నిష్టపడే వాళ్ళుండ గలగటం అనేది శ్రీశ్రీ ప్రత్యేకతే.

"సమకాలిక సంఘటనలకు అర్పించే స్వాగతం పకోడీల పొట్లాలకు పనికొచ్చే కాగితం" అని వ్రాసిన శ్రీశ్రీయే అలాంటి కవిత్వాన్నే వెనకేసుకు రాగలడు. "ప్రపం చాన్ని చూడలేని కవిత నిజం చూపదు. ఇసుకలోన తల దూర్చిన ఉష్ట్రపక్షి బాపతు" అని సమర్థించగలడు.

"సీ కొక సిగరెట్టిస్తా నా కొక కథ కమ్మ రాసి నయముగ నిమ్మా!" అని అడిగాడా పెద్దమనిషి. సరే, రాశేసా న్లెండి:" అని తప్పుకోనూ గలడు.

".నా కేమో లోకంలో కాకవులే కాన రారు. కవి దూషణ నన్నాకర్షించదు"



అంటూనే ''అవురా మన తెలుగింట్లో కవిరాజులు, కవి వరాహ గార్దభ ఖన కాద్యవతార మూర్తు లెందారో! అ ఆ ఇ ఈ లైన రాని యంత్రబ్రహ్మలు'' అనేయ గలడు

విన్నటిదాకా మిత్రుడుగా ఉండిన కవి పేటు ఫిరాయించగానే పత్రికా ముఖం గానే ఏకి పారేయ గలడు. 'అవేం తిట్లు సార్!' అంటే ''ఛత్! నేను వాడివి తిట్టనేలేదు. చివాట్లు పెట్టాను! అంతే!'' అని మనల్నే మందలించగలడు.

''నా పద్యాల్లో నిప్పులు ఇంకా ఎక్కువగా కక్క మంటారా గురూ!'' అనడిగిన యువకవికి ''అబ్బే! నిప్పులో పద్యాలు కక్కు'' అని ఉపదేశించిన శ్రీ శ్రీయే విప్లవ కవుల్ని సమర్థించేందుకు నిప్పులు కక్కటమే మా పని! ఎలా కక్కా లనేది మా కనవసరం! అని విమర్శకుల్ని దగాయించ గలడు.

శ్రీశ్రీ సర్టిఫికేట్లివ్వటం లోనూ, వాటిని సునాయాసంగా ఉపసంహరించు కోవటంలోనూ కూడా సిద్ధహస్తుడే!

'నీవు రాసేది చాలు! ఇక నేను పద్యాలు రాయక పోయినా పర్వాలేదు.''

అని ఓ కవిగారికో సర్టిఫికేట్ పారేసి. ఆ తర్వాత ''అబ్బే! అతను నా ఆశల్ని ఫలింపజేయలేదు. దారి తప్పిపోయాడు.

వియత్నాం యుద్ధంలో అమెరికావాడిలా సమగ్రాంధ్ర సాహిత్యంలో కూరుకుపోయాడు'' అనేయగలడు.

''అభ్యుదయ కవిత్వం విలువ అనేది ఎవడో రెండు పింఛిమిలు ఇన్నవాడు అనవలసిన పాట'' అని ఉద్ఘాటించిన శ్రీశ్రీయే ''అభ్యుదయ కవితకు కాలం చెల్లింది. ఈనాడు కావలసింది విప్లవ కవిత'' అని సింహనాదం చేయనూగలడు.

''మార్క్సిస్టు ముదిరితే అనార్కిస్టు'' అని ప్రవచించికూడా అందరివనీ అయిపోయింది. మేమే మిగిలిన, ముదిరిన మార్క్సిస్టులం అన్నట్లుగా బల్లగుద్ది మాట్లాడనూగలడు.

''మానవుడుగా నేను ఎవరికన్నా ఎక్కువకాను, కవిగా అందరికన్నా అధికుణ్ణి'' అనే ఆత్మవిశ్వాసం ప్రదర్శిస్తూనే తనను విమర్శించిన పత్రికకు లేఖరాస్తూ ''మీ విమర్శను కృతజ్ఞతతో స్వీకరించి బుట్టదాఖలు చేస్తున్నాను'' అని వాతలు వేయగలడు.

''తొలినుండీ విశ్వనాథవారిని గొప్ప కవిగా గుర్తించినవారి జాబితాలో నన్ను నేను సగర్వంగా కలుపుకుంటున్నాను'' అని తనకో సర్టిఫికేట్ ఇచ్చుకుంటూనే ''అంతమాత్రాన ఆయన చేసిన, చేస్తున్న చేయనున్న అవకతవకలన్నింటికీ హారతి పట్టనక్కర్లేదు'' అంటూ సదరు కవిసామ్రాట్టుకున్నూ ఓ సర్టిఫికేట్ పారేయగలడు

ఓ ప్రఖ్యాతుని గ్రంథాన్ని సమీక్షిస్తూ ''చవకగా గ్రంథాలందించే ఈ ప్రచురణ కర్తలు ఆ చవకదనాన్ని వెలుపు బయలు గ్రంథాల్లోని విషయానికే వర్తింపజేస్తున్నట్లున్నారు'' అని మర్యాదస్తుల్లా రోజా పెట్టనూగలడు.

''విదూషకుడి Temperament'' తనదని శ్రీశ్రీయే రాసుకున్నాడు. కనుకనే కాబోలు ఆయనగారి రాతలు రామలింగడి వాతల పద్ధతిలో ఉండి మింగనూలేని కక్కనూలేని స్థితిలోకి పడేస్తున్నాయి అయిష్టుల్నికూడా.

కనుకనే శ్రీశ్రీ అకాడమీవారి తద్దినపు భోజనాలకు భోక్తగా వెళ్ళినా, వెళ్ళకున్నా అందుకేదో ఒక జోక్ పుట్టించి కాలక్షేపం చేసేయగలడు. అది వేరేమాట.

కాపీ, ఇన్నేళ్ళ తర్వాతనన్నా అందరికీ తెలుగులోకూడా కవిత్వం అంటూ ఒకటుందని అయిష్టంగానయినా ఒప్పుకున్న ఢిల్లీ సాహిత్య పాదుషాలకు జోహార్లర్పించవలసిందే.

కనీసం ఈ ఒక్కదానికిన్నా ''ఆంధ్రులూ — తెలంగాణులూ'' సమైక్యంగా సంతోషించవచ్చు.

శ్రీశ్రీకి అవార్డు

శ్రీశ్రీకి కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి యిచ్చిందట. ఇచ్చి తన అంతస్థు పెంచుకుందట. లెనిన్ కోరిన శ్రామిక రాజ్యం రాకుండా, లెనిన్ భావం ప్రబలంకాకుండా తన విష సంస్కృతీ శరాలతోనేకాక, తుపాకులతోకూడా ఎదుర్కోడానికి వెనుదీయని వర్గమే లెనిన్ శతజయంతిని జాతరగా జరిపినట్లు శ్రీశ్రీ భావాలను వ్యతిరేకించే అకాడమీ ఆయనకో బహుమతినిచ్చి సన్మానిస్తోంది.

కాని, లోకంలోని పండితులూ, భ్రష్టులూ, దీనులూ, హీనులూ, అభాగ్యులూ అశాంతుల ఆవేదనలను తనలో యిముడ్చుకుని, లోకపుటన్యాయాలనూ, కాల్చే ఆకలి, కూల్చే వేదనలనూ బహిష్కరించే పాటలు వ్రాస్తూ, శ్రామికలోకపు కల్యాణానికి తన కవనాన్ని అంకితం చేసి భువన ఘోషకు తన వెర్రిగొంతుక విప్పి వినిపించే తపస్విగా పోనీ పోతే పోనీ సతుల్ సుతుల్ హితుల్ పోనీ, తిట్లూ రాట్లూ పాట్లూ వస్తేరానీ అంటూ తెగించి నిలబడిన శ్రీశ్రీకి ఇలాంటి బహుమతులు వస్తే గాని పోతే పోనీ

శ్రీశ్రీ బతికిన బతుకు బహుమతులకు భ్రమసిపోయే బతుక్కాదు. అది అకాడమీ అవార్డుకు అతీతమైన బతుకు. ఆయన స్వప్నాన్ని ప్రజలు నిజం చేయగలిగితే, ఆయన కలగన్న స్వర్గాన్ని రుజువు చేయగలిగితే అదే ఆయనకి అవార్డు

శ్రీశ్రీకి కావలసింది కోటుకు తగిలించుకునే అందమైన గులాబీ కాదు, ఆయనక్కావలసింది ప్రజల త్యాగాలతో తడిసి ఎరుపెక్కిన మందారం.

తాను కష్టజీవులకు నిత్యమంగళం నిర్దేశిస్తూ పాడిన పాట జాతి జనులు పాడుకునే మంత్రంగా ప్రయోగించాలనుకున్నాడు. తానొక విప్లవగీతానన్నాడు. భావివేదముల జీవనాదములు జగత్తుకంతా చవులిస్తానని ఆయన చేసిన ప్రతిజ్ఞ మరచిపోదని ఆశిదాము.

—కృష్ణవేణి



మనసూ మనిషి

కె. రామలక్ష్మి

(గత సంచిక తరువాయి)

"ఏమిటి చాలా ఆలోచిస్తున్నారు?"

ప్రశ్నించారు రావు. 'ఏంలేదు. మనం వెళ్లకపోతే... ఆలస్యం అవుతుందని' ఏం చెప్పాలో తెలియలేదు వసంతకి. ఎందుకంత సూటిగా చూస్తాడు? ఎందుకా కళ్లు అంత తీవ్రంగా వుంటాయి? ఎందుకంత శీవి?

"మీకు కాల్లో ముల్లు గుచ్చుకుంది. అది మరచిపోయారా?" నవ్వేదు రావు. తానూ నవ్వుతూ-'వంక కోసం వెతడం లేదు నేను' అంది.

పడిపోయిన పువ్వులు ఏరడం మొదలు పెట్టింది.

"మీరుండండి. నేను అందిస్తాను." అంటూ రావుగారు పున్నాగ పూలన్నీ ఏరి ఆమె ఒడిలో పోశారు. బంతి పువ్వులన్నీ ఏరి చేతుల్లో పెటారు.

ఒక్కమాట లేకుండా యిలా పని చేస్తున్నరావు చేష్టలనేచూస్తూ నిలబడింది వసంత.

సీరియల్

అలా చూస్తూనే ఏమేమిటో ఆలో చిస్తూంది.

పువ్వులన్నీ ఏరియింకా అలాగే నిలబడ్డ వసంతకేసి చూస్తూ నిలబడ్డారు రావు. ఆయన ముఖంలో మార్దవత్వం ఏర్పడింది. శిల్పి చెక్కిన బొమ్మలా చేతులనిండా పువ్వులతో నిలబడిన వసంత ఆయన కళ్లకి అప్సరసలా కన్పించింది. పొడుగాటి జడ. చిందర వందరగా నుదుటిమీద పడి ఆడుకుంటున్న జుటు. పైపెదవిమీద చిన్న పుట్టుమచ్చ. ఎందుకిలా నా యింటి కొచ్చిం దీమె? యింత ఆలస్యంగా? యింతకాలం వృధా అయిపోయాక?! అనుకున్నారు 'నా మనస్సుకే గుచ్చుకుంది—వసంత పాదం లోని ముల్లు' అనుకున్నారు

''ఎక్కడ చూస్తున్నారు ఇంద్ర ధనస్సుని? మనస్సులోనా? ఆకాశంలోనా?'' నవ్వుతూ అడిగారు.

వులిక్కిపడింది వసంత. ఆ వులికి పాటుకి పక్కకి పడబోయింది. చేయి అడ్డుపెట్టి ఆపారు రావుగారు.

"రండి వెడదాం. ఎవరూ మీరేమై పోయారో అని బాధపడకపోయినా సరస్వ తమ్మగారి మనస్సుకి విశ్రాంతి వుండదు" గట్టిగా నవ్వేశారు రావుగారు. 'వెళ్లేముందు ఒక్కటి.'' అంటూ వసంత చేతిలోంచి ఓ బంతిపువ్వు అందుకున్నారు. ఒకచేత్తో దాన్ని పట్టుకుని రెండో చేతి మునివేళ్లతో సుకుమారంగా వుండే దాని రేకులు రాస్తూ 'యీ బంతిపువ్వు బటన్ హోల్లో పెట్టుకోలేను. పోనీయండి. చెవిలో పెట్టు కుంటాను' అంటూ చెవిసందున అమర్చు కున్నారు. ఆ చిన్నిచేష్టకి తత్తర పడి పోయింది వసంత. 'ఈ ఆకర్షణ ప్రమా దమే కాదు. ప్రాణాపాయం.' అనుకుంది.

''మీరు ఎక్కువ కాలం యిక్కడే వుండక పట్నంలో వుంటారెందుకు? అక్కడ మీకేంపని?'' అని అడగాలను కున్న వసంత మాటలు పెదవి దాటకుండానే 'అదుగో టీచర్. అదిగో డాడీ' అంటూ ముందుకి పరుగెత్తి వచ్చారు పిల్లలు. వారి వెనకే వస్తున్న సుబ్బారావు - రావుగారి పక్కనే హుందాగా నడిచి వస్తున్న వసం తనిచూసి విశ్చేష్టుడయ్యాడు.

"డాడీ." అంటూ శాంతి వెళ్ళి వాళ్ళ నాన్న మీద పడింది. ఆయన దాన్నలాగే పొదవి పట్టుకుని 'మీ టీచర్ వచ్చేదాకా ఆగక ఎందుకు వెళ్ళిపోయారు? ' అంటూ అడిగారు.

''అదే....చాలా దూరంలో వుండి పోయారేమోనని మేము బయలుదేరాం' సమాధానంగా నసిగాడు సుబ్బారావు. అలాగా? అన్నట్టు ఒక్క చూపు చూసి ముందుకు సాగారు రావుగారు.

అంతా ఆయన వెనకే గబగబ నడి చారు.

సుబ్బారావుకి మటుకు వసంత చేతిలో వున్న బంతిపువ్వు రావుగారి చెవిలోకెలా వెళ్ళిందో అర్థం కాలేదు.

'దాడీ కొండ దొర!' అంటూ చప్పట్లు కొట్టి నవ్వింది శాంతి.

అప్రయత్నంగా రావుగారి చెయ్యి చెవి మీది పువ్వు దగ్గిరకి వెళ్ళింది. తీసేయబోయి. మనసు మార్చుకుని సరిగ్గా సద్ది పెట్టుకున్నారు.

ఎందుకో తెలియకుండానే వసంత హృదయం వేగంగా కొట్టుకుంది. పువ్వు తీసి పారేస్తే! ఎందుకో ఆ క్షణంలో ఆ పువ్వొక చిహ్నంగా అయిపోయింది.

అంతా కలిసిరావడం చూశారు సరస్వతమ్మగారు. 'అదిగో అబ్బాయీ వచ్చేశాడూ' అంటూ సర్దుకు్కూర్చున్నారు.

అంతా కూర్చున్నాక నూకాలు బాస్కెట్ విప్పింది. మెల్లిగా అన్నీ అందిస్తుంటే వసంత అందరికీ అన్నీ వడించింది.

'మీరూ ఒక ప్లేటు తీసుకోండి' అన్నాడు రావు వసంత వూరుకోవడంతో.

'మీరంతా అయ్యాక నేను' అంది వసంత.

''అదేమిటమ్మాయి-యిక్కడ కూడా యజమానీ ఉద్యోగీ అంటూనా! తీసుకో.' అని హెచ్చరించారు సరస్వతమ్మగారు.

'చూడండి వసంతగారూ. నేను యజమానిననీ మీరు నా దగ్గిర ఉద్యోగి అనీ కాదు. మీరు చాలా ప్రత్యేకమైన వారు. మా సరస్వతమ్మ గారెప్పుడూ అలా మాటలు తప్పుగా విరుస్తూ వుంటారు' నవ్వుతూ అన్నారు రావుగారు.

వసంత కృతజ్ఞత నిండిన కళ్ళతో ఓసారి రావుగారికేసి చూసి కళ్ళు దించుకుంది. ఆ చూపు సుబ్బారావు చూసి ఆ క్షణంలోనే తన ఓటమి ఒప్పేసుకున్నాడు మనస్సులోనే.

వసంత తను కూడా ఒక ప్లేట్లో వడ్డించుకుంది.

చాలా మౌనంగా అంతా తినడం ముగించారు. భోజనం కాగానే సుబ్బారావుగారు లేస్తూ. 'నేను కొంచెం కాగితాలు చూసుకుంటాను సార్. ఈ రోజు మీరు వెంకన్న తాతని చూస్తానన్నారుగా!' అడిగాడు.

"అవును సుబ్బారావూ సాయంత్రం వెడతాను. ఈ లోగా నువ్వా కాగితాలు సిద్ధం చేయించు'' అన్నారు.

పున్నాగ చెట్టుకి కొంచెం దూరంలో వున్న యింటివేపు వెళ్ళిపోయాడు సుబ్బారావు.

"నేనూ కాస్సేపు నడుం వాలుస్తాను.'' అంటూ అటు తిరిగి పడుకున్నారు సరస్వతమ్మగారు. మళ్ళీ బాస్కెట్ సద్దేసి పెట్టు వెనక వెళ్ళికూర్చుంది నూకాలు.

పిల్లలిద్దరూ వసంత కిటూ అటూ చేరారు.

పున్నాగ పువ్వులు తీసుకుని ...



చక్కగా గజ్జెల పట్టీడలా జడ అల్లడం నేర్పిస్తూంది వసంత. ఆమె వేళ్ళకేసి చూస్తూ కూర్చున్నారు రావుగారు....తల కింద మోచేయిని ఆన్చుకొని పడుకున్నారు.

సుందరీ శాంతా అడుగున్న వాటికి ఏదో ఒకటి చెపుతూ-జడ ఒకటి అల్లింది వసంత.

'ఇది నాకు' అని లాక్కుంది సుందరి.

దాన్నితీసి తండ్రి క్రాఫింగుకి చుటూ కిరీటంలా పెట్టింది అయినా రావుగారేం అనలేదు.

పిల్లలంటే యింత ఆప్యాయం.ఓర్పు ఉన్న యీ పెద్దమనిషి ఎందుకు వీళ్ళకి దూరంగా వుంటున్నాడు? అనుకుంది వసంత.

"వసంతగారూ, మీ రెప్పుడేనా ప-టూళ్ళు చూశారా?" కుతూహలంగా అడిగారు రావు.

''స్వామీజీ వున్న చోటు పట్నం

అయినా పల్లె అంత ప్రశాంతంగా వుంటుంది" అంది వసంత.

"అలా కాదు. అక్కడ పల్లెలో ఉన్న యిబ్బందులు వుండవుగా. మీకేం లైట్లు లేవా? కుళాయిలు లేవా?" నవ్వారు రావు గారు.

"అలాంటి యిబ్బందులని తోసిరాజని కల్గిన సుఖం శాంతి పల్లెల్లో వుంటుందని నా భావన" అంది వసంత.

"అదంతా పుస్తకాల్లో చదివి ఏర్పరచు కొన్న భావన. అసలు పరిస్థితులు చాలా దారుణంగా ఉంటాయి. ఇలా ఉంటాయిని కనీసం మీరు వూహించను కూడా వూహించలేరు. ఇక్కడ పూరి పాకలు అనారోగ్యకరమైన వాతావరణం మీలాంటి సుకుమారులు ఒక్క క్షణం కూడా సహించ లేరు" అన్నారు.

"దానికంతా కారణం ఎవరు? మీలాగా పల్లెల సంపదలని పట్నంలోనే కర్చు చేసే వారు కాదా? ఇక్కడ వుండి కష్ట సుఖాలు తెలుసుకోలేని భూకామందులు కాదా?" తీవ్రంగా అడిగింది వసంత.

ఆ తీవ్రతకి నవ్వుతూ లేచి కూర్చు న్నారు రావుగారు.

"అదీ ఉడుకు నెత్తురు అంటే. పోనీ నేనిక్కడ వుండి పొలాలు చూసుకున్నంత మాత్రాన పరిస్థితులు బాగుపడతాయి అనుకుంటున్నారా?

"కొంత తప్పక బాగుపడతాయి. యజ మాని ఎదుట ఉంటే-ఎప్పుడూ ధైర్యంగా వుంటుంది." అంది నెమ్మదిగా.

"అలాగా ..." అంటూ తిరిగి చేతి మీద తలాన్చుకు పడుకున్నారు.

"మాడు డాడీ కిరీటం పడిపోయింది" అంటూ శాంతి మళ్ళీ సర్ది పెట్టింది.

"నా లాంటి వాళ్ళు ఒకరిద్దరుంటే పరి స్థితులు బాగుపడవు చాలా మందిఉండాలి. యిప్పుడిక్కడ భూషణంగారినే తీసుకోండి. ఆయన ఎంతేనా కష్టపడతాడు-నేనిక్క డుండి అన్నీ చూసుకోవడం ప్రారం భిస్తే ."

"అయితే ఒక వ్యక్తికోసం ...చాలా మంది బాధ పడ్డం చూస్తూ వూరు కుంటారా?"

"మా అమ్మగారీ వూరు సంగతులు చాలా చెప్పినట్టున్నారు మీకు." నవ్వుతూ అన్నారు రావుగారు.

ఒత్తిగిలి పడుకున్నా ఓ చెవి యిటు పారేసిన సరస్వతమ్మగారికీ సంభాషణ అంత రుచించడంలేదు. ఒక దగ్గు దగ్గి యిటు తిరిగింది.

"అయ్యో. తలగడ లేకుండా పడు కున్నావేమిటి బాబూ. యిందు." అంటూ ఓ తలగడ అందించింది.

"పరవాలేదండీ. ఓసారి లోకాభి రామాయణం తిరగేశాం నాకూ పనివుంది మళ్ళీ ఓ గంటలో వస్తా" నంటూ తల



మీది పూలకిరీటం తీసి కూతురి తలకి తగిల్చారు చెవిలో బంతిపువ్వు భద్రంగా జేబులో పెట్టుకుంటూ "నూకాలూ, ఈ పూలన్నీ బాస్కెట్‌లో పెట్టు వాడి పోతున్నాయి' అంటూ లేచి ఆఫీసు కేసి నడిచారు.

"ఎంత తెలివిగా కూర్చున్నాడో! ఎప్పుడూ వురకలూ పరుగులూ కదా!" వింతపడ్డారు సరస్వతమ్మగారు.

"ఆదేటండీ అయ్యగారెప్పుడొచ్చినా పని ముగించుకునేగా వెళ్ళడం." అంది నూకాలు. బంతిపూలన్నీ ఎత్తి బాస్కెట్‌లో పెట్టుతూ.

"ఆఁ మీ అయ్యగారి యిదేం చెప్పక్కర్లేదు లేవే! మళ్ళీ తిరగడానికి పోతారా? పడుకుంటారా?" అన్నారు పిల్లలకేసి చూస్తూ.

శాంతి మూతి మూడు వంకలు తిప్పింది.

సుందరసలు తలెత్తలేదు!

"గడుగ్గాయిలు! మనిషికి బదులు చెప్పరు!" అంటూ విసుక్కున్నారు.

ఆమె అటు తిరిగి పడుకోవిచ్చి మాట్లాడకుండా పిల్లల చేతులు పట్టుకుని తోటలోకి దారితీసింది వసంత. సరస్వతమ్మ ముందామెకి ముళ్ళ మీదున్నట్టుంది. ముగ్గురూ ఒకరినొకరు తరుము కొంటూ పరుగెత్తారు.

ఆఫీసు గది కిటికీ ముందర పరధ్యాహ్నంగా నిలబడ్డ రావుకి బాణాల్లా దూసుకుపోతున్న ముగ్గురూ కనిపించారు. ఆయన మనస్సెందుకో వికలమైంది.

ఏదో పోగొట్టుకున్నట్టు అనిపించింది. నిట్టూరుస్తూ-వెళ్ళి బల్లదగ్గర కూలబడ్డారు.

వసంత అంత హాయిగా నవ్వి అంత స్వేచ్ఛగా పరుగెట్టి ఎంత కాలం అయిందో. కొత్తగా రెక్కలు వచ్చినంత ఆనందంగా వుందామెకి. తాను వచ్చినప్పుడీ సుందరీ శాంతీ ఎలా ముడుచుకుపోయి వుండేవారు? ఈనాడు కొత్తగా గొంతువిచ్చ కోయిల్లా తోట దద్దరిల్లేటట్టు అరుస్తున్నారు!

సాయంత్రం అయిపోయింది. సంధ్య కాంతులు ఆకాశాన్ని రక్తపు మడుగులాగా చేశాయి. చెట్టు చేమలు వింతగా నల్లలా మెరుస్తున్నాయి.

చూస్తూండగానే హఠాత్తుగా చీకట్లు అలము కుంటాయి.

'రండి పోదాం. బాగా ఆలస్యం అయితే కష్టం' అంటూ వాళ్ల చేతులు పట్టుకొని పున్నాగ చెట్టువైపు పరుగెత్తింది వసంత.

అప్పటికే నూకాలు అన్నీ సర్దేసింది. సరస్వతమ్మగారు చెట్టుని ఆనుకుని నిలబడి వున్నారు. -ఆమె ఎందుకో కోపంగా వున్నారు. నూకాలు జంబుఖానా మడు స్తోంది. వసంత కళ్ల పడగానే "అదిగో అమ్మాయిగారొచ్చేశారు!" అంది.

"ఆ రాక! అయినా యింత యిదా!" అంటూ సణుక్కున్నారు సరస్వతమ్మగారు

"నూకాలూ కారుదగ్గిరకి పోదామా?" వస్తూనే అడిగింది వసంత-ఆయాస పడుతూ.

"అంత ఆయాస పడకపోతే-నడచి రాకూడదమ్మా?' విసుగ్గా అన్నారు సరస్వతమ్మగారు.

"యింట్లో ఎలాగా పరుగెత్తలేరు. యిక్కడేకా పిల్లల్ని పరుగెట్టనివ్వండి" అంది నూకాలు.

'పిల్లల సంగతికాదు నేననేది- టీచరమ్మ సంగతి' అన్నారు.

'పిల్లల్తోపాటే టీచరమ్మ గారునూ అవునా సుందరమ్మా?' అడిగింది నూకాలు.

అవునంది సుందరి. నూకాలు గట్టిగా నవ్వింది.

'మరింక వెడదామా?' అంది వసంత. ఆమె ముఖంలో సరదా పోయింది-సరస్వతమ్మగారి మాటలతో. 'వుండండమ్మాయి గారూ, బాబుగారొసా న్నారు' అంది నూకాలు.

ఆ క్షణంలో ఆఫీసు తలుపులు మూసి మెట్లు దిగారు రావుగారు. వెనకాలే సుబ్బారావు వస్తున్నాడు. వసంతని చూసి తన చెవి కేసి పోనిచ్చారు చెయ్యి అక్కడ పువ్వులేదని తెలిసి. ఆ నిముషంలో ఆచేష్ట వసంత హృదయంలో సంచల నాన్ని రేకెత్తించింది. 'మరుక్షణంలో మరిచిపోతారు అనుకుంది. 'నేనూ అంత తొందరగా వీరిని మరిచిపోయేలా చెయ్యి భగవంతుడా' అనుకుంది మనస్సులోనే.

దగ్గరకి వస్తూనే రావుగారు "నేను ఊళ్లోకి వెడుతున్నాను, నాతో వస్తారా?" అని అడిగారు వసంతని. "మేం వస్తాం డాడీ' అంటూ తండ్రిచుట్టూ ఎగరడం ప్రారంభించారు సుందరీ శాంతి.

''మీరు యింటికి వెళ్లండి. సుబ్బారావ్. నువ్వు కారు తీసుకెళ్లు. నేను వసంతగారు అలా నడిచి వెంకన్న తాతని చూసి వస్తాం'' అన్నారు తన నిర్ణయం ఒక్క ముక్కలో చెప్తూ.

వసంతను వదిలి అంతా కారుకేసి నడిచారు. ''ఇటు వెనకనుంచి చాలా దగ్గర రండి వెడదాం'' అంటూ దారితీశారు రావుగారు.

సూర్యాస్తమయం అయిపోయింది. యింకా కొంచెం ఆకాశం అంచున ఎర్ర రంగు మిగిలింది. ఏవో పక్షులు తెగ గోలగా అరుస్తున్నాయి. కొంచెంసేపు ఏం మాట్లాడకుండా యిద్దరూ నడిచారు. ఒకటీ అరా యిళ్లు వస్తున్నాయి చేతిలో వున్న చిన్ని బెత్తంతో దూరంలో ఓ యిలు చూపుతూ ''అదిగో అదే వెంకన్న తాత గుడిసె. ఓ ముసలాడు వచ్చిపోతున్నా ధందులో. నేనుకొంచెంసేపు అతనితో కూర్చుందామని వెళుతున్నాను. మా నాన్నగారి దగ్గరకి వచ్చేసరికి పెద్దవాడు నన్ను వుప్పుమూట మోసేవాడు. గుర్రం ఆడించేవాడు. యీ తోటలన్నీ తిప్పి ఆడించేవాడు... నన్ను వీపున పెట్టుకుని చెట్టుకి తాడువేసి చుక్కల పర్వతం ఎక్కుతోంది గుర్రం అనేవాడు....పాపం! యికవిజమైన చుక్కలదారిని వెళ్లిపోతాడు'' చాలా పాత్వికంగా-ఎంతో అభిమానంతో అంటున్నట్టున్న ఆ కంఠధ్వనికి చలించింది వసంత.

రావుగారికేసి తలెత్తిచూసింది.

ఆయన వసంతకేసే చూస్తున్నారు. ఇద్దరి చూపులూ కలుసుకున్నాయి. ఆయన

ఒక మీటింగ్‌లో మాట్లాడటానికి ఒక వ్యక్తిని ఒప్పించారు

అతడు మీటింగ్ సమయానికి త్రాగేసివచ్చి మైక్ముందు నిల్చుని ''ఇక్కడ కుడి ప్రక్కన కూర్చున్న వారంతా ఇడియట్స్. ఎడమ ప్రక్కన కూర్చున్న వారంతా రోగ్స్!'' అన్నాడు.

దాంతో కుడిప్రక్కన కూర్చున్న ఒకడు కోపంగా లేచి ''నేను ఇడియట్ని కాదు'' అన్నాడు.

''అయితే కుడివైపు ఎందుకు కూర్చున్నావు? ఎడమ వైపు పో!'' అని అరిచాడా త్రాగుబోతు వక్త.

—ఆకాశం గోవిందస్వామి, కారిపాకు.

చూపులో బాధ... సన్నని వెటకారం కన్పిస్తోంది. ఆయన ప్రతిమాట తనని కటివేస్తున్నాయి అనిపించింది వసంతకి. ఇన్నాళ్ల యీ కంఠధ్వని కోసం, యిటు వంటి చూపుకోసం ఎదురు చూశానా? అనుకుంది. తన పాదాన్ని పట్టుకొన్న ఆ చేతుల స్పర్శ ఎలా మరచి పోగలను అనుకుంది? కాని మరుక్షణం సరస్వతమ్మ గారి మాటలు జ్ఞాపకం వచ్చాయి తన గుండెల్లో దింపిన కత్తిని ఎవరో కసిగా తిప్పినట్టయింది. "నే చాలా దూరం వచ్చేశాను-యిలా అనుకో గల్గుతున్నా నంటే!" అనుకుంది ఆమె పెదవులమీద సన్నని నవ్వు వెల్గింది.

"దేనికో ఆ నవ్వు?" అనుకుంటూ కళ్లు తిప్పుకున్నారు రావుగారు. ఎన్నాళ్లకిలాంటి వ్యక్తి కన్పించింది? యిప్పుడు కన్పించి ఏంలాభం? అనుకున్నారు. "ఈ ఊళ్లో ప్రతియిల్లూ నాకు తెలుసు, ప్రతి పొలం నాకు తెలుసు. కాని నేనిక్కడ ఏం చెయ్యలేక పోతున్నాను" తనలో తనుగా అన్నారు రావుగారు "..సహా వూహ ఉంటే ఎప్పటికేనా చెయ్య కల్గుతారు." అంది వసంత.

"ఇదిగో వచ్చేశాం చూశారా?" అంటున్న రావుగారి కళ్లకి అడ్డుగా పరుగెత్తాడొక చిన్న కుర్రాడు. "పెద్దలొస్తున్నప్పుడలా అడ్డెళ్లద్దని ఎన్నిసార్లు చెప్పాలి?" అంటూ ఆ కుర్రవాడి రెక్కలు పట్టుకుని గుంజి పిల్చిపెట్టాడో యువకుడు "దండాలండి" అని రావుగారికి నమస్కరిస్తూ.

"తాతకెలా వుంది" అంటూ జేబులోకి చెయ్యిపోనిచ్చి ఓ అర్ధరూపాయికాసు 'యిందా' అంటూ కుర్రాడికేసి విసిరారు.

అదిదొర్లి మట్టిలో పడింది.

ఆ కుర్రాడు దానికేసైనా చూడలేదు. "మొండివాడు బాబూ.... బాబుగారి స్తేఎంత పొగరురా." అంటూ నెత్తిమీద మొట్టాడు కుర్రాణ్ణి. కుర్రవాడొక్కసారి తలవిదిలించి వసంతకేసి ఒక్కచూపు చూసి మెరుపులా పారిపోయాడు. ఆ చూపులోని పోలికలు వసంతని విభ్రాంతురాలిని చేశాయి?

"ఎవరీ కుర్రాడు?" గట్టిగానే ప్రశ్నించింది.

"వెంకన్న తాత పెంచుతున్నాడు." అంటూ వంగి గుడిసెలోకి ప్రవేశించారు రావుగారు వసంతకూడా లోపలికి వెళ్లింది గుడ్డిదీపం వెల్గులో-ఆ గుడిసె భయంకరంగా కన్పించింది- వసంతకి. ఇక్కడెలా వూపిరి సల్పుతోంది? అనుకుంది

ఇదేం పట్టించుకోకుండా మూల్గుతూ పడివున్న వెంకన్నతాత కుక్కి మంచం దగ్గిరకి నడిచారు రావుగారు.

కొంచెం ఒత్తి పెద్దదిగాచేసి దీపాన్ని తెచ్చి తాత మంచం పక్కగా పెట్టింది- మనవడి పెళ్లాం.

మృత్యుచ్ఛాయలు అలముకున్న తాత ముఖం చూసి నిట్టూర్చింది వసంత.

ప్రశ్నార్థకంగా వసంత ముఖంలోకి చూశారు రావుగారు.

(సశేషం)

వస్తు విశేషములు


సుగుణ

ఆవు పాలు

ఆవు పాలు వేడిచేయునని మనవాళ్ళు చాలా మంది వాడరు. అలాగే తము టలు గేదెపాలంటె ఇష్టపడరు మాకు తెలిసిన ఒక డాక్టరు తరచు చెపుతూండే వారు. "ఆవుకు గేదెకు గల వ్యత్యాసం గమనించండి: ఆవు చురుగ్గాను, శుభ్రం గాను వుంటుంది గేదె మందమతిగా బుర దలో పడుకుని వుండటం ఇష్టపడుతుంది. అలాగే గేదెపాలకంటె ఆవుపాలల్లో మన స్సుకు, శరీరానికి చురుకుదనాన్నిచ్చే గుణా లున్నాయి" అనేవారాయన.

ఆవుపాలు—సమశీతోష్ణమయినవి, రుచిగనుండును. తేలికగా జీర్ణమయి, దేహపుష్టిని వీర్యపుష్టిని. దీర్ఘాయువును కలుగజేయును. వాత, పైత్యములను పోగొట్టి బుద్ధి బలమునిచ్చును. కఫమును హరించును స్త్రీల పిండోత్పత్తి స్థాన మునకు బలము జేయును. పాలు గలుగ జేయును ఆవు పజ్జిగ—మేహశాంతి, పైత్యశాంతి కలుగజేయును. రుచిగ నుండును. సర్వ కాలములయందును త్రిదోష హరమై. రోగులకును పథ్యకర మైనది

ఆవు నెయ్యి-రక్త పుష్టిని ఆయుర్వృద్ధిని కలుగజేయును. సర్వదోషములను. విషములను పోగొట్టును. ఆవునేతితో దీపారాధన చాల శ్రేష్ఠము. శుభ ప్రద మైనది. దుష్ట క్రిమి సంహారక గుణమిందు గలదు. ఈ నేతితో తలంటుకుని శిరః స్నానము చేసిన శిరస్సుకు. నేత్రములకు మేహశాంతి చేయుటయేగాక మిక్కిలి ఆరోగ్యమును కలుగజేయును. ఆవు వెన్న—బలుపజేయును. త్రిదోషములను హరించును. నేత్రరోగములను జయిం చును. అన్ని విధములైన దగ్గులను పోగొట్టును. మేహశాంతినిచ్చును. (ఆవు నేతిలో కొవ్వు పదార్థము చాల తక్కువ వున్నది) ఆవు పేడతో ఇల్లలికిగాని. వాకిళ్ళలో కళ్ళాపి చల్లిగాని. ముగ్గులు పెట్టిన చూచుటకు ముచ్చటగా నుండును. అంతేగాక మలినమును. దుర్గంధమును. విషవాయు దోషములను. హరించును. మిక్కిలి పరిశుభ్రముగా నుండును, లక్ష్మీ కరమైనది ఆవుపేడ కాల్చిన మెత్తని బూడిదతో పళ్లు తోముకొనిన పళ్ళకు కాంతిని. గట్టితనమును ఇచ్చును.



ఆ వేళ మా వారెందుకో చాలా హుషారుగా వున్నారు.

ఒహుశా హైకోర్టు వాళ్ళు (your work is satisfactory) యువర్ వర్క్ ఈజ్ సాటిస్ ఫాక్టరీ అనుంటారు. లేకపోతే ఈ మధ్య మీ జుత్తు నల్లగా కనిపిస్తోందని వాళ్ళ (additional



Judge) ఎడిషినల్ జడ్జీ అనైనా పెయింట్ అయిపోయుంటాడు.
ఉంటాడు. అదీ ఇదీ కాకపోతే అదేఁవిటో ఆయన కదో సరదా.
ఎవడో దిక్కుమాలిన సాక్షిని ఏ వకీలునీ ప్రశ్నలు వెయ్యి
అల్లరి పెట్టేస్తే వాడు (faint) నివ్వరు, క్రాస్ ఎగ్జామిన్ (cross

examine) చెయ్యనివ్వరు. ఆర్గుమెంట్ (argument) చెప్పనివ్వరు.

రెండువైపులా ప్రశ్నలు తనే వెయ్యడం, ఆర్గుమెంట్ (argument) కూడా తనే చెప్పేసుకోవడం ఆయనికి సరదా. "ఆ వకీళ్లు బోలెడు డబ్బు పుచ్చుకుంటారు కదా. మీ కెందుకీ శ్రమ. హాయిగా వాళ్ళు చెప్పేదేదో విని రెండు ముక్కలు రాసి పోక' అని నాలాంటి వాళ్ళెవరైనా అంటే యుద్ధం చెయ్యనని నేలని చతికిల బడిన అర్జునుడి వేపు శ్రీ కృష్ణుడు చూసిన చూపొకటి చూసి వెంటనే గీతా బోధకి ఉపక్రమిస్తారు. కృష్ణుడి గీతకి అంతం ఉంది కాని మా వారి గీతకి అంతం లేదు. ఆదేవంటే "ఆ కృష్ణుడికేం తెలుసు నా మొహం! పిల్లిగర్ర వాయించుకోడం ఆడపిల్లల్తో సరసాలాడ్డం తప్ప చేతనైతే ఒక్క సెషన్సు కేసు (sessions case) విచారించమను. చేతనైతే ఒక్క కేసులో ఒక్క సాక్షి చేత నిజం చెప్పించమను.. మొన్న మర్డర్ కేసులో చచ్చినవాడి కొడుకు అంతా తను చూసినట్టు చెప్పేస్తున్నాడు. వాడిస్తున్న ఖూనీ వివరాలు చూస్తుంటే పీడే చేశాడేమో ననిపించింది పాపం ఆ ముద్దాయి ప్లీడరు పాతకాలం మనిషి ముద్దాయి ఎప్పుడు కొట్టేడు? ఎక్కడ కొట్టేడు? అంటూ చచ్చు ప్రశ్నలు వేస్తూ వుంటే ఆ సాక్షి ముండాకొడుకు అతన్ని ఛెడీ ఫెడీ మని అబద్ధాలతో మాతి మీద కొట్టేస్తున్నాడు. ఇదిలాక్కాదని ఆ ప్లీడరుని ఆగమని నేను తలా తోకా ముడిపెట్టి రెండు ప్రశ్నలు వేసేసరికి ఆ సాక్షిగాడు ముందు మంచినీళ్లు అడిగేడు. మరో రెండు వేసేసరికి మంచినీళ్ళడగ లేదు. మూర్ఛపోయేడు...." అంటారు.

"అయ్యో! తమ కోర్టుకి వాడు సాక్ష్యం చెప్పడానికొస్తాడు కాని మూర్ఛపోవడానికి క్కాదు." అంటే "రాస్కెల్ (Rascal!) మళ్ళీ పెళ్ళాం దగ్గిర కూడా జన్మలో అబద్ధం ఆడకుండా చేసేసేను వెధవని వాడి నోటికొచ్చిన కూతలు కూస్తే నమ్మడానికి. నేనేం జడ్జీననుకున్నావా? జడ్జీ వెధవ ననుకున్నావా? ఒకడ్ని మూడు చెరువుల నీళ్ళు తాగిస్తే మరి వారంరోజులు ఎవడూ నోరు విప్పడు" అంటూ కాలరు సవరిస్తారు. మొదట్లో నేనూ సరదాకో. చిన్నతనం వల్లో అతనితో వాదించేదాన్ని కాని యిప్పుడు మానుకున్నాను. నా పనైతే చాలు ఎవరెలా పోతే నాకేం అన్న స్టేజ్ (stage) కొచ్చేసేను.

అసలు మా యింట్లో ఆయన్ని ఎవరూ ఎప్పుడూ ఏంచీ అడగం. ఎందుకనంటే పొద్దున్నే అడిగితే "తెల్లారకుండా ఏంటీ వెధవ గోల! అయినా ప్రతిదీ నాతో చెప్పడం ఎందుకు? మీ యిష్టమొచ్చినట్టు ఏడవండి' అంటారు. పోనీ కోర్టుకు వెళ్ళే ముందు చెప్తే "ఐ టోల్డు యు సెవరెల్ టైమ్స్ నాట్ టు డిస్టర్బ్ మి విత్ యువర్ సిల్లీ థిగ్స్ వెన్ ఐ గో

టు ది కోర్ట్ (I told you several times not to disturb me with your silly things when I go to the court") అంటారు. పోనీ సాయంత్రం చెప్తే "వచ్చి వచ్చి ఇంటికొస్తే ఓ కప్పు కాఫీ, ఓ సిగరెట్టూ పడేక "ఏవండీ. పెద్ద దాని ఫీజు కట్టాలి. ఏవండీ! చిన్నిగాడు సినిమా కెళ్తాడట అని వెధవగోల కాంట్ యు మానేజ్ దీజ్ స్మాల్ థింగ్స్? (cant' you mange these small things?) లేకపోతే నువ్వేం గృహిణివి? చేతకాక పోతే సర్. ఐ ఆమ్ ది మోస్ట్ ఇన్‌ఎఫిషియంట్. ఇన్‌కాంపిటెంట్ హౌస్ వైఫ్-నాట్ హజిఫ్ (Sir, I am the most inefficient, incompetent house wife) అని కాయితం రాసి సంతకం చేసి యిచ్చి యిల్లు ఎలా నడుపుతావో చూసుకో" అంటారు. ఇంక రాత్రి పడుకోబోయేముందు - "అమ్మా. తల్లీ! నీకో నమస్కారం నీ బాబుకి పదివేల నమస్కారాలు. నోరు మూసుకు పడుకున్నావా. సరే. లేపోతే చెప్పు. కోర్టుకి పోయి పడుకుంటాను. పొద్దున్న నుంచి రాత్రి దాకా చిన్నదానికి ఫీజు కట్టాలి. పెద్ద దానికి పడిశం పట్టింది అంటూ వెధవ సమస్యలూ నువ్వూను దానికి పడిశం పడితే నేను చేసేదేముంది. నేనేం పడిశాన్నా అస్ప్రోనా? నోరు మూసుకు పడుక్కో" అంటారు.

పిల్లల పరీక్ష ఫీజులు. పడిశాలూ తప్ప నాకేం సమస్యలుంటాయి? నేనేం సిరిమా వోనా? గోల్డామీర్ (Goldameir) నా? అంతకంటే పెద్ద సమస్యలుండడానికి దేశంలో జడ్జిలు అంతా ఇలాగే ఉంటారో లేక నా నోములపంట ఒక్కటి మాత్రం ఇంతో తెలియదు. ఏది ఎలా వున్నా మా ఇంట్లో ఎవరమూ ఆయన్ని అనవసరంగా ఏ విషయంలోనూ కదపం.

కాని ఇప్పుడు మాత్రం అతనితో సంప్రదించక తప్పదు. దేశంలో బంద్ మూలాన్ని పిల్లలు కాలేజీకి వెళ్ళ మానెన్నాళ్ళయింది. వాళ్ళ కాళ్ళు గుంట్లు పడి పోయాయి. అప్పో సప్పో చేసి కొన్న కారు చేతిలో వుంది. పెట్రోల్ బంక్‌లో అరువుంది. అంచేత ఏ ఊరైనా తప్పక వెళ్ళకపోతే పెళ్ళిళ్ళు కాకుండానే సన్యాసుల్లో కలిసిపోతామని పిల్లలు నాకు ఆ ఉదయం ఆఖరి వార్నింగ్ ఇచ్చేశారు.

అంచేత ఆవేళ నెమ్మదిగా ప్రారంభించేము ముందుగా మాంచి కాఫీ, ఓ సిగరెట్టు పాకెట్ సమర్పించుకొని." వచ్చే వారం శలవలు కదూ!" అన్నాను.

పసికట్టడంలో వేటకుక్కలాంటి వారు.

"ఏకా. మీ నాన్నకా?"

"మీకు"

"నువ్వు యిస్తున్నావా? మీ నాన్న యిస్తున్నాడా?"

కోర్టు విషయాలు మాటాడని టైములో

మా నాన్నని నన్ను కలిపిగాని, విడి విడిగా గానీ చెప్పడం వారి హాబీ!"

"చాలా రోజులనుంచి ఎక్కడికీ వెళ్ళ లేదు. ఈ శలవలకైనా ఎక్కడికైనా పోదాం అని పిల్లలు ఒకటే గోల పెట్టే సున్నారు.''

''అంటే నీకు పాపం యిష్టం లేదన్న మాట.

''పోనీ ఈసారి ఎక్కడికైనా పోదాం''

''మీ పుట్టింటికా!"

''సాగరో. మరే వూరో పోదాం అంటున్నారు.''

"ఏం! మనియార్డరేమైనా వచ్చిందా మీ నాన్న దగ్గర్నించి?''


ఎంత చంపుకుందామనుకున్నా నాలో చేతకాని పౌరుషం చావనంటోంది. తర వాత తల వాచిపోయినా సరే ముందు గిచ్చుకుంటాను. "మా బావుంది. ముచ్చట. మీరూ, మీ పిల్లలూ వూర్లు తిరగడానికి మా నాన్న ఎందుకిస్తారు!''

''ఏమో! పాపం నా కూతురు పరమ చేతగాని దన్నదని కట్టుకొని తెగ కష్టాలు పడిపోతోంది. ఏదో కొంత విశ్రాంతి ఇద్దాం అనుకోవచ్చును. ఎంతైనా పితృ హృదయం కదూ పాపం!'

''నావో, రేవో చెప్పేస్తే మేకల్లోకి పోతానందిట వెనకటికెవర్తో. యస్. ఆర్. నో (yes or no) చెప్పేస్తే పోతాను. పని చేసుకోవాలి.'' లేచి నిల్చున్నాను. సీరియస్ నెస్ మొహం మీదకి తెచ్చుకొని.

అదే మామూలుగా అయితే ''పోతే పో. అడిగేదానికి నీకే అంత తిక్కైతే నా కెంత వుండాలి. ఓ సరసం లేదు. వట్టు బండలూ లేదు. ఒట్టి మానుని కట్టు కున్నాను.'' అని తనే లేచి పోయేవారు. ఇప్పుడు అలా లేవలేదు సరికదా రెక్క పుచ్చుకుని లాగి కుర్చీలో కూలేసి ''కూర్చోవే బాల త్రిపురసుందరీ ఆడ దానికి ఒక్క పాతివ్రత్యం చాలదు పతి భక్తి కూడా వుండాలని ఎన్నిసార్లు చెప్పాలి? సరేకాని ఇంత చిన్న విషయాని క్కూడా నా సలహాలే కావాలా? యు ఆర్ ఎ గ్రాడ్యుయేట్ ఎండ్ ఎ రైటర్ you are a graduate and a writer నువ్వు. పిల్లలు ఆలోచించుకొని ఎక్కడి కంటే అక్కడికే పోదాం'' అన్నారు నవ్వుతూ.

నేను అంతవరకూ ఆరోగ్యంగానే ఉన్నాను. కాని అప్పుడు నాకు ఏమిటో మా వారు రెండు మూడు ఆకారాలుగాను. నేల పైనా ఫేను కిందా కనిపించడం ప్రారంభించేయి. నాతో మాట్లాడుతున్నది యింకెవరో కాదు కదా? కాదు సందేహం లేదు. అధికార్లు యింకేదో ప్రమోషను యిస్తానన్నారేమో? కాని మొన్నే కదా ప్రమోషనొచ్చింది మళ్ళీ ఏమిటో! ఏమో అధికార్ల లీలలు ఎవరికి తెలుసు! అధి కార్ల లీలలు చిత్రమైన వైతే మావారి



లీలలు విచిత్రమైనవి. వారేవా అని మన యిష్టమొచ్చినట్టు మాట్లాడితే పిలక సాగిపోతుంది. అంచేత ఎంత చనువిచ్చినా నేను తీసుకోను. తిరిగి చస్తే కలలో కూడా హాస్యమాడను.

"మీరే ఏదో ఒకటి చెప్పండి మీరెక్కడికంటే అక్కడికే."

"ఔనే అపర సావిత్రీ. పాపం నా మాటంటే ఎంత గురి!"

నేను కుర్చీలోనుంచి లేచి పోయేను. అసలు మాటకి సమాధానం చెప్పకుండా అస్రోజులు ఏకబిగిని మాటాడుతారు. నేను నిజంగానే పోతున్నానని పసికట్టేరు.

"కూర్చో పాపం అలసిపోయావు అడిగి అడిగి. అయితే మన జగన్నాధం వూరు పోదాం ఏమంటావ్?"

'ఏ జగన్నాథం?'

"లోకంలో లక్ష జగన్నాధాలుండొచ్చు కాని నీకూ నాకూ తెలిసినది ఒక్కడే నా చిన్ననాటి ఫ్రెండ్ మనం పెళ్ళైన తర్వాత ఒక్కసారే వెళ్ళేం అదీ ఇద్దరు పిల్లలు పుట్టేక. ఇప్పుడు నలుగురయ్యేరు. కదూ మరో సారి వెల్దాం. అరుగురయ్యేక మరో...."

"నేను ఇంట్లోకి వెళ్ళిపోయేను. సద్రుస. అక్కడే వుండి నేను రానని

వాదించి నెగ్గలేము ... వెళ్ళడానికి .... అమ్మో! అంతకంటే అడవికి పోతే నయం. పాకిస్తాన్ పోతే నయం జగన్నాథం మా వారి బెస్ట్ ఫ్రెండ్ కాబట్టి ఆయనకేం ఫర్వాలేదు. కానీ నా గతి పిల్లల గతీ! ఇంతకీ జగన్నాథం రాక్షసుడూ కాడు రావణాసురుడూ కాడు. నిజం చెప్పాలంటే మా వారికంటే మంచివాడు. కాని అతని తండ్రి . అసలు కిధే నిటంటే.

2

పదిహేనేళ్ళ కింద ఒకసారి జగన్నాథం వూరువెళ్ళేం. అప్పుడు మాకు ఇద్దరే పిల్లలు. పావుగజం ఒకర్తీ అరగజం ఒకర్తీను. వాళ్ళది పల్లెటూరవడంవల్లా చుట్టూ, తోటలూ, పొలాలూ వుండడం వల్లా యీ వూరు కంటే ప్రశాంతంగా వుంటుందిలే అనుకున్నాం. మేము బస్సు దిగ్గానే మమ్మల్ని జగన్నాథమే రిసీవ్ (receive)చేసుకున్నాడు. రెండు రిక్షాల్లో యిల్లు చేరేం. గుమ్మంలోనే ఒకాయన తెల్ల పంచా, తెల్ల లాల్చీతో ఉన్నాడు. లాల్చీ పీక దగ్గర గుండీ కూడా పెట్టేసుకున్నాడు భుజం మీద తువ్వాలు అలంకారంగా వుంది. అతనే జగన్నాథం తండ్రి రామారావుగారట. మనిషిని చూస్తే నలభై ఏళ్ళుంటాయో మోననిపించింది. కాని జగన్నాథానికే ముప్పై దాటేయి అప్పటికి ఇనప గునపం వీపుకు కట్టేసుకున్న వాడిలా రామారావు మంచి ఎరెక్టు (erect)గా వున్నారు. కుశల ప్రశ్నలయ్యేక లోపలికెళ్ళేం. మాకోసం ప్రత్యేకంగా మేడమీద గది కేటాయించేరు. జగన్నాథం మా వారు చిన్నప్పటినుండి ప్రాణ స్నేహితులు. యింకేం వారంరోజులూ హాయిగా బతకొచ్చు అనుకున్నాను. పొద్దున్నే పిల్లల కోసం తెల్లారకుండా లేవడం. ఆదరా బాదరా పరిగెత్తి వంట చేయడం అంతా రన్నింగ్ రేస్ (running race) లా వుంటుంది మా ఇంట్లో: ఈ వారం ఏ బాధా వుండదు. నిద్ర వచ్చినప్పుడు పడుకోవచ్చు ఆకలేసినప్పుడు అన్నం తినొచ్చు పైగా నాకొక తీరని కోరికొకటుండేది. రోజూ నా కాఫీ నేనే కలుపుకొని తాగాలి. అలా కాకుండా నేను మొహం కడుక్కోగానే ఎవరైనా కాఫీ ఇస్తే పేపరు చదువుకుంటూ కాఫీ తాగాలని నా చిరకాల వాంఛ అది యీ నాడు తీరబోతోంది. న్యాయంగా ఏడాది కోసారైనా ఆడవాళ్ళకి ఈమాత్రం శలవు యివ్వని మొగాళ్ళు వట్టి సెల్ఫిష్ ఫెల్లోస్ (Selfish fellows) ఆ రాత్రి హాయిగా పడుకున్నాను.

నిద్రలో ఎవరో పిలిచినట్టయి లేచి కూర్చున్నాను. మెట్ల మీంచి కాబోలు జగన్నాథం చెల్లెలు సీత నన్ను పిలుస్తోంది. కళ్ళు తెరిచి చూద్దునూ! ఇంకా బాగా చీకటిగా వుంది. కొంపదీసి ఎవరికీ ఏమీ అవలేదు కదా! లేకపోతే ఇంత తెల్లవారు జామునే ఎందుకు లేపుతుంది? టైము చూసేను. ఇంకా నాలుగు కూడా కాలేదు.

గాభరాగా లేచి కిందకి వెళ్ళేను. ఏంకొంప మునిగి పోయిందోనని నన్ను చూసిన సీత "మొహం కడుక్కోండి ఒదిన గారూ" అంటూ బాత్‌రూమ్ చూపించింది. ఇందుకా యింత తెల్లవారకుండా లేపే సింది! మళ్ళీ ఎంత పరాయి పిల్లయినా ఆ అమ్మాయి మీద నాకు మహాకోపం వచ్చే సింది. మళ్ళీ పోయి పడుకుంటేనో. అప్పుడు గాభరాలో తెలీలేదు కాని చలికి కాళ్ళు కర్రలై పోయేయి. కర్రకాళ్ళ వాళ్ళలాగా ఒంగలేకపోతున్నాను. లాభం లేదు. నెమ్మదిగా జారేయాలి. ఇంతలో వాకిట్లో నూతిలోంచి నీళ్ళు తోడుతున్న చప్పుడు. "సీతా. ఆ అమ్మాయి లేచిందా? లేపు లేపు. తెల్లారకుండా లేస్తేనే ఆరోగ్యం. ఈ గాలి తగిల్తేనే మనిషి ఒళ్ళు గట్టిపడుతుంది. వాళ్ళ పిల్లల్ని, ఆక గాడ్ని. మీ అన్నయ్యని కూడా లేపు. వయసులో వున్న ఆడపిల్లవి కదా. చక చకా నడవక ఏమిటా యీడుపు నడక?" అన్న రామారావుగారి కేకలు వినిపించేయి అతను ఆ ఊరు ఎలమెంటరీ స్కూలు హెడ్‌మేష్టరు. మేష్టరవడంవల్ల ఎప్పుడూ ఎవరో ఒకరిని కేకలెయ్యడం అలవాటై పోయుంటుంది.

మళ్ళీ పడుకుందామన్న ఆలోచన విరమించి సీతని కేకేశాను, రాత్రి మా బేగ్ ఎక్కడ పెట్టారో చూడమని. అందులో టూత్‌బ్రష్, పేస్ట్ వున్నాయని. రామారావుగారిని పాము చెవులు "ఇది గోమ్మా! అమ్మాయీ నీ పేరేమిటన్నావ్? సుందరమ్మా. సరే సరే. నా మాటవిని వేపపుల్లతో పళ్ళు తోముకో. ఏముంది ఆ పేస్ట్‌లో అసలు ఈ కాలం వాళ్ళకి ఆరోగ్యం గురించిన ఆలోచన అసలు లేదు. మన పెద్ద వాళ్ళు చూడు మూరేళ్ళు పైన బతికేవారు. అదీ ఎలా? పదేళ్ళ పిల్లది కంటే చురుగ్గా. మీరు చూడూ! ఒక్కరైనా సరిగ్గా నిల్చోగలుగుతున్నారా? అర గడియ కూర్చోగలరా? ఏదీ. లాభం లేదమ్మా. ఇక్కడున్న న్నాళ్లూ నా మాట విన్నావంటే తరవాత నీకే, అలవాటై పోతుంది. సీతా ఒదినకో వేప్పుల్ల యియ్యమ్మా" అంటూ ఆ పూట పాఠం ఆపి లోపలి కెళ్ళేరు. నాకు ఆ వేపపుల్ల నోట్లో పెట్టుకోగానే వారం రోజుల కింద

తల్లి : ఏరా! సిగరెట్లు కాల్చటం ఏ ఎదవని చూసి నేర్చుకొన్నావురా?

కొడుకు : నాన్నను చూసమ్మా!

— పృధ్వీ వెంకటేశ్వర్లు, మానెలూరు.

తిన్న అన్నం కూడా వాంతి అయిపోతుం దేమో ననిపించింది ఈ లోగా ఎప్పు డొచ్చేరో మావారు నా వెనకాలే వేపపుల్ల నములుతూ నవ్వుతున్నారు నన్ను చూసి, ఈయన రాక్షసుడు లేకపోతే చెరుకు ముక్క నమిల్నట్టు ఎంత చక్కగా నములు తున్నారో ఆ ముష్టి వేపపుల్లే? నేను వెంటనే గబగబా అయిందనిపించేశేను తరవాత స్నానం చేసినప్పుడు పేసుతో తోముకోవచ్చునని

పోనీలే లే స్తే లేచేను. కొంచెం వేడి వేడి కాఫీ తాగితే ఒంట్లో వెచ్చదనమన్నా వస్తుంది అనుకుంటూ వంటింటో కెళ్ళి కూర్చున్నాను. జగన్నాధం తల్లి ఏదోపని చేసుకుంటున్నది. నన్ను చూసి అరగజం పొడవున్న గ్లాసు తీసుకొచ్చి నా చేతి కిచ్చింది. ఆ గ్లాసులో రమారమీ నిండా పాలున్నాయి. గ్లాసు చురికిపోతోంది గబు క్కున కిందపెట్టేసి 'పిల్లలింకా లేవ లేదండీ'' అన్నాను అతి ఎపాలజిటిక్‌గా (apologetic) నాకు కాఫీ ఎలా అడ గడమో తెలీక, సీక కనిపించినా బావున్ను. ''పిల్లలకి వేరే వున్నాయిలే. ఈ పాలు నీకే తాగు,'' అంటావిడ ఏమిటి? దగ్గిర గ్గిర లీటరు పాలు. నేను తాగలా? పురట్లో తిప్ప చప్తే పాలు తాగనే? ఎప్పుడైనా ఏడిచి మొత్తుకొని తర్వాత కాఫీ ఇస్తా నన్న ప్రామిస్ తీసుకొని తాగేదాన్ని నాకేం దారి? సమయానికి పిల్లలన్నా లేవలేదు. మా వారికి సగం ఇచ్చేస్తే. 'వీళ్ళేరి సీతా?'' అన్నాను. అలా తిరిగొస్తానని వెళ్ళేరండి. పరమ దొంగలు ఏ హోట లుకో పోయి కాఫీ తాగేస్తారు. నే నసలు కాఫీ తాగందే ఏ పనీ చెయ్యలేను. కాఫీ మాట దేవుడెరుగు. ముందీ పాలుమాటే ఏంటి? మా ఉక్కనైనా తెచ్చేను కాను. మొత్తానికి పాల ఘట్టం గడిచిందనిపిం చేను సగం తాగిమిగిలిన సగం గ్లాసు కడిగే మిషమీద బాత్‌రూమ్‌లో పార బోసేను అయినా యింకా తెల్లారలేదు. ఇప్పటి కుంచీ ఏం చెయ్యడం? ''స్నానం చేస్తారా?' అంది సీత నా ఆలోచనలు తెలిసినట్టు మా యింట్లో నా స్నానం పొద్దున్న పది గంటలకే. ఈ లోపున ప్రపంచం మునిగినా నేను మునగను. ఈ తెల్లవాడు ఝామున స్నానం బాధ పడ లేకే నా పెళ్ళికి పురోహితుడ్ని బతిమాలి రాత్రి ముహూర్తం పెట్టించుకున్నాను. అలాంటిది ఈ తెల్లారు ఝామున అరి చెయ్యి కనిపించదు ఈ చీకట్లో, మందుకు కూడా నోరు తెరవలేని ఈ చలిలో స్నానమా? తరవాత చేస్తానులే అనబో యేను. ఆ ఇంట్లో అందరికీ నేనేమిటి చేస్తానో ఏంటి తింటానో ముందుగానే తెలిసేట్టుంది, వెంటనే రామారావుగారు "చేస్తారా అనడుగుతావేమిటే అమ్మాయి, చెయ్యక ఏం చేస్తారు స్నానాలు చేసి ఇద్దరూ కలిసి ముగ్గులు పెట్టండి ఇంటికి. ఒంటికి మంచిది.'' అనేసి మమ్మల్ని కాపలాకే అన్నట్లు వాకిట్లోనే కుర్చీమీద

కూర్చున్నారు. ఆ కొంచెం సేపట్లోనే నా కొక విషయం అర్థమైంది ఆ ఇంట్లో అతని మాట సుగ్రీవాజ్ఞ.

అతనిది వళ్లో? చేకు ముక్కో? ఎప్పుడు చేసేసేడో స్నానం చేసేసి కొత్త పంచె కట్టుకొని వాకిట్లో కుర్చీలో బనియనైనా తొడుక్కోకుండా రంచన్‌గా కుర్చీలో మేకు దిగ్గొట్టినట్టు కూర్చున్నాడు అంత కోపంలోనూ అతని సన్నివేశం మెచ్చుకోకుండా ఉండలేకపోయేను ఆసనాలు కూడా వేస్తాడు కాబోలు. అతను ఆసనాలు వేసినా. పిల్లి మొగ్గలు వేసినా నాకు ఒకటే నన్ను వెయ్యమనకుండా ఉంటేచాలు. వచ్చే జన్మలో ఇతగాడి కడుపున పుట్టమన్నా పుడలాను.

చేసేది లేక బట్టలు తీసుకొని బాత రూమ్‌లో పెట్టి "నీళ్ళు పొయ్యి ఎక్కడుంది సీతా! నీళ్ళు నేను తోడుకుంటాలే" అన్నాను. "నీళ్ళ పొయ్యి ఏటండి?" అంది రావణాసురుడు "యజ్ఞ గుండం ఏది?" అనడుగుతే మునీశ్వరుడు ఆశ్చర్యపోయినట్టు ఆశ్చర్యపోతూ. "వేడి నీళ్ళు కావరా?" నా కప్పుడే వంట్లో వణుకు ప్రారంభించింది. "లేదండీ మేమంతా ఎప్పుడూ చన్నీళ్ళే చేస్తాం చన్నీళ్ళే ఆరోగ్యంట మా నాన్నగారు చెప్పేరు అదుగో అ టబ్ (tub) లో వున్నాయి" అని తలుపు చేరవేసి వెళ్ళిపోయింది అ పిల్ల ఆ పిల్ల అలవాట్లు అన్నీ ఈ ప్రకారమే ఉంటే గుమాస్తా గాడిని కట్టుకున్నా ఇల్లు ఇంద్రలోకం చేసేగలదు.

చీకటి బాత్‌రూమ్‌లో నిలబడ్డాను చల్ల గచ్చు మీద అరికాళ్ళు కన్నాలు పడిపోతున్నట్టనిపించింది. కలంలూ వద్దు? విశ్రాంతీ వద్దు మా యింటికి పారిపోతే? ఈ చలిలో మంచుగాంటి నీళ్ళ స్నానమా. అసలు నేను మళ్ళీ స్నానం చేసి బకికి బట్ట కడితా? నా ఖర్మ కొద్దీ జగన్నాధం భార్య ఊళ్ళో లేదు. పురుటికని పుట్టింటికి వెళ్ళింది లేకపోతే అవిడ్ని బతిమాలి నా



మట్టుకు దొంగ చాటుగానైనా గిన్నెడు వేన్నీళ్ళు పెట్టించుకొనే దాన్ని. ఏదైతే అదే అయిందని అరిచెయ్యి నీళ్ళల్లో పెట్టేను (electricity shock) ఎలక్ట్రిసిటీ షాక్‌లా కొట్టింది, తర్వాత నా అరిచెయ్యి ఉన్న ఫీలింగ్ పోయింది. అదే రోజు అక్కడ్నించి మకాం ఎత్తేసిపోతే నా శవాన్నే ఆ ఊరు నుంచి తీసుకెళ్ళాల్సి వుంటుంది. వారం రోజులు ఉందామని వచ్చి అప్పుడే వెళ్ళిపోవడం ఎలా? పెద్ద కడుపు నొప్పి వచ్చిందని పొద్దు ఎక్కగానే అబద్ధం ఆడితే. మా ఊరో, ఏ ఊరో డాక్టరు దగ్గరకి తీసుకు వెళ్తారు. ఈ ఆశ రాగానే అంతవరకూ చచ్చిపోయిన అరిచెయ్యికి మళ్ళీ ప్రాణం వచ్చింది, కాని అంతలోనే వళ్ళంతా చచ్చి పోయినట్టయింది. రామారావుగారు తానే వైద్యం చేస్తానంటే! చూపుకి అచ్చు ఆయుర్వేద వైద్యుడిలా ఉన్నాడు కూడా అంత చీకట్లోనూ జుత్తమ నాకు గజం పొడవున్న ఆవదం గ్లాసుతోటీ తాటికాయంత లేహ్యం ముద్దలతోటీ కనిపించేడు, కాబట్టి కడుపు నొప్పి సాకు వదులుకున్నాను ప్రస్తుతం నేను చెయ్యవలసింది స్నానం, చెయ్యలేనిది స్నానం. అప్పుడు నేను చేసిన పావం చెప్పినా పోదు. ఆవేళ మొదట అక్కడున్న వారం రోజులూ నేనుస్నానం చెయ్యలేదు రోజూ బాత్‌రూమ్‌లో కూర్చోవడం, మొహం కాళ్ళూ చేతులూ కడుక్కొని, నుదుటి మీద జుత్తు కొంచెం తడుపుకొని, పేస్టుతో శుభ్రంగా పళ్లుతోముకొని, బట్టలు మార్చుకుని వచ్చేసేదాన్ని. ఈ రహస్యం మా వారికూ్కడా చెప్పలేదు వెక్కిరిస్తారని కాదు. నేను చేసిన పని తెలిస్తే వన్నునూతి దగ్గిరికి లాక్కెళ్ళి గేదెను కడిగినట్టు కడిగేస్తారు.


నా అనుమానం నిజమైంది. బాత్ రూమ్ లోంచి బైటకొచ్చేనో లేదో రామారావుగారు అడిగేరు "ఆసనాలు ఏవైనా వేస్తావా? పాలిచ్చే ముందు గుర్తు చేయడం మరిచిపోయేను క్షమించు."

వేస్తానన్న అబద్ధం, వెయ్యనన్న నిజం చెప్పలేక "మా ఊళ్ళో స్కిప్పింగ్...." అని గొణిగేను.

"యూ మీన్ స్కిపింగ్ (you mean skipping?) అన్నారు 'పి' వత్తకుండా ఈ మునలాయనికి ప్రొనన్సియేషన్ పిచ్చొకటుందన్న మాట.

"స్కిపింగ్ మంచిదే కాని ఇవేవీ ఆసనాల సాటిరావు. స్వామి సహజానంద రాసిన పుస్తకం నా దగ్గిరుంది. నీకు గిఫ్ట్ (gift) గా ఇస్తాను, అది చదివినువ్వు ఆసనాలు వెయ్యి మీ ఆయన చేత వేయించు, ఇంతకీ మీ ఆయన బొత్తిగా టెన్నిస్ (tennis) కూడా మానేసినట్టున్నాడు." అని ఆగేరు ఈ సహజానంద అనుకోని గండం.

ఏట్లో కొట్టుకు పోతున్న వాడికి పాము చుట్టుకున్నట్టుంది నా పరిస్థితి.



"సహజానంద అంటే నీకెవరో తెలిసినట్టు లేదు. అతగాడు చచ్చిపోయేక యిరవై రోజుల వరకూ అతని శవం పువ్వులా ఉండిట."

"అ తర్వాత కాయైపోయిందా?" అని గేద్దా మనుకున్నాను ఇంతకీ నేను చచ్చిపోయేక నా శవాన్ని ఎవరూ దాచాలన్న కోరిక నాకు లేదు.

ఈ రామారావుతో వ్యవహారం అంతా దొంగ యుద్ధంలా వుంది. ఎప్పుడు ఎక్కడ కొడతారో తెలియదు.

"దైవ ప్రార్థన ఏమైనా అలవాటుందా?" అని అడుగుతారను కున్నాను. కాని మళ్ళీ నాదే తప్పు సీత స్నానం కూడా అయిపోయినట్టుంది. ఇద్దరూ వాకిట్లో ముగ్గులు పెట్టండి కంటికీ, వంటికీ కూడా మంచిది. నెలగంట కూడా పెట్టేను." అని అతను అక్కణ్ణుంచి వెళ్ళిపోయేడు.

మరో ఏపత్తు. చిన్నప్పుడు పెట్టిన ముగ్గులూ కిందటి జన్మలో పెట్టిన వాటిల్లా లీలగా గుర్తున్నాయి. వార పత్రికల్లో

టేబుల్ క్లాత్ మూలలకూ - ముగ్గులూ సెక్షన్ చూడడం అశ్రద్ధ చేసేను.

ఇంతలో సీత రెండు ముగ్గు డబ్బా లతో వచ్చింది. ఆ యింట్లో అన్నింటి లాగే అవి కూడా పెనుసైజులో ఉన్నాయి ఒక్కొక్క దానిలో మూడు పీశెల నూనె పడుతుంది.

ఒక డబ్బా నా కిచ్చి "మిరాయి పొట్లం మీ కొవ్వా?" అని అడిగింది. కొంచెం పరాగ్గా వున్నానో ఏమిటో ఆ అమ్మాయి అన్న విషయం నాకు అర్థం కాలేదు.

"పోసీ సీతమ్మ వారి పాదమో?" అంది అప్పుడు అర్థం అయింది అవన్నీ ముగ్గుల పేర్లని.

నిజానికి నాకు వచ్చినది డైమూన్ ముగ్గుతో సహా మూడు. వాళ్ళ వాకిట్లో మూడు వందల మంది కన్నెపిల్లలకి ముగ్గుల స్కూలు పెట్టొచ్చు.

"నువ్వు పెట్టు చూసి నేను పెడతాను అన్నాను." ఆ పిల్లకి పెళ్ళి కాలేదు. అన నాలు వేసి, ఆవు పాలు తాగి మహా ఆరోగ్యంగా వుందేమో పిచ్చి పిల్లలాగ గెంతుతూ అవలీలగా రకరకాల ముగ్గులు పెడుతున్నాది. నేను అల్ సో రేన్ (also ran)

తెల్లారే వరకు ఒంగి ముగ్గులు పెడుతూనే వున్నాం. అసేం వాకిలోగాని అర ఎకరా ఉంది. ఎంతసేపు పెట్టినా తరగదే!

అందుకే పల్లెటూరి వాళ్ళకి ఒళ్ళురాదు. కాని—అసలు ఒంగడమే అలవాటులేని. ముగ్గులయ్యేక, తిన్నగా విల్చుందామంటే నడుం పైకి లేవదే! ముగ్గుల గండం దాటేనో లేదో, "సూర్యోదయం అయేక వేసిన వక్కవుంటే పరమ దరిద్రం" ఎప్పుడొచ్చేరోగాని—మూ వెనకనిల్చున్న రామారావుగారు, భక్తిరంజని తార స్థాయిలో పెడుతూ. వెంటనే వెళ్ళి పిల్లల్ని లేపమని మాకు పురమాయించేరు. అంత చిన్న వయసులోనే ఇంత బద్ధకం వుండ కూడదనీ తెల్లారు జామునే లేపి రోజూ ఏ దండీలో. బస్కీలో (ఆడపిల్లల చేత కూడా!) తీయించమనీ. ఇప్పుడు గనక వాళ్ళ బద్ధకం బలిసిపోతే. మరి వాళ్ళ నింక దేవుడు కూడా బాగు చెయ్యే లేడనీ. ఎవడూ పెళ్ళి చేసుకోడనీ వగైరా సలహాలు ఇస్తూనే వున్నారు నేను మేడ ఎక్కుతున్నంతసేపూ.

ఏమిటిది? మేడా! సింహాచలం కొండా ఇన్ని మెట్లేమిటి అనిపించింది నా ప్రాణానికి. లేచి రెండు గంటలపైనే అయినా అరకప్పు కాఫీ అయినా కడుపులో పడలేదేమో కాళ్ల లొటలొటలాడి పోతున్నాయి కళ్ళు కూడా తేలిపోతున్నాయి. మెట్లు కదిలి పారిపోతున్నాయి రేపటి నుండి ఈ కాఫీ కేమైనా ఏర్పాటు చేసుకోకపోతే నా ప్రాణం యిక్కడే హరీమంటుంది. సగం పాలు పారబోసినా, సగమైనా తాగేనుకదా మరి యీ నీరసమేమిటి! పాలలో పోషక

పదార్థాలేగావి. హుషారు లేదు కాబోలు! ఎలాగైతేనేం అరగంట ప్రాకి దేకి మేదెక్కేను.

ఇంటి దగ్గరైతే 'స్కూలు పైపైనా లేవవి పిల్లలు అప్పుడే లేచినట్టున్నారు. ముసుగులోనే కబుర్లు చెప్పుకుంటున్నారు. అలా ముసుగుల్లో పడుకున్న వాళ్ళని చూడగానే నాకు కోపమూ, అసూయా వచ్చేయి. "లేవండి, లేవండి పైవాళ్ళింటికి వచ్చినప్పుడైనా పెందరాళే లేవద్దా? వాళ్ళేమనుకుంటారు!" అన్నాను.

"అలక్ష్యంగా లేచేం అనుకుంటారు" అంది చిన్నది. అది తను ఆడిన ప్రతి మాటా జోకే అనుకుంటుంది వాళ్ళ నాన్న లాగ.

"అయ్యో పాపం. పసిపిల్లనమ్మా ఇన్నాళ్లూ చదివి, చదివి ఎంత అలసిపోయేరో. ఒళ్ళు తెలీకుండా పడుకున్నారు అని కూడా అనుకోవచ్చు" అంది పెదది.

"పైవాళ్ళింటికెళ్తే స్కూలుండదు. లేవడానికి స్కూలు టైముండదు" అంది రెండోది మళ్ళీ దానికి ఆర్నెల్లకే తిట్లతో సహా అన్ని మాటలూ వచ్చేసేయి

ఇదే మా ఇంటి దగ్గరైతే వాళ్ళమాటకి నవ్వేసి వెళ్ళిపోయేదాన్ని. కావి ఇప్పుడు "ఆశక్తి దర్శనత్వం" అవి వీరసం మీద కోపం వచ్చేసింది. వెంటనే వాళ్ళ ముసుగులు లాగేసి "కావుంది. కావుంది. లేవండి. ఆడపిల్లలకంత విద్రేవిటి! వాళ్ళకి బుద్ధి లేకపోతే వాళ్ళమ్మకైనా వుండొద్దా అంటారు" అంటూ వాళ్ళ రెక్కలు పుచ్చుకొని లేవదీశేను

"మా మా చెప్పుడూ చెప్పలేదు కావి వీకు లేదంటారు నాన్న" అంది చిన్నది.

వాళ్ళని లేవదీశేనేగావి వెంటనే కింద

ఓ భార్య భర్తలు తెగ తగువులాడుకుంటున్నారు. అతనికి వాకిట్లోంచి ఓ గాడిద ఓండ్ర పెట్టడం విని పించింది భర్తకు.

"అదుగో! మీ చుట్టాలెవరో వచ్చినట్టుంది, నిన్ను పిలుస్తున్నారు" అన్నాడతను భార్యతో.

"అవును పెళ్ళయ్యాక ఏర్పడ్డ చుట్టాలు" అందామె ఏ మాత్రం తడుముకోకుండా.

—కె. హరిగోపాలకృష్ణ, హైదరాబాద్-27.

వేపపుల్లల తతంగం జ్ఞాపకం వచ్చింది వీళ్ళని వాటి బారినుండి రక్షించక పోతే వీళ్లు ఆ ముసలాయనతో వాదన పెట్టు కుంటారు. మేడంతా వెతికాను ఎక్కడైనా పీక్కున్నాయేమోనని రాత్రి తాగ దాచిన పెట్టిన కూజాలో నీళ్లు కాక యింక చుక్క కూడా లేవు గుంటలిద్దర్నీ రెక్క పట్టి ఈడ్చుకెళ్ళి డాబా మీదే ఆ నీళ్ళే పర్ది మొహాలు కడిగించేశాను

"కిందకెళ్ళి కొంచెం వేణ్ణీళ్లు పట్రా నువ్వు మంచి అమ్మవిట" పెద్దది బుళాఫు లేసింది

"అబ్బా యింత చన్నీళ్లైలా కడుక్కోవాలి బాబూ పళ్లు బ్రైపు కొట్టేస్తూం టేను" చిన్నది గుణిసింది

"బ్రైపూ లేదు పొర్టుహేండూ లేదు నోరు మూసుకొని కడగండి నీలాంటి వాడేనట ఇంట్లో పెళ్ళాం లేకపోతే ఒసే అవి[illegible]పిల్చేడట వేణ్ణీళ్లే లేకపోతే తేవడం ఏమిటి? గబగబా కానిచ్చి కిందికి పదండి. పాలుతాగుదురు గాని" అంటూ పక్క లన్నీ ఎత్తేశాను అతనుగాని పైకొచ్చి మా పక్కలవల్లే దరిద్రం వస్తుందంటా దేమోనన్న భయంతో పిల్లలికి కాఫీ అల వాటు చెయ్యనందుకు నన్ను నేనే అభినం దించుకున్నాను.

నేను కిందకి వెళ్ళేసరికి రామారావు గారు కాంపోజి ను పుస్తకాలు కాబోలు దిద్దుకుంటున్నారు అతని కంటపడితే వాళ్ళని కూడా వెంటనే స్నానం చెయ్యా మంటారేమోనని భయంవేసి. వంటింట్లోకి వెళ్ళమని సంజ్ఞ చేసేను పిల్లలకి నా సంజ్ఞలు ఎప్పుడు పాటించాలో ఎప్పుడు అక్కర్లేదో మా వెధవలకి బాగా తెలుసు సీత ఎక్కడుందో తెలిస్తే బావుంటుంది మావారి జాడేలేదు "సీత ఎక్కడుందో" నాలో నేను అనుకంటున్నట్టు గొణిగేను

"సీతా! వస్తుంది అలా కూర్చోమ్మా పరవాలేదు మా కోడ ఇంతో నువ్వా అంతే నాకు సీత పెరట్లో కూరలు కోస్తోంది అప్పటి కప్పుడు కోసిన కూరల్లో విటమిన్లు ఎక్కువగా ఉంటాయి కూర ఫ్రెష్ వుంటుంది మీకేం వుంది పట్టణాల్లో వారంక్రితం కోసినవి యివేళ తింటారు అవి తిన్నా ఒకటే తినక పోయినా ఒకటే"

'ఈ సారి నుంచి తినడం మానేస్తా లెండి' అనలేదు నేను నాకు విపరీతంగా నిద్ర వచ్చేస్తోంది—మా ఇంట్లో ఎప్పుడైనా తెల్లారు జామున లేవ్వాలసి వస్తే, అసలు మేమా రాత్రి పడుకోం కబుర్లు చెప్పుకుంటూనో చదువు కుంటూనో అధమం దెబ్బలాడుకుంటూనో మేలుకొనే వుంటాం పొద్దున ఆరులోపల గాని లేస్తే యింక ఆవేళంతా డబల్ టైఫాయిడ్ వచ్చినంత నీరసంగా వుంటుంది అంచేత నేను విల్చునే నిద్రపోతానేమో నన్న భయంతో కుర్చీలో చతికిలబడ్డాను పెద్దాయన ముందు కూర్చోవడం ఎందు

కులే అన్న పెద్దరికాన్ని నా పీరసం జయించేసింది. రామారావుగారు భక్తి రంజని. పొలం పనులు వింటూనే కాంపోజిషన్లు దిద్దుకుంటున్నారు. ఈయ నకీ మా పెద్దమ్మాయికీ రేడియో బేగ్ గ్రౌండు మ్యూజిక్‌లా వుండాలి కాబోలు. ఎటొచ్చీ మా అమ్మాయి—ఏ శ్రీలంక బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్‌కా వ్యాపార విభాగ్ హై—వింటుంది—ఇ త ను—ఆకాశవాణి, విజయవాడ—వింటున్నారు


"ఏదీ వీళ్ళింకా రాలేదాః'' అన్నారు మా వారూ జగన్నాధాల నుద్దేశించి

''వచ్చినట్టు లేదు ' వరండాలోకి చలి గాలి ఝుయ్‌మని వేసేస్తోందేమో—వేప గాలి పీలిస్తే వెయ్యేళ్ళు బతుకుతారుట అంచేత వాకలంతా వేపతోట వేయించేర నా కసలు నోట్లోంచి మాటరావడం లేదు. గమకం తప్ప.

''వచ్చి వుండరే నేను మా వాడికి ఎంత కష్టపడి మప్పేననుకున్నావ్ యీ మార్నింగ్ వాక్ ఈ వయసులో గనుక రెగ్యులర్‌గా తెల్లారు జామున కనీసం మూడు మైళ్ల నడిస్తే యింక వాడిశరీరం ఇనుమే డయబెటిస్ రమ్మన్నా రాదు తుమ్మనైనా తుమ్మడు ఆఫ్ కోర్సు మీ ఆయన యిక్కడున్నన్నాళ్ళు వెళే వాడనుకో ఇప్పుడా అలవాటు తప్పి నట్టుంది మళ్ళీ కల్టివేట్ చేయించు నువ్వు కూడా వెళ్ళినా తప్పులేదనుకో కాని అది వాళ్ళకి ఇంట్లో పనుంటాయేమోః" పుస్త కాలు దిద్దుతూ రేడియో వింటూ నాతో మాట్లాడుతున్నారు ఇతనికి అష్టావధానం అతి ఈజీ

ఏం మాట్లాడాలో తోచక ''ఊః'' కొడ్తున్నాను కథ వింటున్నట్టు. ఇంతలో జగన్నాధం మా వారు దేవుడిలా ప్రత్య క్షమయ్యేరు—అందుకేనేమో మొగుడ్ని పతిదేవుడంటారు

మీ మార్నింగ్ వాక్ అర్థం నాకుతెలు సులే అన్నట్టు చూశేను వాళ్ళ వేపు—హోటల్లో అరగంటకోసారి కాఫీ తాగటం



Benso is 2141 TEL

సిగరెట్లు కాల్చుకోవడం. ఎప్పుడు విసు గొస్తే అప్పుడు లేచిరావడం - యింతే కదా

'రేపటి నుండి నన్నూ తీసికెళ్ళండి మీతో నాకూ ఈ మధ్య ఒళ్ళు తెగవచ్చే స్తోంది" అన్నాను మా వారితో. నవ్వ కుండా వుండడానికి విశ్వ ప్రయత్నం చేస్తూ

"అవును అబ్బాయ్ పాపం అమ్మా యిని కూడా తీసికెళ్ళండి రేపటి నుంచి" ఆర్డరు వేశారు రామారావుగారు- పాపం తన పాతం ఆంకవేగం నా నెత్తి కెక్క వందుకు సంతోషిస్తూ

మా వారూ, జగన్నాధం మొహాలు చూసుకున్నారు తరవాత నా వేపుకోపంగా చూశారు ఆడదాని నవ్వు అసహాయంగా వున్న మొగాడ్ని ఎంత రెచ్చగొడుతుందో నా కప్పుడే అర్ధం అయింది అయినా మా వారి ప్రెసెన్స్ అఫ్ మైండ్ చెప్పుకో తగ్గది, వెంటనే 'ఆ చీకట్లో ఆడదానివి నువ్వు రావడమేవిటి? పైగా చీకు కుక్క పిల్ల చలి మవ్వేం నడుస్తావు యీ చలిలో?'' అన్నారు

"ఓ-యస్ అలాగే తీసికెళ్తాం రా" అనేస్తారేమోనని భయపడి ఛస్తున్న నాకు ఆ మాటలతో ధైర్యం పీళ్ళనో పట్టు పట్టాలన్న సరదా కూడా కలిగేయి ఏదో వాళ్ళని ఏడిపిద్దామని అన్నానేగాని నిజంగా నేనా చలిలో బైట అడుగు పెట్ట గలనా? అరగజం దూరం నడవగలనా


"ఆ! సింగినాదం. చీకటేవిటి? మీకు లేని చీకటి నాకేనేవిటి? అంతగా అయితే టార్చ్ తీసికెళ్దాం ఇంత పేపూ ముగ్గులు పెట్టలేమా? అప్పుడు లేని చలి నడవడాని కుంటుందా?'' రెచ్చ గొట్టేను


జగన్నాధం నా మాటల్లోని అల్లరి పసికట్టిన్నట్టునాడు "రేపటి సంగతికదా తరవాత చూసుకుం " అతను మాట పూర్తి చేశేలోగా వంటింట్లోంచి 'ధాం'' అన్న పెద్ద చప్పుడూ మా అమ్మాయి కెవ్వుమన్న కేకా వరసగా వినిపించేయి అందరికంటె ముందు పరిగెత్తింది నేనే వంటిల్లంతా పాల సముద్రంలా ఉంది మధ్యలో పాము మీద విష్ణుమూర్తిలా చిన్నది పీటెక్కి విల్చుంది చేత్తో పాల గ్లాసు పట్టుకొని పెద్దదాని కాళ్ళ దగ్గర పాలగాను పడుంది దాని కాలి బొటన వేలు చితికి రక్తం పాలతో కలిసి పారు తోంది అది ఏడవడం కూడా మరిచి పోయినంత బెదిరిపోయింది

"మరి అక్కేమో పాలు తాగుదామని గ్లాసు తీసింది చెయ్యి చురికిందిట గబు క్కున ఎత్తేసింది గ్లాసు 'చిన్నదే సంజా యిషీ చెప్పుకుంది

ఎత్తేక ఏం చేస్తుంది? పాలు లీటరు బరువూ, గ్లాసు పీశకు బరువూను మా ఇంట్లో కప్పుతోత చప్పు తాగరు పిల్లలు

మమ్మల్నందర్నీ చూసేక దానికి ఒంటి





మీదకి తెలివి వచ్చినట్టుంది. అప్పుడు లంకించుకుంది ఏడుపు దాన్ని ఓదార్చి. కాలు కడిగి డాక్టరు దగ్గరకి మోసుకు పోయేరు మా వారు. జగన్నాధం నాకే ఏటో మనసంతా చికాగ్గా అయిపోయింది ఏదో సరదాగా నాలుగు రోజులు గడిపి పోదామని వస్తే నిక్షేపంలాంటి పిల్లకాలు పచ్చడై పోయింది

''అంతే నమ్మా మనచేతిలో ఏంలేదు ఏ క్షణాన ఏం జరుగుతుందో చెప్పలేం కదా పిల పాపం లేచిన వేళ ఎలాటిదో కాని ఎంత దెబ్బ తగిలిందో ఎవరిమొహం చూసిందో కాని" అని జగన్నాధం తల్లి జాలిపడి తరవాత 'నీకింకో చిన్న గ్లాసుతో యిస్తారా పాపా'' అని మాచిన్న దాన్ని తీసుకొని పోయేరు ఆవిడదీ అద మనసే దా?

వెంటనే మా వెనకనే వున్న రామా రావుగారు ''ఆంతై నా యీ కాలం పిల్లలకి అతిసున్నితం మహా సున్నితమూను

గా పెత్తి పాలు తాగలేకపోతే ఇంకపిళ్లేం సంసారాలు చేస్తారు? మా చిన్నప్పుడు ఆ వయసుకి చెరువునుండి గంగాళం అంత బిందెల్తో నీళ్ళు మోసేవారం " అని ప్రారంభించేరు

బిందెల్తో నీళ్ళు మొయ్యడం వేరు బిందెతో పాలు తాగడం వేరు అని ఆయ నకు తెలీదు. ఆ తరవాత డాక్టరు దగ్గర కెళ్ళిన వాళ్ల రావడం, పిల్లలకి స్నానాలు, తలదువ్వడాలూ వగైరాలయ్యే సరికి దగ్గర దగ్గర పదైంది. నేనూ, సీతా చింత పిక్కలాడుతున్నాం. మా ఇంట్లో అయితే 9-30 వరకూ కాఫీ తాగుతూనే వుంటాం. పదయ్యేసరికి భోజనాలు చేసేస్తాం భోజనంగాని పది దాటి పది నిమ షాలు ఆలశ్యం అయితే మా వారికి తల నొప్పి, నాకు గుండెల్లో మంటా, పిల్లలకి శోషా వచ్చేస్తాయి

"అమ్మా, పదై పోయింది అన్నం తినేద్దామా?" అంది పెద్దది ఉత్సాహంగా చింతపిక్కలు లెక్క పెడ్తూ అది భోజ నానికి ఒక నిమిషం వుండనూలేదు ఒక మెతుకు ఎక్కువ తిననూ లేదు

"అయిపోయింది పాపా! ఒక్క ఐదు నిమిషాలు బియ్యం కడిగిపడేశేను సీతా, కూరలు తరిగిచ్చే తల్లీ పిల్లలు ఆకలంటు న్నారు పాపం " అని కేకేసారు జగ న్నాధం ఆమ్మగారు వంట ఏ దశలో ఉందో మాకు అర్ధం అయిపోయింది పది గంటలకు అన్నం తినకపోతే యింక తర్వాత మాకు వంచ భక్ష్య పరమాన్నాలు పెట్టినా అక్కర్లేదు కాని చేసేదేం లేదు కనుక నేనూ మా వారూ, జగన్నాధం కబుర్లు చెప్పుకుంటూ కూర్చున్నాం పిల్లలూ సీతా వాకిట్లో కాస్సేపు తిరిగేక పిల్లల్ని సీత దగ్గర ముగ్గులు నేర్చుకో మన్నాను మళ్ళీ అన్నం అంటారేమోనని భయంతో

"వంటైపోయింది పీటలూ, కంచాలూ పెట్టు సీతా పాపం పిల్లలు ఝూమై ఆకలంటున్నారు' అన్న కేకతో మాకు పోయిన ప్రాణాలు తిరిగి రావడం, పన్నెండు కొట్టడం ఒక్కసారి జరిగేయి ఊరికే కూర్చుని తింటే ఏం బావుంటుందని నేనూ సాయం చేద్దామని వంటింట్లోకి వెళ్ళేను మా ఇంట్లో వంట నిల్చునే చేస్తాను వడ్డన నిల్చునే ఏ పనీ వంగి చెయ్యలేను కుర్చీలో తప్ప నేలని గాని కూర్చున్నానంటే అయిదు నిముషా లయేక నా కాళ్ళు ఎక్కడున్నాయో వెదు క్కోవాలి అంత తిమ్మిరెక్కిపోతాయి.

సీత చకచకా ఒంగొని పీటలూ కం చాలూ మంచినీళ్ళూ పెడ్తోంది సాయం చేద్దామన్న సత్సంకల్పమే గాని చేసే ఓపిక లేని నేను feebleగా (నీరసంగా) నవ్వేను సాయం చెయ్యనా అన్నట్టు నవ్వుదామను కున్నాను కాని అలా నవ్వలేకపోయాను. ఓపిక పోయింది 'ముందు పిల్లలికి పెట్టు తరవాత మేం మగాళ్ళం తింటాం "అన్న

జగన్నాథం కేక వినగానే అతన్ని నేను కూపీ చెయ్యక పోవడానికి కారణం నా పీరనవే.

"ఎందుకు లేమ్మా అందరూ ఒక్క-సారే తినండి. నేను వడ్డిస్తాలే. సీతా, నువ్వూ కూడా కూర్చోండి " అపద్భాంధవుడిలా అన్నారు జగన్నాథం అమ్మగారు ఆవిడ అత్తకడుపు చల్లగా అమ్మకడుపు చల్లగా:

నాకూ మావారికీ అవసరమైతే పీట మీద కూర్చుని తినే అలవాటుంది కాని పిల్లలకి పుట్టిన దగ్గిర్నుంచి (టేబుల్ మీల్స్) table meals అలవాటైపోయింది వాళ్ళని ఆ పీటలమీద కూర్చోపెట్టడానికి యజ్ఞం చేసినంత పనైంది. ఎలాగో నాకు చెరోపక్క- కూర్చోపెట్టుకున్నాను ఇద్దర్నీ

"చేతికి నోటికీ ఇంత దూరమైతే ఎలా అమ్మా:" నెమ్మదిగా గొణిగింది చిన్నది. "ఫరవాలేదు తల కొంచెం వంచు నగం దూరం తగ్గుతుంది." పెద్దది సలహా యిచ్చింది నా వీపు వెనక ఇద్దరూ గుడ గుడ లాడుతున్నారు.

ఎలాగైతేనేం వడ్డన పూర్తయింది. "భోం చెయండర్రా ఇప్పటికే లేట య్యింది" హెచ్చరించేరు ఆవిడ.

ఏం చెయ్యను: నా పిండా కూడు: అన్నీ ఏవిటో నల్ల నల్లగా. ఆకు పచ్చగానూ వున్నాయి వాళ్ళ ఇంట్లో ఏ పప్పుకూ పొట్టు తియ్యరుట విటమిన్‌లు పోతాయని బియ్యం కూడా స్వంత రోళ్ళ తోను దంపిస్తారుట:

"ముందు ఒక్క- కడిలో ఉసిరి పచ్చడి తినండి కొంచెం నెయ్యివేసుకొని మొదటి ముద్ద ఉసిరి పచ్చడి తింటే రోజూ, విటమిను సి' deficiency (డెఫిషియన్సీ) అసలురమ్మన్నారాదు మనవాళ్ళు అవసరమైనవి తినడం మానేసి తరవాత మందులు మింగుతారు" ఆరోగ్య పాఠం మొదలైంది

ఒక చర్చి గేటు మీద "జాన్ ఈ రోజు సాయంత్రం గం|| 4-30 ని||కు స్వర్గానికి వెళ్ళిపోయాడు" అని నోటీసు పెట్టారు

మర్నాడు అదే స్థానంలో "జాన్ ఇంకా ఇక్కడకు రాలేదు. కంగారుగా ఉంది" అని నోటీసు ఉంది

—రంకిరెడ్డి రాము, కాకినాడ-3.

ఓహో ఆ నల్లముద్ద ఏమిటా అనుకున్నాను ఉసిరి పచ్చడన్న మాట

" రోజూ ఆకు కూరలు విధిగా తింటే వందేళ్ళు గ్యారంటీగా బతకొచ్చు అసలు మనం బతికేది regular habits (రెగ్యులర్ హాబిట్స్) మీదా, తినే తిండి మీదే కదూ ఆధారపడుతుంది? తినేది ఆరోగ్యమైనది ఔనా కాదా అవి చూడాలి, ఆ తినేదేదో టంచన్‌గా టైముకి తినాలి, ఆకు కూరలూ పాలూ, పళ్ల రోజూ ఎంత ఎక్కువ తీసుకుంటే అంత మంచిది కారం ఎంత తగ్గిస్తే అంత మంచిది అన్నం తక్కువా కూరలు ఎక్కువా తినాలి, నేను చెప్పిన పద్ధతి follow (ఫాలో) అవండి I will gurantee you a hundred years (ఐ విల్ గారంటీ యు ఎ హండ్రెండ్ హియర్స్) నూరేళ్ళు ఎందుకు బతకరో నేను చూస్తాను ;" పాఠం continue (కంటిన్యూ) అవుతూనే వుంది,

చుక్క కూర పప్పూ, బచ్చలి పులుసూ, గోంగూర పచ్చడీ, దేంట్లోనూ అసలు మిరపకాయ ముక్కైనా కనిపించలేదు దిష్టి తీసి పోసి వుంటారు అన్నీ ఉప్పు ఉప్పగా, పసరు పసరుగా వున్నాయి మావారు స్నేహితులు విషం ఇచ్చినా విస్కీ ఇచ్చినా అమృతంలా గడగడా తాగేస్తారు, మధ్యలో "ఈ పప్పు ఎలా చేసేరో కనుక్కో ఈ ఉసిరి పచ్చడి ఎలా పెట్టేరో అడుగు" అని నాతో అంటూ వంటని తెగ మెచ్చుకుంటున్నారు ఎటొచ్చీ అన్నిటి దగ్గరా తగని పదును నాకే ఏదీ గొంతుక దిగడం లేదు కలపడం పక్కన పెట్టడం, ఆరోగ్య సూత్రాలు దేవుడెరుగు గాని ఈ తిండి తినడానికా వంద ఏళ్ళు బతకడం

వడ్డించి ఐదు నిముషాలు అయినా పిల్లలు ఏదీ ముట్టలేదు

"ఏం కావాలి తల్లి మీకు?" అని ఆప్యాయంగా అడిగేరు జగన్నాథం తల్లిగారు

దసరా పద్యాలు వాళ్ళలా ఒక్కసారి ఇద్దరూ 'అన్నం' అన్నారు

నాకు తల కొట్టేసినట్టనిపించింది

'అవి అన్నమేనమ్మా" అన్నారు జగన్నాధం అమ్మగారు

"ఏది? ఇదా?' అంది పెద్దది పప్పు చూపిస్తూ,

"మా ఇంట్లో అబద్ధాలాడం" అంది రెండోది తెలివికీ ధారాళానికీ వాళ్ళ తండ్రికి వారసురాలని దాని నమ్మకం,

ఆ ఎర్రముద్ద అన్నమేనని వాళ్ళని నమ్మించడానికి ఉపక్రమించేను ఇక్కడ బియ్యం దంపించుకుంటారని బోధపరచేను

"ఎందుకూ అంది" మా రెండోది.

"మవింట్లో రబ్బుకుంటామా?' అడిగింది పెద్దది

ఎవరూ చూడకుండా ఒక సొంటి పిక్క పెట్టి "అలా చేస్తేనే ఆరోగ్యం' అని అన్నాను

సొంటిపిక్క పని చేసింది. పిల్లలు భోజనానికి ఉపక్రమించేరు—

"అదీ. పిల్లలకి అలా ప్రతీది బోధ పరవాలి" అని రామారావుగారు మెచ్చుకున్నారు నన్ను

కడుపు నిండా మజ్జిగా అన్నం తినేదామనుకున్నాను ఆ మజ్జిగ చూసేక యింక బతకలేనన్న నిర్ధారణ కొచ్చేశాను గిన్నెలో ఏముందో కనిపించలేదు పైనంతా కొత్తమీరి ముక్కలూ, కరివేపాకు ముక్కలూ, పచ్చిమిరప అల్లం, కొంరి చెక్కు తేల్తున్నాది నోట్లో పెట్టుకుంటే సాయంత్రం లోపల ఎవర్నో ఒకర్ని కరి చేయడం ఖాయం అంత షల్లగా ఉంది మజ్జిగ పులుపు. నిమ్మకాయ పులుపు బోవీ పాలు లేవేమో, మజ్జిగ సర్దలేదు అనుకుంటే తప్పకుండా క్షమించవచ్చు. కాని ఒక్కొక్కరు శేరు పాలు తాగుతున్నారు! ఇదీ ఆరోగ్య సూత్రమే అయి ఉండాలి.

మజ్జిగ దగ్గిరకి వచ్చేసరికి రామారావుగారు ఏదో శ్లోకం చదివేరు 'భోజన కాలే నారాయణస్మృతి" అనుకున్నాను నన్ను అలా అనుకొని సంతుష్టి పడనివ్వకుండా ఆ శ్లోకానికి అర్థం చెప్పేరు ఆ శ్లోకంలో మజ్జిగలో వెయ్యవలసిన సామాన్ల లిస్టు ఉంది ఆ సామాన్లలో సగం నేనెప్పుడూ వినలేదు అవన్నీ వేసిన మజ్జిగ బ్రహ్మకి కూడా దొరకదట. శ్లోకం మళ్ళీ చదవమన్నారు మా వారు శ్లోకం చదవడమే కాకుండా "నీకు సంస్కృతం వచ్చును కదటోయ్ తర్వాత రాసి ఇస్తాన్లే' అని రామారావుగారు హామీ ఇచ్చేరు మా ఆయన హిపక్రసీ (hypocracy) చూస్తే నాకు వళ్లు మండిపోతోంది

"మజ్జిగలో యివన్నీ వేసుకుంటే అందులో వున్న దోషం పోతుంది" సందేహనివృత్తి చేశేరాయన

ఇలా వేసుకుంటే నేనే పోతాను రోగి పోతే రోగమే లేదు

భగవాన్! ఈ ప్రకారం వారం రోజులు!!! ఇదేదో ప్రకృతి చికిత్సాలయంలో వున్నట్టుంది కాని కలవల్లో పరదాగా వున్నట్టు లేదు ఈ ప్రకారం రాత్రి కూడా తింటే రేపటినుండి మా వారు నన్నెత్తుకొని మేడ ఎక్కించి దింపాల్సిందే-నాకు శక్తి వుండదు దీనికేదో యాంటీడోట్ చూసుకోవాలి! పైగా మజ్జిగ అన్నంలో అరగజం పొడవు అరటిపండు తినమని వేసేరు, నేనసలు దేవుడి ప్రసాదమైనా సరే అరటిపండు తినను పైగా నీళ్ళ మజ్జిగా అన్నం ఓ ఆవకాయ

ముక్కైనా లేకపోతే దిగదు. సిగ్గువిడిచి అడిగేసేను "మీరు ఏ రకం ఆవకాయ పెట్టుకుంటారు? ' అవి ఏ రకం వున్నా వెయ్యండి అవి అర్థం వచ్చేటట్టు

"ఆవకాయలు తినే మీరంతా ఇలా తయారవుతున్నారు అంతంత కారం తింటే పేగులు కురుపులై పోతాయి దాంతో హైపర్ ఏసిడిటీ గేస్ట్రిక్ కంప్ల యింట్సు వగైరాలు వస్తాయి మా ఇంట్లో ఆవకాయ సంబంధం అసలు పెట్టనివ్వను" పాఠం మళ్ళా మొదలైంది

ఆవకాయ ఆశకూడా పోయింది ఏదో ఒకటి తినకపోతే పీటమీదనుంచి ఎవరైనా లేవదియ్యాలి అంచేత కళ్ళు మూసుకొని పురట్లో మా అమ్మమ్మ పెట్టిన శొంఠి గుండ అన్నం ఎలా మింగేనో-అలా మింగేను నోటికి రుచి తెలీనంత గబగబా పొద్దున తాగిన పాలు ఇంకా గొంతుక లోనే వున్నాయి పోన్లే ఈ మజ్జిగతో కలిసి తోడుకుపోతాయి అనుకున్నాను ఎలాగైతేనేం అన్నయజ్ఞం పూర్తి అయింది

పిల్లలు మేడ మీదికి పోయేరు పెద్ద వాళ్ళం అందరం ముందు హాల్లో కూర్చు న్నాం చాపలు వేసుకొని పొద్దుటినుంచి తిండి సరిగాలేదు-తెల్లారకుండా లేవడం విస్సంతా ప్రయాణం-ఇవన్నీ కలిసి నా మొహం పీక్కుపోయింది గోడకి నడుం చేరవేసేను. రామారావుగారుమాత్రం హాలు మధ్య మఠం వేసుకొని గుళ్ళో లింగంలా కూర్చున్నారు

"అమ్మాయి మొహం వాడినట్లు పీర సంగా వుందేమిటి? అన్నం కూడా సరిగ్గా తినలేదు మనిషి వాడినట్లు కనిపి స్తోంది కొడుకు గాని పుడతాడేమిటి అమ్మాయి?" జనన్నాథం అమ్మ నవ్వుతూ అని మా వారివేపు చూసేరు మావారు "అదేమో బాబూ - నాకేం — తెలీదు" చూపొకటి నా మీద విసిరేరు.

సిగ్గులేకపోతే సరి నా సంగతి తెలి సుండే వేళాకోళం. వెకిలితనమూను

"నా కొడుకు సంగతి దేవుడెరుగు ఇంకా ఇలాగే ఉంటే నేను మా వారి రెండో పెళ్ళానికి కొడుకై పుట్టేస్తాను" అనుకున్నాను

ఇంతలో ఒక పెద్ద తమలపాకులు "పాందాన్" డబ్బాతో వక్కపొడి, సున్నం వగైరా తెచ్చి మా ముందు పెట్టింది సీత.

"తాంబూలం వేసుకోండర్రా" జగ న్నాథం ఆకులు తీసుకుంటూ అన్నాడు

"నాకసలు అలవాటు లేదు" బిక్కగ్గా అన్నాను. వక్కపొడి తీసుకుంటూ.

"పోనీ ఇప్పుడు చేసుకో. అన్నం అరగడానికి తాంబూలం వేసుకొని తీరాలి విధిగా మన పూర్వులు కర్పూర తాంబూ లం వగైరాలు వేసుకునేవారు. మనకే



వుంది! మామూలు తాంబూలమే. అయినా జీర్ణశక్తి 'రామారావుగారి పాతం వార పత్రిక సీరియల్ లాంటిది

అసలు నేనేమైనా తింటేగదా జీర్ణం అవడానికి. ఆకులు వేసుకుంటే గొంతుకలో పట్టేస్తుంది నాకు

"మా ఆవిడకి మంచి అన్నదేదీ సహించదు లెండి. వక్కపొడి మాత్రం నవుత్తుంది." అన్నారు మా వారు

ఈయన్ని చంపేస్తే ఏమన్నా పాపం వుందా'

చూడమ్మాయ్ వేసుకుంటే ఆకులతో కలిపి వేసుకో అంతేగాని ఒట్టి వక్కపొడి వేసుకుంటే రక్తం విరిగిపోయి పాండు రోగం పట్టుకుంటుంది—నవుత్తున్న వక్కపొడి ఉమ్మెయ్యాలో మిం

గెయ్యాలో తెలీలేదు నాకు-పట్టకుండంటే "అలా పారం చెప్తానే అప్పటి కప్పుడు మేకలా అరకట్ట ఆకులు నవిలే శేరు రామారావుగారు వక్కపొడి ఎక్కువైందని ఆకులూ ఆకులెక్కువైయ్యేయని సున్నపుముద్దా ఈ రెండూ ఎక్కువైయ్యేయని మళ్ళీ వక్కపొడీ. యిలా నవులుతూనే వున్నారు నేనసలే నీరసం మీద వున్నానేమో-వాళ్ళు మాట్లాడుతున్న చాప మీదే నడుం వాల్చి అలా నిద్దరపోయేను బహుశా నాకు నిజంగానే కొడుకు పుడతాడను కున్నారేమో ఊరుకున్నారుగాని లేకపోతే అన్నం తిన గానే నిద్ర పరమ దరిద్రం" అని రామారావుగారు నన్ను లేపేపి వుందురు

నాకా నిద్రలో-గంగాళాల్తో కాఫీ జాడీల్తో ఆవకాయ కనిపించేయి నేను మళ్ళా నిద్ర లేచేసరికి సాయంత్రం ఐదు కావస్తోంది అసలు నా అంతట నేను లేవలేదు "ఎవరో ఫ్రెండ్సు దగ్గరికి వస్తానని చెప్పేను. లే లే. వేగం తయారవు' అని మా వారే లేపేసేరు అసలు నా కెక్కడికీ కదలాలనిలేదు మా ఊళ్ళో అది కాఫీ టైము అర్జంటుగా అర కప్పైనా కాఫీ పడకపోతే లాభం లేదు ఆ మాటే మా వారితో అన్నాను ఆయన అప్పుడు మంచివారే పాపం, "తోవలో హోటల్లో తాగుదాంలే రా" అన్నారు తాగినా తాగకపోయినా తాగుతానన్న హుషారు నన్ను పావుగంటలో తయారయ్యేట్టు చేసింది. పిల్లలిద్దరూ సీత దగ్గర ముగ్గులు నేర్చుకుంటూ వున్నారు బతికేం అనుకున్నాను—ఇప్పుడు వాళ్ళని రెడీ చేస్తూ కూర్చుంటే కాఫీకి ఆలస్యం అవుతుంది కడుపున పుట్టిన వాళ్లే బరువై పోవడం అంటే యిదే కాబోలు!

ఆ సాయంత్రం ఐదున్నరకి నేనూ, మా వారూ స్నేహితుల ఇంటికి బయల్దేరేం తోవలో ఆ పల్లెటూళ్ళో ఉన్న ఒకే ఒక పాక హోటలుకి వెళ్లేం కాని తానొకటి తలుస్తే హోటలు వాడొకటి చేస్తాడు కాబోలు- అది పల్లెటూరవడం వల్ల సాయంత్రం పాలు ఆరు దాటితేగాని తియ్యరుట ఆ వేళ పొద్దున పాలు ఇందాకనే విరిగిపోయాయిట "అంచేత ఆరు దాటేక రండి బాబూ మాంచి కాఫీ ఇస్తాను అన్నాడు హోటలువాడు అప్పటిదాకు బతికుంటే వస్తాంలే అనుకుంటూ ఉసూరుమంటూ ఫ్రెండింటికి వెళ్లేం వాళ్ళతో మాటాడుతున్నానేగాని ఏం మాటాడుతున్నానో తెలియడం లేదు అస్తమానం వాచీ చూస్తున్నాను ఆరెప్పుడవుతుందా అని పావుగంటయింది ఇంతలో ఆ ఫ్రెండు భార్య కప్పుల్తో కాఫీ తెచ్చింది నా సంతోషం ఏమని వర్ణించను! అది అనుభవించాలేగాని చెప్పనలవికాదు పొద్దుటినుంచి ఉన్న నీరసం ఏమైందో పరమ హుషారొచ్చేసింది! "ఏవండేవండీ! మరొక్క కప్పు కాఫీ ఇవ్వరా" అని అడగాలనిపించింది

తిరిగి వచ్చేటప్పుడు ఒక చిన్న instant coffee (ఇన్‌స్టాంట్ కాఫీ) టిన్నూ ఒక ప్లాస్కూ ఒక సంచీ ఆ స్నేహితుడి దగ్గర మా వారే పుచ్చుకుని సంచిలో ప్లాస్కూ, టిన్నూ పెట్టి ఇంటికి తెచ్చి మేడమీద మా గదిలో మా వారే పెట్టి ఎవ్వరికీ తెలియనివ్వకు అని వార్నింగిచ్చేరు ఆ తర్వాత అక్కడున్నన్నాళ్ళూ పొద్దున్నే వాళ్ళిచ్చిన పాలు తీసుకొని పిల్లల్ని లేపుతానన్న మిషతో మేడమీదకు పారిపోయి కొన్ని పాలతో కాఫీ కలుపుకొని తాగి మిగిలినవి ప్లాస్కులో పోసి అరగంట అరగంటకీ మేడమీదకు పారిపోయి, తాగేదాన్ని

ఆ వేళ మేము తిరిగివచ్చేసరికి రామారావుగారు భోంచేసి వీధి వాకిట్లో పనిష్మెంట్ (punishment) అయిన సిపాయిలా ఒక్కరూ కవాతు చేస్తున్నారు అప్పటికప్పుడే ఆయన భోజనం అయిపోయిందట. మా ఆరోగ్యాల మీద మాకు ఏమాత్రం శ్రద్ధ ఉన్నా మావీ అయిపోయి ఉండేవట మా ఆరోగ్యాలమీద శ్రద్ధలేకపోయినా పిల్లలమీద శ్రద్ధ ఉన్నా అంతేనట (After supper walk a mile- To sleep with the lamb (B-silent) (ఆఫ్టర్ సప్పర్ వాక్ ఎ మైల్ టు స్లీప్ విత్ ది లామ్) అన్న పాశ్చాత్య సూత్రాల్లో కూడా అతనికి నమ్మకం ఉందిట ఇతగాడు నిజంగా ఇంటర్నేషనల్ మానియక్ (పిచ్చివాడు) అనిపించింది, ఆయన మేష్టారు అవడంవల్ల మనస్సులో ఎర్రపెన్సిలు ఉంటుంది, దానితో అతను ఎవరు ఏది అన్నా, చేసినా రైటు మార్కూ, తప్పు మార్కూ పెడుతూనే ఉంటారు

భోంచేసి రండి'' అన్నారాయన

నేను రాలేదు భోంచేసి దొంగతనంగా మేడ ఎక్కిపోయేను మా వారు మాత్రం వెళ్ళి మరో గంట ఆరోగ్య సూత్రాలు బుద్ధిగా నేర్చుకున్నారు

ఆ తర్వాత అక్కడున్న వారం రోజులూ కేవలం కాఫీ మీదే బతికేను ఆ వారం రోజులూ ఆరోగ్య పాఠాలు అవుతూనే ఉన్నాయి ఆ పాఠాల

ప వి ఈసారి యీ చిత్రంలో ప్రత్యేకతేమిటి?

నిర్మాత రీలుకో రేప్ సీన్ చొప్పున చిత్రం మొత్తంలో పద్దెనిమిది రేప్ సీన్లుంటాయి

—వెలిచీటి శ్రీనివాసరావు, కాకినాడ-1

ప్రకారం మేము తినేవన్నీ విషపదార్థాలే. (A sound mind in a sound body) (తనువు దృఢం వుంచేసే మనసు దృఢం) వగైరా సూక్తులు చాలా నేర్చుకున్నాం. కలవరై ఇంటికి వచ్చేసరికి వన్నేవరూ పోల్చుకోలేనంత జబ్బురూపు వచ్చేసింది.


3

శ్రీ జగన్నాధంగారి ఊరువెళ్ళడం పట్టం అది holidaying (హాలిడే యింగ్) కాకుండా కేవలం punishment (పనిష్మెంటు) అయిపోయింది నాకు. వన్నే విధంగానూ ఓడించలేని మా వారికి అది గొప్ప విజయం అయింది.

మళ్ళీ జగన్నాధంగారి ఊరవేసరికి నాకు అదంతా జ్ఞాపకం వచ్చింది. క్రితంసారి చిన్నపిల్లలుకాబట్టి నేను చెప్పినట్లు విని నా పరువు కాపాడేరు. ఇప్పుడైతే ఆ ముసలాయనతో నువ్వెంతని వాళ్ళ హక్కుల గురించి సుప్రీంకోర్టుకు వెళ్ళిపోతారు. అతనికూడా ఇంకా వాదస్తం వచ్చేసి వుంటుంది. నాకేంతమాత్రం ఇష్టంలేదు కాని తర్వాత పుట్టిన మొగపిల్లలు మావారి ద్వారా ఇదివరకు మేము వెళ్ళినప్పుడు జరిగినవన్నీ చిలవలు పలవలుగా విని ఉన్నారేమో- తప్పకుండా అక్కడికే వెలాం. అదేమిటో మేమూ చూస్తాం అన్నారు. అతని అంతేమిటో తేలుస్తాం అన్నారు. వాళ్ళన్న ప్రతిదానికీ మావాడు తందాన అన్నారు. 'వాళ్ళింటికి వెళ్ళి వాళ్ళ అంతు చూద్దవేమిటిః మీకేం పొయ్యేకాలాలుః అతనిల్లు- అతనిష్టం- తప్పు' అని నేను నాలుగు దులిపేసు నేను. "నువ్వేం భయపడకు నాపిల్లలికి నీ పోలిక. మీ నాన్న పోలికా రాలేదు. వాళ్ళు gentlemen (జంటిల్మెన్) వెళ్ళాం అంతగా ఎప్పుడు వుండలేకపోతే అప్పుడే వచ్చేదాం—అన్నట్టు ఎందుకేనా మంచిది Instant coffee (ఇన్స్టంట్ కాఫీ) పట్టుకో నాలుగు బిస్కట్ పాకెట్లుకూడా పట్టుకోండ్రా పిల్లలూ" judgement (జడ్జిమెంటు) చెప్పేశారు మా వారు. మరి appea (అప్పీలు) లేదు

4

మొత్తానికి మళ్ళీ జగన్నాధం ఊరుకి వెళ్లాం. ఈసారి కుక్కని కూడా తీసుకెళ్ళాం. excess (ఎక్సెస్) పాలు తాగడానికి జగన్నాధమే మమ్మల్ని ...ve (రిసీవ్) చేసుకున్నాడు. మూడు నిమిషాల్లో రామారావుగారు తువ్వాలుతో చేతులూ మొహం తుడుచుకుంటూ వచ్చి కుర్చీలో కూర్చున్నారు. మనిషిలో ఎటువంటి మార్పూ లేదు. పూర్వంలాగే LIC ఎడ్వర్టైజ్‌మెంటులాగే ఉన్నారు. నా అంచనా రైటయితే అతనికి డెభ్భై ఏళ్లుండాలి కాని అప్పుడే యాభై వెళ్ళినవాడిలా ఉన్నారు. పూర్వంలాగే కుర్చీలో వెనక చేరబడకుండానే తిన్నగా మేకు దిగగొట్టినట్లే కూర్చున్నారు. మమ్మల్నిం



దరిని ఒక్కసారి కలయజూసి "ఎలా వుంది పీ ప్రాక్టీసు డాక్టర్?" అని మా వారిని ప్రశ్నించేరు "ఇతను డాక్టరు కాదు నాన్నా' అని మాత్రం జగన్నాథం చెప్పేడు

"మొదలయ్యిందీ నేనన్నది కాదనడం నా కెందుకీ గోల, అమ్మాయ్ రుక్మిణీ నాకు వడ్డించెయ్" అన్నారు.

జగన్నాథం భార్య రుక్మిణి వచ్చి ద్వారంలో అతనికి కనిపించకుండా నిలబడి అతను (రామా రావుగారు) అప్పుడే భోంచేసేరని జగన్నాథానికి సంజ్ఞలతో చెప్పింది

"మవ్వు భోంచేసేవేమో ఆలోచించు నాన్నా" అన్నాడు జగన్నాథం

"ఆఖరికి ఈ స్థితికి దిగజారుతావను కోలేదు సాయంత్రంలోగా పెద్దలకి బురు పెట్టి, వంపకాలై పోదాం నాకు వండే ఓపిక దానికింకా ఉందిలే" అంటూ చటుక్కున లేచివెళ్ళి ముందు వాకిట్లో ఒక చెట్టుకు పాళెం (పళ్లెం) మళ్ళీ తవ్వడం ప్రారంభించేరు


జగన్నాథంవేపు తెల్లబోయి చూసేం మేమంతా

'దగ్గర దగ్గర మూడేళ్ళయింది ఇదే ధోరణి మీకు రాయటం మానెయ్యాలనే మానేశాను ' అన్నాడు జగన్నాథం

సుదినం

—వై. మురళీధర్

కాలచక్రభ్రమణంలో
కదలుతున్న జీవిత రథంలో
అచ్చటగా ముచ్చటగా
ఆమర్చుకొన్న అవినీతి
అన్యాయపు దురంతాలలో
స్వేచ్ఛా స్వార సామ్రాజ్యంలో
కుతంత్రాల కుట్రల
కంచుకోట భద్రతలో
రుధిర ధారల మధురంగా
బారులో బీరుగ గ్రోలే యుగంలో
ఎడికెడంత గుండెలో
పటుత్వం కోల్పోయిన
నవచైతన్య సమాజ నిర్మాణంలో
సోషలిజం ముసుగులో
వెఱ్ఱితలలు వేసే వెకిలి చేష్టలలో
నవనాగరికతోన్మాదిలో
నాలుగ్గోడల నడిమిలో
మనుగడ నిడ్చే మానవత
మర్మంలేక మసలేదెప్పుడు?
త్వ ర లో! అతి త్వరలో!
మనసుతోటి మంచి పెరిగినప్పుడు
మంచితోటి మమత పెంచినప్పుడు
మమతతోటి మర్మం త్రుంచినప్పుడు
ఆనాటి మానవత
అపురూపం అద్వితీయం! అసమానం!!!
నాడే నా కోరిక చిగురులు తొడిగే రోజు
అదే నే కోరు సుమధుర సుదినం



"నేనివాళ ఆలస్యంగా వస్తాను యింటికి." టైనాట్ వేసుకుంటూ అన్నాడు మహేష్.

అద్దంలో కన్పిస్తున్న అతని ప్రతిబింబం వైపు చూస్తు చిరునవ్వు నవ్వింది మాలిని.

"వెరీగుడ్. రజీ ఫోన్ చేసి యివాళ ఫస్ట్‌షోకి వెళ్దాం. రెడీగా వుండమన్నది. ఏం చేద్దామా అనుకుంటున్నాను. ఎలాగు మీరు ఆలస్యంగా వస్తానన్నారు.... నేను, రజి పిక్చర్‌కి వెళతాం."

వెనుతిరిగి భార్య కళ్ళల్లోకి చూశాడు మహేష్.

నిర్మలంగా నవ్వుతున్నాయి, ఆ కళ్లు.

ఏదో అనబోయి ఆగిపోయాడు ... "ఓ. కె దెన్. నేను వెళ్తున్నాను." అన్నాడు కూలింగ్ గ్లాసెస్ తీసుకుంటూ.

"థాంక్యూ వెరీమచ్ డార్లింగ్." నవ్వుతూ అతన్ని పెనవేసుకుంది మాలిని.

సున్నితంగా ఆమె పెదాలు తాకి వెళ్ళిపోయాడు మహేష్

అతను కనుమరుగు అవగానే ఆమె మొహం సీరియస్‌గా మారిపోయింది.

టెలిఫోన్ వైపు కదిలాయి ఆమె పాదాలు.

రెండు మూడు రింగ్స్ కాగానే అవ తల నుండి రెస్పాన్స్ వచ్చింది.

తను సాయంత్రం వాళ్ళ యింటికి వస్తున్నట్లు, పిక్చర్‌కి రెడీగా వుండమని చెప్పింది.

మరు మాట లేకుండ ఓ. కె అంది రజనీ.

పిక్చర్‌లో కూర్చున్న మాలిని మనస్సు మహేష్ చుట్టే తిరుగుతోంది. "వారానికి నాలుగురోజులు నేనివాళ ఆలస్యంగా వస్తాను యింటికి అని చెప్పడం పరి పాటయిపోయింది. కారణం మాత్రం చెప్పరు. ఆయనలా అన్నప్పుడల్లా తను వెంటనే ఎక్కడికో వెళ్ళాలని అను కున్నట్లు సంతోషంగా చూస్తూ ఇక్కడికి వెళాం అనుకున్నాను అని చెప్పడం ఆయన అదోలా చూసి ఓ. కె అనడం కూడా పరిపాటు అయిపోయింది."

"ఏయ్....మాట" చేతిమీద గట్టిగా గిల్లింది రజని.

ఉలిక్కిపడుతూ ఈ లోకానికి వచ్చే సరికి హాలంతా నవ్వులతో దద్దరిల్లుతోంది.

స్క్రీన్ మీద కమెడియన్ పెట్టిన మొహం, ఎక్స్‌ప్రెషన్స్ చూసి ఏదో జోక్ దొర్లిందనుకుని మనస్సుని పిక్చర్ మీద లగ్నం చెయ్యడానికి ప్రయత్నిం చింది, మాలిని.

మాలినిని ఇంటి దగ్గర దింపుతూ...

"నువ్వేదో పరధ్యానంగవున్నావు ఇవాళ. ఏమిటి సంగతి?" అని అడిగింది రజని.

"ఏం లేదు రజీ, కాస్త తలనొప్పిగా వుంటేను ...వుంటాను మరి బై ..." అంది చెయ్యి వూపుతూ.

తిరిగి చెయ్యివూపింది రిక్షా కదిలింది.

తొమ్మిదిన్నర ప్రాంతాల్లో యింటికి వచ్చాడు మహేష్.

కిహోల్లోకి కీ దూస్తుంటే మహేష్ కోసారి మాలిని గురించి జ్ఞాపకం వచ్చింది.

"తను ఆలస్యంగా వస్తానని చెప్ప నప్పుడు రావి ప్రోగ్రామ్స్ తను ఆల స్యంగా వస్తానని చెప్పగానే వస్తాయి? కావాలని చేస్తోందా? ఎందుకు? ఎందుకు?" ఆలోచిస్తూ సోఫాలో వాలిపోయాడు మహేష్.

"మాలిని ఎలాగైనా విందుకుంద. ఆమె గురించే తక్కువగా అంచనావేస్తే అది నిజంగా పొరపాటే ...ఆమె ఎదురు తిరిగి చురక వేసే తను నిజంగా బల హీనుడు. చెస్‌లో తననే అతినేర్పుగా ఓడించే మాలిని ఎత్తులు వెయ్యడంలో అందెవేసిన చెయ్యి."

"ఎంత సేపయింది వచ్చి?"

ఆశ్చర్యంగా విన్పించాయి మాటలు.

కళ్ళు తెరవగానే సోఫా దగ్గరగా, తన మీదగా వంగిన మాలిని కన్పించింది.

"ఒక పదినిముషాలైంది. ఎలా వుంది పిక్చర్?" సోఫాలోంచి లేస్తూ అడిగాడు.

"ఓ... చాలా బాగుంది....మీరు, నేను కల్పి మళ్ళీ వెళ్దాం అండి...చాలా రష్‌గా వుంది....టికెట్స్ కోసం ఏం తన్ను కుంటున్నారని జనం....అరుపులు, గందరగోళం, తోసుకోడాలు, పాపం పోలీసులు అదుపులో పెట్టలేక సతమత మౌతున్నారు. జనాన్ని తోసుకుంటూ వచ్చేసరికి అరగంట పట్టింది ఈ హడావుడిలో పడి బైటకి వచ్చేసరికి సినిమా చూసినసంతోష మంతా మంచులా కరిగిపోయింది మనం

ప్రొద్దున తొమ్మిదిన్నరయింది.

మహేష్‌కి కైకట్టూ "రాత్రంతా ఏమిటండి ఒకటే కలవరింతలు, రాణి, రాణి, "అని...." అంది అతని మొహంలోకి చూస్తూ.

"రాణీ అనా?" ఆశ్చర్యంగా చూస్తూ అడిగాడు.

"ఆఁ....బహుశా ఏ రేస్ లో నో పాల్గొని కలవరించారనుకుంటే ఊళ్లో ఏ రేసులు జరగడం లేదు. అప్పుడను కున్నాను కలలో కాని హార్స్‌రేసులో

ఆలస్యంగా యింటికొచ్చే ప్రతి వ్యక్తికి ఏదో ఒక కథ వుండి తీరుతుంది,

నిజం బయటపడిననాడే కథా నాయకుడు కళ్లు తెరుస్తాడు. ఆలస్యం అనే మాటకు యిక జన్మలో తావుండదు.

యిద్దరం వెళ్తే ఈ హడావుడేం వుంది హాయిగా కారులో బైట పడచ్చు." గుక్క తిప్పుకోకుండా చెప్పింది మాలిని అతని కోటు గుండీలు విప్పి, కోటు విప్పుతూ,

"ఐ. సి." లేతగా నవ్వాడు మహేష్. "చూద్దాం," అన్నాడు,

"చూద్దాం కాదు, వెళ్ళాల్సిందేగారంగా మారం చేసింది. "ఒ కే," అన్నాడు తప్పించుకోడానికి,

*   *   *

పాల్గొని మీ గుర్రాన్ని ఉత్సాహ పరుస్తూ రాణీ అని పిల్చారేమో అని... నిజమేనా? కలగన్నారా హార్స్‌రేస్‌ల గురించి...." తన ఊహ, నిజమా కాదా అన్న చిత్తంతో, ఏదో కనిపెట్టిన వుత్సాహంతో మెరుస్తున్నాయి కళ్ళు.

ఏం చెప్పాలో క్షణం అర్థం కాలేదు. మహేష్‌కి,

సాయంత్రం ఆరునుండి, తొమ్మిదింటివరకు గడిపిన రాజి గుర్తొచ్చింది. రాజి, రాజి అని కలవరిస్తే తను పొర

పాటునో, నిద్రమత్తులోనో రాణి విని వుంటుంది.

"నేనడిగిన విషయం చెప్పకుండా ఏమిటా చూడ్డం?"

"అఁ అఁ" ఏం కల అనుకున్నావు మారు, రాణి అని గుర్రం మీద అడావు ఛలేగా గెల్చిందిలే రాణి.... పెద్దగా అరిచే శానా? పాపం. నీ నిద్ర పాడయిందా?" భుజాలచుట్టూ చేతులేశాడు మహేష్

"నిద్దేం పాడవలేదులెండి మంచి పీక్శకవి లెగుస్తె మీ కలవరింతలు చెవిన పడ్డాయి లేపుదామనుకున్నా కాని పాపం మంచి మూడ్‌లో వుంటారు చెడ గొట్టం ఎందుకని వూరుకున్నాను. అరే.... మాటల్లో పడి టైం చూసుకోడం లేదు. నైన్ ఫార్టీ అయింది. ఇంక శ్రీవారు బయలుదేరచ్చు కొలువుకి. చిరునవ్వుతో అంది విడిపించుకుంటూ.

"అరే బాప్... ఒకే డార్లింగ్ బై." అంటూ హడావుడిగా వెళ్ళిపోయాడు కోటు అందుకుని

కారు వెళ్ళిన శబ్దం వినిపించింది బెడ్ రూంలోకి.

"అయితే నిజంగా ఆయనకి రాణి అనే అమ్మాయితో పరిచయం వుండన్నమాట. ట్రాప్‌లో పడ్డారు. తన ట్రయల్ ఫలించింది. యింకెందరున్నారో ఈ కృష్ణ లీలనికి...." కట్టూర్చింది మాలిని.

"పాపం మంచి మూడ్‌లో వుంటారు చెడగొట్టటం ఎందుకని?"

పైర్ తిరగేస్తున్న మహేష్ చెవుల్లో గింగురు మన్నాయి.

ఆమాటలో కనపడని వ్యంగం వుంది. మరో ఆడదైతే ఎంత గొడవ చేసేది అలా కలవరించినందుకు .... యిందులో ఏదో వుంది. తనకి పెద్దగా గుఱ్ఱపు పందే లకి వెళ్ళే అలవాటుకూడాలేదే. అలాంటప్పుడు తను వాటిని గురించి కలవరించావని అనుకోవడంలో.... అర్థం లేదు. తననేదో ట్రాప్‌చేసింది ఏమైవుంటుంది. అని ఎంత ఆలోచించినా అంతు పట్టలేదు. ఆలోచించి తలనొప్పికూడ వచ్చింది.

"హలో.... అంటూ వయ్యారంగా వచ్చింది స్టెనో మంజీరా. అసలే ఆలోచనలతో కొట్టుకుంటున్న మహేష్‌కి ఆ చనువు, ఆ పిలుపు వయ్యారం ఒళ్ళు మండించాయి. "నువ్విచ్చినకొమ్ములేగా." జ్ఞాపకంచేసింది మనస్సు మరింత మండిపోయాడు. చేసేదిలేక "హలో" అన్నాడు. అలా వున్నారేం? ...సాయంత్రం నన్ను షాపింగ్‌కి తీసుకెళ్ళాలి" గారంగా కోడు మీద కూర్చుని అంది మంజీరా.

"దేనికి?" తలెత్తి సైగా అసర్చు కున్న హేస్టైల్ చూసాడు. నిన్న చెప్పాను. అప్పుడే మర్చిపోయారు. లంగీ కొనుక్కోవాలని వుంది. కాస్త సెలక్



చేసిపెట్టారని నమ్మంటున్నాను... మూతి సున్నాలా చుట్టింది.

సెలెక్ట్ చెయ్యడానికికాదు. అరె డబ్బు తక్కువైందే అని పర్సుతీసి ఆశ్చర్య పోతుంటె. యిక తప్పించుకునే మార్గం లేక తనజేబులు ఖాళీచేసుకోక తప్పదు. క్రిందటిసారి అలాగేకదూ రెండొందలు వదిలిస్తే. యింకెప్పుడూ యిలా పోటీపడ కూడదని లెంపలేసుకుంది.... జ్ఞాపకం చేసుకున్నాడు మహేష్.

"ఐయేమ్ సారి... యివాళ సాయం త్రం వాక్కొద్దిగఅర్జెంట్‌వర్క్ వుంది... ఈసారికి నువ్వు కొనుక్కుందు'' అన్నాడు మీకీమధ్య నామీద నిర్లక్ష్యం ఎక్కువైంది అంత పనికి రాకుండా పోతున్నానా?'' రోషంతొణికిసలాడింది మంజీరా కళ్ళల్లో.

''ఛ... ఛ.... అదేంమాటలు. నిజం నన్ను నమ్మలేవా?''

అతికష్టంమీద కమ్మింపచూపినా ఆమె నమ్మలేదు. వారం రోజులనుండి లుంగీ కోసం ఎన్ని కలలుకంది. ఎన్నిప్లాన్స్ వేసుకుంది తల్చుకుంటుంటె ఏడ్పు వచ్చి నంత పనయింది తన వూహలన్ని ముక్క లవడంతో మహేష్‌మీద పీకలమొయ్యి కోపం వచ్చింది.

పెద్దగా శబ్దం చేస్తూ కుర్చీ లాక్కుని టైప్ రైటర్ ముందు కూర్చుంది. తన కోపాన్నంతా ఆ మిషన్‌మీదచూపిస్తూ టైప్ మొదలుపెట్టింది. అయన మౌనంగా ఫైల్‌ని తిరగేస్తు వుండిపోయాడు మహేష్ నోటిస్ చెయ్యనట్లు. మరింత ఆజ్యం పోసినట్ల యింది మంజీరా కోపానికి. ఏం చెయ్యా డానికి వీల్లేక అలాగే టైప్ చెయ్యసాగింది.

సాయంత్రం యింటికెళ్ళేసరికి అయిదు న్నరయింది. డ్రాయింగ్ రూంలోనే ఎదుర యింది మాలిని "హలో గుడ్ ఈవ్‌వింగ్" అంది చిరునవ్వుతో. "గుడ్ ఈవ్‌వింగ్'' అలసటగా సోఫాలో కూలబడ్డాడు.మహేష్ ''చాలా అలసిపోయారు....కాస్త డైనింగ్ టేబుల్ వరకు రాగల్గితే వేడి వేడి పకోడి తాజాగా వేయించిన జీడిపప్పు తినచ్చు.... వస్తారా డార్లింగ్...." "నోరూరించె ఐటమ్స్ చెప్పి వస్తారా అని అడగడం ఏమిటిమాలు. వింటెనే నోరు వూరుతోంటె తింటె....''

పోని నోరు వూరించుకుంటె ఏం లాభం? తిని కడుపు చల్లార్చుకోండి." చెయ్యి అందించింది.

వేడి వేడి పకోడితిని. టీ తీసుకున్న తర్వాత సరిగ్గా పక్కమీద పడుకుని ఒక్కొక్క జీడిపలుకు తింటుంటె లోపలి కెళ్ళిన మాలిని తిరిగొచ్చింది.

ఆమెను దగ్గరగా తీసుకొని ''ప్రొద్దున పదినుండి సాయంత్రంవరకు నేనుఫైళ్ళతో కొట్టుకుంటు వుంటాను నువ్వేమో తిరిగ్గా యింట్లో కూర్చుని ఆ నవల్స్ ఈనవల్స్ చదువుకుంటావు రోజంతా ఎంటర్‌టైన్ మెంట్‌గానె వుంటుంది నీకు...!''



నేను చిన్నప్పుడోమారు జోస్యం చెప్పించుకుంటే 'గొప్ప పోలీసధికారి వవుతావ్-' అని చెప్పేడు-

"అది ఆడవాళ్ళ అదృష్టంలెండి. అది ఈర్ష్యపడితేపోయేదికాదు." నవ్వించిమాలిని 'ఈరోజుల్లో అందరాడవాళ్ళు యింట్లో కూర్చోడంలేదు వీలాగ....పాపం ఎంత మంది ఆడపిల్లలు ఎండనక వాననక. బస్సుకి క్యూలో నిలబడి. తలనొప్పివున్నా. ఒళ్ళునొప్పులున్నా డ్యూటికి వస్తున్నారు. ఆఫీసర్ తల వాచేలా చివాట్లుపెట్టినా జవాబు చెప్పకుండ నిలబెట్టారు. కాని వీలాంటివాళ్ళు కట్టుకున్నవాడు పన్నెత్తి మాటనగానె ఎక్కడలేని రోషం. కోపం. మూతి బిడాయింపులు. అలకపాన్పులూ బతిమాలుకోడాలు" ఒకచెంబుర్మ చెప్పు.. పడరాని పాట్లన్ని పడేలా చేస్తారు....

కళ్ళు వెడల్పు చేసుకుని. బుగ్గలు సొట్టలుపడేలా ఒత్తుకుంటూ "అయ్యహో! ఏమి ఈ అకారణ దయాసముద్రము తరుణులపై....ప్రమదలపై ఈ కరుణా సృష్టికి ఏమి కారణమోకదా....సెలవిత్తురా అగ్రజా!" అని అడుగుతుంటె పక పక నవ్వి... కాదా! రోజు ఆఫీసుల్లో చూడడం లేదూ!"

"అదా సంగతి! అంత దయపడేవారు సేదతీర్చలేకపోయారు!"

ఆమె ఏభావంతోఅన్నా అది మహేష్‌కి వ్యంగ్యంగాను, హేళనగాను విన్పించింది.

"వాళ్ళకి సేదతీరుస్తుంటె నాగతేం కావాలి! యింతకీ యివాళ రోజంతా రాణీ గారి కార్యక్రమమేమిటో!"

''ఏమిలేదు. రజి ఏదో నవల యిస్తే చదువుకుంటున్నాను. నవలమాత్రం చాలా బాగుంది''

''ఏమిటో....''

''వెరిసింపుల్. ఒక అమ్మాయికి ఒక అబ్బాయికి పెళ్ళి అవుతుంది. పెళ్ళయ్యాక అబ్బాయిసంగతి అమ్మాయికి తెలుస్తుంది''

''ఏమని?'' కుతూహలంగా అడిగాడు.

''ఏముంది. అబ్బాయిగార్లో శ్రీకృష్ణుడి అంశ వుందని....'' ఫక్కున నవ్వింది మాలిని అతను మాత్రం నవ్వలేదు.

''ఊహుఁ....అప్పుడేం జరిగింది?''

అమ్మాయి అంటె హీరోయిన్ చాలా తెలివైనది అతని జేబుల్లో మల్లెల దండలు చూసిన సెంటు పూసుకుని, మల్లెపూల లాంటి బట్టలేసుకుని హుషారుగ బయట కెళ్ళిన మనిషి యింటికి....అదేలెండి అర్థరాత్రి వచ్చేసరికి చిత్తుగా నలిగిపోయి వుండెవాడు మనిషి. బట్టలమూట రాత్రి అడ్డమైన ఆడవాళ్ళపేర్లు కలవరించేవాడు మహానుభావుడు. అయినా హీరోయిన్ పట్టించుకునేది కాదట...." అదేం? మొగుడంటె యిష్టంలేదా? నవ్వాడు మహేష్. యిష్టంలేకేం బోలెడుంది. యిష్టంవేరు. వాళ్ళ గుణగణాలుమీద అభిప్రాయం వేరు. వాడెంత దుర్మార్గుడయినా మొగుడయ్యాక ప్రేమలేకపోయినా బాధ, జాలి స్త్రీకి తప్పవు.

"అయితే హీరోయిన్‌కి హీరో మీద జాలి, బాధ వుందా?''

"అవి వుంచుకుని చేతులు ముడ్చుకుని కూర్చోలేదు లెండి పూర్వకాల పతివ్రత లాగ....''

'పతివ్రతలంటే అంత హేళన తగదు మాలు. మీ కన్నా ఎక్కువే వుద్ధరించారు వాళ్ళు. యింతకీ ఆ నవీన పతివ్రత ఏం చేసిందో.'' హేళన తొణికిన లాడింది అతనికి కళ్ళల్లో. ఉడుక్కోకుండా నవ్వేంది మాలు.

''ఆ ప్రాసెస్ అంతా ఎవరు చెప్తారు యిప్పుడు. మీకు వీలైనప్పుడు చెప్పండి. పుస్తకం యిస్తాను. విశదంగా చదువుకోవచ్చు. పెళ్ళి చూపులకి వచ్చినప్పుడు పని చెయ్యని కళ్లు బుర్ర పెళ్ళి అయిన మరునటిరోజు నుంచి ఎలా పని చేస్తాయో తల్చుకుంటే చాలా ఆశ్చర్యం వేస్తుంది. యింత ఆలోచనా రాహిత్యం, బుద్ధి వికసతలేని మనిషిని కట్టుకున్నానా అని మొదట్లో చాలా బాధపడింది. అంత నీతి, జాతిలేని వాడితో కాపురం చెయ్యాలంటేనే ఒంటికి కారం పూసుకున్నట్లు ఫీలయ్యేది. ఆ మనిషికి తన భార్యని చెప్పుకోడం కన్నా తల కొట్టేసుకోడం వుత్తమంగా అన్పించేదట.''

''ఇంతకీ ఏ విధంగా అతన్ని జయించిందో చెప్పనే లేదు.'' అసహనాన్ని అణుస్తూ మధ్యలోనే అడుకున్నాడు మహేష్.

"ఏం చేసిందో తెలుసా ... అరే ... మర్చే పోయాను సుమా! స్టౌ మీద పాలు పెట్టి వచ్చాను. ఈ పాటికి సగం పాలు పోయే వుంటాయి...." అంటూ ఒక్కుదుటన వంటిట్లోకి పరిగెత్తింది మాలిని.

నిర్వచించలేని ఉద్వేగంగా, కుతూహలంగా వుంది మహేష్‌కి.

అతని ఆరాటానికి తగినట్లు మాలిని అరగంటకి కాని తిరిగిరా లేదు.

మరో రెండు నిముషాలు అయితే మంచం మీద నుంచి లేచి పోయేవాడే.

కాని అభిమానం అడ్డు వచ్చింది.

నిదానంగా కూని రాగాలు తీస్తూ వచ్చింది మాలిని. "మీ కోసం ఎవరో వచ్చారు."

అతని ప్రాణానికి. ఆ సమయానికి అది చావు కబురులాగే విన్పించింది.

విసుగ్గా లేచి వెళ్ళాడు.

ఆ వచ్చిన మహానుభావుడు జీడి బంక లాగే రాత్రి ఎనిమిదిన్నర వరకు వదల్లేదు

రాత్రి భోజనాలు చేస్తుంటే మళ్ళీ జ్ఞాపకం వచ్చింది.

"అన్నట్లు ఆ నవల పూర్తి చెయ్యనే లేదు....ఏమయింది చివరికి?" కుతూహలం అణిచి పెట్టుకున్నా దాన్ని గ్రహించిన మాలినికి నవ్వొచ్చింది.

కింద పెదవిని నొక్కి పెట్టి 'మీకంతగా ఆ నవల గురించి జ్ఞాపకం వుందంటే నిజంగా అది గొప్ప నవలే. అలాంటివాన్ని నోటితో చెప్తే ఏం బాగుంటుంది ప్రఖ్యాత రచయిత్రి కాబట్టి సంఘటనలను కళ్ళకు కట్టినట్లే కాకుండా ఎంతో సహజంగా, హృదయ రంజకంగా చిత్రించింది నాకేం వస్తుంది అలా చెప్పడం....చదువుకుందురు.'' అంది

యింక అడిగిన లాభం లేదని తెల్సి మహేష్‌కి పుస్తకం అడగడానికి మనస్కరించక వూరుకుండి పోయాడు.

ఇంటి శుభ్రం మీద. వస్తువులను వాటి స్థానాల్లో వుంచడం చిన్నప్పట్నుంచి శ్రద్ధ ఎక్కువ. మాలతికి. అందుకనే బి.యస్సీ

ఒక సినిమా థియేటర్ కాస్త పాడయినందున. ప్రదర్శన రద్దు చేశారు. ఈ విషయాన్ని హాలు ఆర్టిస్టు హాలు బయట పోస్టరు కాగితంపై 'ప్రకటన'గా వ్రాస్తున్నాడు. ఒక ముసలాయన అయన్ను సమీపించి. "ఈ హాలులో ఏం జరుగుతుందండీ!" అని ప్రశ్నించాడు.

"మరమ్మత్తు" అన్నాడు ఆర్టిస్టు పరధ్యానంగా.

"ఇంతకీ తెలుగా. హిందీయా?" అని ప్రశ్నించాడు ముసలాయన!

లో హోమ్‌సైన్స్ తీసుకోమని స్నేహితులు హేళన చేశారు. ఉక్రుకున్న మాలిని "రేపు మీకు పెళ్ళిళ్లు కాక పోతాయా. చీపుళ్ళు, గుడ్డలు పట్టుకుని యింటిని శుభ్రంగా వుంచడానికి బయలు దేరక పోతారా? అప్పుడివేం కబుర్లు గుర్తుండవు....గుర్తున్నా బాధ్యత తెలి యని వయస్సులో వున్నప్పటి కబుర్లు పట్టించుకుంటే ఎలా అని సర్ది పుచ్చుకోక మానరు...." అంటూ వాళ్ళని ఓడించి బి. యస్సీలో బయలాజికల్ గ్రూప్ తీసు కుంది.

షెల్ఫ్‌ని శుభ్రపరుస్తున్న మాలినికి ఆ రోజులు గుర్తొచ్చాయి.

"ఎంత హాయైన రోజులు. చీకు. చింతా, బాధ్యతలు. బరువులు లేని స్వేచ్ఛ బతుకు. పొద్దున ఎనిమిది గంటలకి లేచినా తీరుబడిగా కాలేజీకి చేరుకుని. సరదాగా తోటి పిల్లలతో చదువు. ఆటలతోగడిపి ఇంటికి అలిసిపోయి రాగానే వేడివేడికాఫీ టిఫిన్లు" కాసేపు సరదాగా కబుర్లు, భోజనం తర్వాత నిద్ర వచ్చేవరకు చదువు కోడం, రికార్డ్స్ వెయ్యడం....ఈ లెక్చ రర్ యిలా అనేది. ఆవిడలా అందేమిటి అని చర్చించుకోడం....ప్చ్... ప్చ్.... గమ్మత్తైన లైఫ్....ఆ జీవితం అంతే. ఆటలు. సినిమాలు. షికార్లు. శ్రద్ధగా చదువుకోడంతోటి గడిచి పోతుంది.... ఇప్పుడో...."

"అమ్మగారూ....ఫోన్ వచ్చిందండి."

వులిక్కిపడి ఫోన్ దగ్గరకి వచ్చింది. ఫలాన ఫైల్ షెల్ఫ్‌లో వుంది, ప్యూన్ని పంపుతున్నాను, పంపమని ఫోన్ చేశాడు మహేష్. మరో పదిహేను నిముషాల్లో ప్యూన్ ప్రత్యక్షమయ్యాడు. ఫైల్ తీసి షెల్ఫ్ అంతా దుమ్ముగా వుండడం చూసి శుభ్రం చేస్తుంటే ఎన్నో కాగితాలు,పుస్త కాలు కన్పించాయి. ఎప్పుడు చూడనివి.

"ఇదేగా మొదటిసారి దులపడం కాపు రానికి వచ్చాక...." అని జ్ఞాపకం చేసు కుంది మాలిని.

ఎందుకంటే ఆ షెల్ఫ్ ఛాయలకి మాలినికి వెళ్ళద్దని చెప్పాడు. అన్ని పుస్త కాలు. కాగితాలు గుర్తుగా పెట్టుకున్నాను. నువ్వు కలిపేస్తావు....అంటూ హెచ్చ రించాడు.

తీసిన చోటే తిరిగి పెట్టేస్తూ షెల్ఫ్ శుభ్రం చెయ్యసాగింది.

చివరగా వున్న పుస్తకాన్ని బయటికి తీసి దులుపుతుంటే ఎవో కవర్లు, కాగి తాలు పడ్డాయి. రంగు రంగులుగా వున్నాయి.

ఏమిటబ్బా అని తీసి చూస్తే ఏముంది.

లవ్ లెటర్స్.

"బాప్‌రే....లవ్ లెటర్స్....చాలా వున్నాయే....వీళ్ళంతే పెళ్ళి కాక ముందు గర్ల్ ఫ్రెండ్సా....శ్రీవారు వీళ్ళందరికి

హీరోవా! చాలా మందికి హీరోన్న మాట...."

తిరిగి అన్నిటినీ జాగ్రత్తగా పెట్టి షెల్ఫ్ మూసేసింది.

"అబ్బా-ఏం దుమ్మండి మీ షెల్ఫ్‌లో ఒకసారి తుమ్ములు తలుపు తెరవగానే.... మీ పుస్తకాల్ని ఎవరు తియ్యకుండా శ్రీరామరక్ష ఆ దుమ్ము...." రాత్రి పడు కున్నప్పుడు అంది మాలిని.'

'అంటే?"

"అంటే ఏముంది ఆ దుమ్ము చూసి హడలు పుట్టి దాని ఛాయలకి కూడా రారు...."

"నిన్నెవరు పెళ్ళమన్నారు! అక్కర్లేని పన్ని నెత్తిన వేసుకుంటావు.... అయినా."

"అబ్బబ్బ.... వెళ్ళద్దని చెప్పారు లెండి.... అంత దుమ్ముగా వుంటే వూర్కో బుద్ధి కాలేదు."

అతనికి ఛటుక్కున లెటర్స్ సంగతి జాపకం వచ్చింది. అనుమానంగా మాలిని వైపు చూశాడు అవిగాని చూసిందేమో నని.

కాని ఆమె మొహం ప్రశాంతంగా వుంది. కళ్ళు ఎప్పటిలా మెరుస్తున్నాయి.

ఎలా అడుగుతాడు?

శ్రీ బాలాజీ వైద్యశాల

డా॥ పి. కుమారస్వామి దేవర

ట్రావెలర్స్ బంగళారోడ్. ఫోన్: 5 5 1. తెనాలి (ఎ. పి)

బ్రాంచి: 9-D. శివాజీ స్ట్రీట్. మద్రాసు-17

దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యము



హస్తప్రయోగం. అంగము చిన్నదగుట. సంభోగకాలమందు అకస్మాత్తుగా కృశించుట. శుక్ల నష్టము. నపుంసకత్వము. (ఒక డోస్‌తో ఎన్నడూ కనివిని ఎరుగనంత వీర్యస్తంభనకలిగిహాయినిచ్చును అనంతృప్తిచెందు స్త్రీ. పురుషులు వాడతగినది. (స్వస్థులు) ఉబ్బసము. (దమ్ము) బోదకాళ్ళు. కుష్ఠు. బొల్లి చర్మవ్యాధులు కడుపులో నొప్పి. చెవుడు. పోస్టుద్వారా గ్యారంటీ చికిత్స చేయబడును.

చూసి కూడా అలా ప్రవర్తిస్తోందా మాలిని? అన్న సందేహం వచ్చింది.

నటిస్తోంది....ఆవిశ్చయం క్షణ క్షణా నికి పెరుగుతోంది.

'ఏమిటలా చూస్తున్నారు...' గోముగా చూస్తోంది మాలిని.

చూసిందేమో ...చూసిందేమో....యిదే అనుమానం గిర్రున తిరుగుతోంది

"ఏం లేదు" కూడ తీసుకుంటూ అన్నాడు.

"తలనొప్పిగా వుందా?" మృదువుగా నుదుటిమీద చెయ్యి వేసింది.

"లేదు...."

"చిరాగ్గా వుందా?" అనుమానంగా వుంది గొంతు

"ఉహుం...."

"పోనీ...ఎక్కడైన మనస్సు మళ్ళిందా?"

అప్పుడే కళ్ళుమూసుకున్న మహేష్ చటుక్కున కళ్ళుతెర్చాడు. పరిహసిస్తోందా? అసహనంతో, అసహాయంతో పిచ్చెక్కి నట్లయింది. లేదు. విద్రోస్తోంది... మృదుత్వాన్ని కొని తెచ్చుకుని కళ్ళు మూసుకున్నాడు. తిరిగి అతని తీరు వింతగా తోచింది. మరింకేం మాట్లాడకుండ లైటార్పి పడుకుంది మాలిని.

ఆరోజు సాయంత్రం మహేష్, మాలిని టిఫిన్లు తింటున్నారు

"యివాళ మా హిస్టరీ దగ్గర్నుంచి లెటర్ వచ్చింది...."

"హిస్టరీ ఏమిటి?" తెల్లబోతూ చూశాడు మహేష్.

ఫక్కున నవ్వి "ఐయామ్ సారి.... అలవాట్లో పొరపాటు ...మా ఫ్రెండ్ పేరు చరిత. ముద్దుగా దాన్ని యింగ్లీష్‌లో ట్రాన్స్‌లేట్ చేసి హిస్టరీ అని పిలుస్తూ వెక్కిరించేవాళ్ళం.... దానికీమధ్య మొగుడు దొరికాడు లెండి అతని గురించి పదిహేను తావుల వుత్తరం వ్రాసింది...." మహేష్ నవ్వి కొత్తలో ఆడవాళ్ళు అలవాటేగా.... నువ్వు మీవాళ్ళకి, ఫ్రెండ్స్‌కి అన్ని తావులు వ్రాసిన దానివేగా?" వెక్కిరించాడు


"పోనసుకోండి. దానిగోడు వేరు.... నిట్టూర్చింది

"ఏమిటో స్పెషాల్టి.. "

"పాపం అమ్మాయిల వెనక వాళ్ళ సౌందర్యారాధనచేస్తూ తిరుగుతాడట.... యిదేం ఖర్మ సంసారిక జీవితం మొదలు పెట్టిన మొదట్లోనే నీకలలు కల్లలయి పోయాయేం అంటుగోలపెట్టూ వ్రాసింది"

ఐయామ్ వెరీసారి టు నోట్ దట్. " ఫార్మాల్టిని మాత్రం భార్యదగ్గర కూడ మర్చిపోయాడు మహేష్.

"యిట్సాల్ రైట్....పాపం సలహా సహాయం అడుగుతోంది....ఏం యివమంటారు?" తిరిగి మహేష్‌లో ఘర్షణ....



తనని వెక్కిరిస్తోందా?.... తిరిగి గుండెలో రొద...

''నాకేంతెల్సు?...'' అన్నాడు తేలిగ్గా తీసుకుంటున్నటు.

''అలాకాదు మొగాళ్ళ విషయం మొగళ్ళకిఎక్కువ తెలుస్తుంది. కాస్తేదైనా సహాయం చేస్తే నాస్నేహితురాలు మీపేరు తల్చుకుంటుంది. ఎంతైనా ఆడపిల్ల మిమ్మల్ని తల్చుకోవడం గొప్ప చూడండి" వదిలిపెట్టలేదు మాలిని. ''యిది మరీ బాగుంది. నీ వుద్దేశం ఏమిటో చెప్పు అన్నాడు ఏంఅనాలో తెలియక.

'నన్నడుగుతే అది పట్టించుకోకుండ, అతనుచేసేపన్లనువిమర్శించకుండా వుంటె సిగ్గుపడి అతనే కొన్నిరోజులో మానేస్తా దని.''

''దేనికి సిగ్గుపడటం?'' ఆశ్చర్యంగా అడిగాడు తలెత్తి.

''తనచేసే పన్లకి భార్య, త్ర విమ్మకు నీరెత్తినట్లు వుంటె ఔమానంకాదు? తన

తం బి చిన్నది తనమీద ఆధారపడి వున్నది తనవి. తన పన్లని విమర్శించుకుని తననో మూర్ఖుడికింద జమకట్టి పట్టించుకోకుండా వుంటె అవమానంకాదు? నోటితో కాకుండ అతితెలివిగ మౌనంతో అతని పన్లని నిర్లక్షపరుస్తె ఫూల్ చేసినట్లుకాదు? యిన్నెందుకు తనకి పరాయిస్త్రీతో సంబంధం వుందని స్పష్టంగా తెలిసికూడ ఏడ్చి గగ్గోలుచేసి బెంబేలుపడిపోయి. బతిమాల్తు. తిరస్కరిస్తె తుళ్ళిపోతూ కాకుండా ఏం పట్టనట్లు నవ్వుతుంటె త్వరలో అతనే ఆశ్చర్యపోతు ఏమిటా అని ఆలోచిస్తు త్వరలోనె నిజం తెలుసుకుంటాడు ఏమంటారు?''

మాలిని మాటలు వింటున్న మహేష్ ఆలోచన జల్లులో వుక్కిరి బిక్కిరయాడు. తన కారణమె। నిజమున్నట్లు పందెం వేసుకుంటునట్లు ఏవేవో ఆలోచనలు ఒకటిని మించి ఒకటి అతని మెదడులో అతి వేగంగా పరిగెర్తున్నాయి.

''మాట్లాడరేం?'' అతని మెడచు చేతులు వేసింది.

''ఔనౌను...చాలా బాగా చెప్పావు .; యిదె రాసెయ్యి స్నేహితురాలికి...' ఎలాగో అన్నాడు మహేష్ నిలదొక్కుకుంటు.

''రాయాలి...'' అంది మూసుకుపోయిన కనురెప్పలతో ఆవలిస్తు.

మర్నాడు మహేష్ ఆఫీస్కి వెళ్ళిపోయాడు. పన్లన్ని ముగించుకుని. క్రిత రోజు సగంలో వదిలేసిన పుస్తకాన్ని చదవడానికి బెడ్ రూంలోకి వెళ్ళింది.

టేబిల్ మీద పుస్తకాన్ని చేతుల్లోకి తీసుకోబోతు ఆగింది మాలిని పత్రిక పక్కనే నల్లని అట్టమీద గోల్డెన్ లెటర్స్తో డైరీ అని మెరుస్తోంది. మాలిని కనుబొమ్మలు ముడిపడాయి.

"డైరీ ఆయన మరో ప్రాణమె. అది యెక్కడ ఎప్పుడూలేనిది యింత నిర్లక్షణంగా వదిలెయ్యడానికి కారణం ఏమిటి?''

మరో క్షణంలో ఆమె కిందపెదివిని మునిపళ్ళకిందకి లాక్కుంది.

'ప్రయత్నంగా' ఆమెచెయ్యి డైరీ మీదకి వెళ్ళింది. కళ్ళు ఉత్సాహంగా. ఏదో తెల్సుకోవాలన్న కుతుహలంతో ఆత్రంగా డైరీలోని అక్షరాల్ని హడావుడిగా తమలో కరిగించుకుంటున్నాయి. దాదాపు నలభై నిముషాల తర్వాత డైరీ మూసేసి యధాస్థానంలో పెట్టేసింది.

మంచంమీద వాలి పత్రికను తిర్చింది. కాని మనస్సు కొండమీదనుండి కిందకి వురికె ప్రవాహంలో మెదడు మరో విషయాల్ని దొర్లిస్తోంది. పుస్తకంమూసి పక్కన పడేసి కళ్ళు మూసుకుంది మెదడును సహకరిస్తు. సాయంత్రం యింటికొచ్చిన మహేష్ ఆదుర్దాగా డైరీ పెట్టినచోటువైపు చూశాడు పెట్టింది పెట్టినట్లె వుంది...

మాలిని డైరీ చూడలేదా? చూసినా నిరాసక్తిగా వదిలేసిందా? లేక చదివి యధాస్థానంలో పెట్టేసిందా?....ఆలోచిస్తూ నిలబడ్డ మహేష్ వులిక్కిపడ్డాడు.

''ఓహ్...శ్రీవారిపోజ్ చాలా బాగుంది. చేతిలో కెమెరా లేకపోయింది కాని లేకపోతే....'' అల్లరిగ వెనకనుండి ముందుకి వచ్చింది మాలిని.

అతని దృష్టి డైరీమీద వున్నట్లు గమనించింది.

''అన్నట్లు యివాళ మీరెందో ప్రాణం యిక్కడే వుండిపోయిందేమిటి మీతో తిగకుండా? ఆమె మాటలు డైరీ నుద్దేశించె అని గ్రహించాడు మహేష్. అనుమానం మరింత చిక్కనయింది.

''మర్చిపోయానుమాలు...అంటూ దాని పైపుగా నడిచి డైరీ తీసుకుని కాజువల్‌గా తిప్పి జేబులో పెట్టుకున్నాడు

వెనక్కి తిరుగుతూ "ఎందుకో జేబుల్లో చేతులు పెట్టుకుంటె డైరీ విషయం జ్ఞాపకం వచ్చింది... తర్వాత యిక్కడ పెట్టి మర్చిపోయానని జ్ఞాపకం వచ్చింది...

"పాపం, నొచ్చుకుని వుంటారు....''

''లేదు. ఎందుకంటె యింట్లో శ్రీమతి కదా తిరిగేది ...చూసినా ఫర్వాలేదనే సరి పెట్టుకున్నాను చూశావా?" ఓరగా మాలిని కళ్ళల్లోకి చూశాడు.

చూడటం ఏమిటి? డైరీ చూడకూడదనె నీతి తెల్పినా ఆడైరీ నా ప్రాణేశ్వరుడని పొత్మాల్టికి పక్కకి తన్ని నాక్కావల్సినది చూశాను..." నవ్వింది మాలిని స్వచ్ఛంగా

''ఏ సి ఏం చూశావు? నవ్వాడు మహేష్ కాని కళ్ళు ఆ తాన్ని దాచలేక పోయింది. నేను చెప్పకూడదు .... మీరు వినకూడదు...."

ఒకసారి ఫారెస్ట్ ఆఫీసర్ ఆఫీసులో ఉన్నప్పుడు జవాన్ హడావుడిగా పరుగెత్తుకుని వచ్చి ఇలా అన్నాడు.

"సార్! సార్! ఓ పులి మీ ఇంట్లోకి వెళ్ళి మీ ఆవిడ మీదకు దూకింది. త్వరగా రండి సార్ వెళ్ళదాం.''

"ఆఁ ...ఏం వెళ్ళటం లేవోయ్'' అన్నాడు ఆఫీసర్ నిర్లక్ష్యంగా.

"ఏమిటి సార్! అలా అంటారు అక్కడ ఒకరి ప్రాణం పోతూ ఉంటే?'' అన్నాడు ఇంకా తొందరగా జవాన్

''ప్రాణం పోతేపోని లేవయ్యా! వెదవ ఆ పులి చస్తే మాకేమవుతుందని!'' అన్నాడు ఆఫీసర్ నిదానంగా

—కె. ముకీదర్, హిందుపురం.

అంటు దగ్గరగా వచ్చి అతనికళ్ళల్లో కళ్లు పెట్టి ఓలిపిగా చూస్తూ "ఇవాళ శనివారం మబ్బుగా వుంది వాతావరణం ఇంట్లోనే టు మెంబర్స్ కాక్‌టైల్ పార్టీ కరేంజ్ చెయ్యమంటారా?''

అలా దగ్గరగా వున్న ఆ కళ్ళలోకి చూస్తూ ఎన్నో అడగాలని. తన అనుమానాలన్నీ తీర్చుకోవాలని మరేదో ఊహలతో అతని అంతరంగం ఎగిసెగిసి పడుతోంది.

దాన్ని అణుస్తూ "వెరీవెల్. రాణిగారుకూడ పార్టిసిపేట్ చేస్తానంటే కావల్సిందేముంది?'' అన్నాడు ఉత్సాహం కొనితెచ్చుకుంటూ.

''మీ మొగవాళ్ళు దేనికైనా తగుదురు సుమా! అలనాడు సతీ సావిత్రి మొగుణ్ణి తలమీద పెట్టుకుని వేశ్య ఇంటిదాకా మోసుకెళ్ళింది. సీతమ్మ చెయ్యని నేరానికి నిప్పులో దూకింది. పుట్టినప్పట్నించి పుట్టెడు వైభోగాన్ని అనుభవించిన ద్రౌపది మొగుళ్ళకోసం సైరంధ్రి వృత్తి చేసింది. ఈనాడు సాధారణమైన నేను నా భర్త సంతోషంకోసం తాగక పోతానా?'' ప్రశాంతమైనవాతావరణంలో వురుకు పరుగులతో ప్రవహించే నదీమ గలగలలు జ్ఞాపకం వస్తాయి ఆమె మాటలను వింటుంటే. ఎంతో విజ్ఞానంగా, హాస్యంతో జోడించి మాట్లాడుతుంటే ఆమె ముందు ఫూల్ అయిపోతాడు మహేష్.

మాలిని ఏదో బట్టలు కొనుక్కుంటానంటే ఆ రోజు సాయంత్రం యిద్దరూ వెళ్ళారు కారులో.

షాప్‌లో అడుగు పెట్టూనే వులిక్కి పడ్డాడు.

లుంగీల డిజైన్లను చూడడంతో మునిగివున్న మంజీర. అసిస్టెంట్ మానేజర్ రావ్‌తో....అతని వైపు తిరిగి ఏదో హడావుడిగా మాట్లాడేస్తోంది.

సతీ సమేతంగా లోపల ప్రత్యక్షమయిన బాస్‌ని చూసి తడపడ్డాడు. రావ్.

''గు....డ్ ఈవ్‌నింగ్ సార్....'' తడపడ్డాడు ఆ విధంగా పట్టుపడి పోయినందుకు గంభీరంగా తిరిగి విష్ చేశాడు మహేష్.

చటుక్కున తలెత్తి చూసింది మంజీర మరుక్షణంలో అప్పటిదాకా తొక్కిసలాడ్తున్న వుత్సాహం. సంతోషం అవిరయి పోయాయి.

విష్ చెయ్యక తప్పలేదు....ప్రైవేట్ ఫరమ్. ఏం చేసినా అడిగేందుకు లేదు. ఈ కక్షతో అతను వూస్టుచేసినా దిక్కులేదు....బాధపడి పోయింది మంజీర ఆ విధంగా అతని కళ్ళపడ్డందుకు.

భర్తలో మార్పుని క్షణాల్లో కని పెట్టిన మాలిని ఏదో వుందని మాత్రం ఊహించింది.

మర్నాడు ఆఫీస్‌లో మంజీరా అతన్ని కదిలించడానికి చాలా విధాల ప్రయత్నాలు

చేసింది. అతని మొహంలో గాంభీర్యం మంజీరను ముందడుగు వెయ్యనివ్వలేదు ఆమె అసలు విషయం బయట పడ్డాక ఆమెను కల్పుకోడం కూడా అసహ్యమనిపించింది. అతను తనతో చనువుగా వుండకపోయినా తన వుద్యోగం పోగూడదని దేవుణ్ణి కోరుకుంది.

అవసరాలకోం, డబ్బుకోసం ప్రేమించే వాళ్ళల్లో నీతి ఆశించడం తన మూర్ఖత్వమే అని మంజీరను ప్రశ్నించడం, పంజాయిషీలు అడగటం మానేసాడు.

ఆ రోజు మధ్యాహ్నం అతని ముఖ్య స్నేహితుడి దగ్గర్నుంచి వుత్తరం వచ్చింది.

"డియర్ మహేష్ ...

కులాసా అని తలుస్తాను.

జరగరాని అన్యాయం జరిగింది. ఇన్ని రోజులు ఊపిరికి ఊపిరి, ప్రాణంలో ప్రాణంలా వుండే రాణీ నన్ను మోసం చేసింది. యిన్ని రోజుల వరకు నీలాంటి వాడు ఈ పద్నాల్గు లోకాల్లో లేడని మురిసిన ఆ కళ్ళకి ఈ వాడూ దేనికి పనికిరాని వెధవగా కనిపిస్తున్నాను. ఇన్ని రోజులు నా కళ్ళకి కప్పి మిగతా రాస్కెల్స్‌తో తిరుగుతోందని అనుకోలేదు. మొన్న టాంక్ బండ్‌లో పట్టుపడింది అవన్ని ఎందుకు. నువ్వు అదృష్టవంతుడివి ఆడపిల్లలను మరిగిన నువ్వు పెళ్ళి చేసుకున్నావు మాలినిగార్ని చేసుకుని మరింత అదృష్టవంతుడి వయ్యావు. రూపము చదువు ముఖ్యంగా తెలివితేటలు వున్న ఆవిణ్ణి చేసుకోడం నిజంగా నీ అదృష్టమే. ఆవిడ తెలివి తేటలు నీకెలా తెల్సనే అనుమానం కల్గచ్చు మంచి చెడుదాగే విషయాలుకాదు. విన్నాను. కొందరి ద్వారా. కాని నువ్వు విప్పుతో చెలగాట మాడ్తున్నావు పెళ్ళయినా పాత బుద్ధులు పోకపోతే ఎలా? మాలినిగారు నువ్విలా ఇంకా తిరుగుళ్ళ గాడివనే విషయాన్ని తెల్సుకుంటే ఏం బాగుంటుంది?"

రత్నం కన్నా మిన్న అయిన మాలిని

చందాదారులకు మనవి

'జ్యోతి' సంవత్సర చందా కోరే వారు పన్నెండు రూపాయలు. దీపావళి ప్రత్యేక సంచికతో సహా అయితే పదహారు రూపాయలు. దీపావళి సంచిక రిజిష్టర్డ్ పోస్టులో పంపే పక్షంలో అయితే పదహారు రూపాయలు పంపవలసినదిగా తెలియజేస్తున్నాము.

సంచికలు సక్రమంగా మీకు చేరటానికి అడ్రసు వివరంగా వ్రాయండి.

మీ చందా మనియార్డరు ద్వారా గానీ, డ్రాఫ్ట్ ద్వారాగాని పంపండి. వివరాలకు: మేనేజర్, జ్యోతి, 7 ఎ, శివాజి స్ట్రీట్ టి. నగర్, మద్రాసు-600017కు వ్రాయండి.

—మేనేజర్.

గారిలాంటి భార్య దొరికుతే యింకా ఈ అడదారెందుకు? నా మాట విను. బాధ్య తలు, బరువులు లేనప్పుడు ఎంత మందితో ఎలా తిరిగినా ఫర్వాలేదు. యిప్పుడైతే నీ భవిష్యత్తుకినీ ప్రవర్తనే అడ్డుగా నిలు స్తుంది. ప్లీజ్ నోట్ యిట్.

వీలైతే త్వరలోనే వస్తాను.

విత్ బెస్ విషెస్.

రవి

"ఉత్తరం మడిచి జేబులో పెట్టు కున్నాడు మహేష్ రెండోసారి చదివి.

రాత్రి ఎనిమిదయింది. మాలిని వంట గదిలో వుంది.

ఏదో ఫైల్ చూస్తూ దిండుమీద వాల బోయిన మహేష్ వులిక్కిపడ్డాడు. దిండు క్రిందనుండి సగం. సగం కన్పిస్తున్న కాగితాలు.

కూడదు అనుకుంటూనే తీసాడు మహేష్.

మొదటి రెండు మూడు పేజీలు మామూలు కబుర్లతో నిండిపోయింది.

నాలుగో పేజీలో....

"చరితా ...ఎంత పిచ్చిదానివే.... ఎవరో వున్నారు ఆయనకి అంటూ అమ్మమ్మలా ఏక్చి గగోలెత్తే బదులు దారి కెలా తేవాలో ఆలోచించలేవా? ఇంట్లో అన్ని విధాల ఆనన్దాయి వున్నప్పుడు మరొకళ్ళతో తిరుగుతున్నాడంటే ఎంత నీతి. జాతి. లేనిమనిషో. ఎంత చంచల మనస్కుడో ఆలోచించలేక పోయావు? మనిషి విలువని గుర్తించలేని మనిషితో కాపురం చెయ్యడం కష్టమని నేను ఒప్పు కుంటాను. గుండెలు బద్దలవుతున్నాయి అని రాసావు. అది ఒప్పుకుంటాను. ఆడ పిల్లలం. సున్నిత మనస్కులం. సూది మొన గుచ్చుకుంటే బల్లెం, గుచ్చుకున్నట్లు బాధ పడ్తాం. ఒంటికే కాదు గుండెల విష యంలో కూడ సుమా!"

నీ పిచ్చి కాని నీకు యింకా యీ మొగాళ్ళ తత్వం ఏమిటో అర్థం కాలేదు. కీలెరిగి వాత పెట్టాలి దేనికైనా. తమని ఎవరైనా అందులోకి భార్య తన పన్లెగి కూడ నిర్లక్షంగా. పట్టకుండా తిరుగు తోంది. తనెలా పోయినా ఫర్వాలేదా ఔరా దీని పొగరేమి అని ఆలోచించక మానరు ప్రతీకారంతో ఒళ్ళు నలసల కాగి పోతుంది ఏం చెయ్యాలి, ఎం చెయ్యాలి అని తర్జన భర్జనలు పడ్తారు. చివరికి భార్యని మాటల్లోకి. తర్కాల్లోకి దింపు తారు ఈ విషయాలని దృష్టిలో పెట్టుకుని అప్పుడున్నాయి అసలు నీ తెలివి తేటలు. ఘాటుగా రూడించి పారెయ్యి అన్ని విషయాలు కల్పి వచ్చేలా చివరికి ఆ.... కాలేజీలో చదువుకున్న ప్రతివారికి ఆపో జిట్ సెక్స్‌లో స్నేహం లేకుండా ఎలా వుంటుంది అన్న ఆ ఒక్క ముక్క వది లెయ్ మరీ ఆయన మంద శరీరంగల

వాటయితే....సాగతీసి అల్లరి పెట్టే వాడయితే కొన్ని ప్రికాషన్స్ తీసుకో....మరీ డైరెక్టర్‌గా అనటోకు యిలాగే అల్లుకుపో ఆతని కసలు అదృష్టం అంటూ మిగులుతే ఆతగాడు మారుతాడు లేదా.... ఖర్మ చరమదశలోనైనా నీ కాళ్ళు పట్టుకోక మానడు. అది తప్పదు.

ఆ మాట కొస్తే అందరు మగాళ్ళు అంతేనేమో .. మా ఆయనకి ఆ పిచ్చి కొద్దిగా వుంది. అయినా నేను పట్టించుకోను. ఆ మనిషి కసలు సంస్కారం, విజ్ఞానం లేవు. మనుషుల విలువ అంతకంటే తెలియదు. అవి సరిపెట్టుకున్నాను. ఏం చేస్తాం ఎవడి ఖర్మ వాడిది. శునకాన్ని కనక సింహాసనం మీద కూర్చోపెట్టినంత మాత్రాన బుద్ధి మరుతుందా అన్నట్లు... జన్మతో వచ్చిన పాడు బుద్ధి ఎన్ని డిగ్రీలు సంపాదించినా వస్తుందా? ముద్దు లొలికే ముత్యం లాంటి భార్య వస్తే మాత్రం పోతుందా? ..."

మహేష్ చదవటం ఆపేసాడు. "అంటే మాలిని వుద్దేశంలో తను నీతి జాతిలేని వాడా? తన బుద్ధి శునకబుద్ధితో పోల్చడం....ఎంత అవమానం....ఆమె దృష్టిలో తనంతగా జారిపోయాడా?.... పిల్లేదు....భార్య దగ్గర యింత పరాభవమా....తన మీద ఆధారపడి వున్న మాలిని తనని మౌనంగా నిర్లక్ష్య పర్చడమా .... ఏదోలా అనిపించింది మహేష్‌కి.


ఆవేశం తగ్గాక రవి వుత్తరం జ్ఞాపకం వచ్చింది. నీ ప్రవర్తనే నీ భవిష్యత్తుకి అడ్డుగా నిలుస్తుంది. ఔను....మంజీరా ఎంత మోసం చేసింది....తన చేత అలంకారపు వస్తువులన్నీ కొనిపించిన మంజీరా "నిన్ను క్షణక్షణం మనస్సులో పూజిస్తున్నాను మహీ నువ్వు లేక పోతే బతకలేను" అని డైలాగులు అప్పచెప్పిన నీరు. నువ్వు మర్చిపోయినా నేను మర్చిపోలేను మహేష్ అందుకనే పెళ్ళి మీద ఇంట్రస్టుపోయింది అని నీతి వాక్యాలు వల్లించిన రజి వారం క్రితం పెళ్ళి శుభలేఖ పంపింది. వీళ్ళంతా....తనతో ఆడుకున్నారు.... తనతో వీళ్ళంతా కాక రాణి రవితో ఆడుకుని మోసం చేసింది. స్త్రీలను అందులోకి పెళ్ళికాని ఆడపిల్లల్ని అసలు నమ్మకూడదు. కళ్ళు పూడుకుపోయి యిన్ని రోజులు గోతిలోపడ్డాను.

ఆ తర్వాత ఎప్పుడూ మహేష్ ఇంటికి ఆలస్యంగా వస్తానని చెప్పలేదు. అతను ఒక్కసారిగా మారలేదు. కాస్త కాస్తగా మారుతున్న మార్పుకి రవి వుత్తరం, మంజీర ప్రవర్తన దోహద కారులుగా పనిచేసాయి.. చరితకి మాలిని రాసిన ఉత్తరంలోని సారాంశం అతనిలోని చివరి కొన్ని వేళ్ళూరాలిపింది.

ఎక్కడుంది? మానవత...

—ముద్రగడ సూర్యప్రకాశరావు

మానవులం మనం మతి తప్పి
గతులు తప్పుతూ తప్పు తప్పు
భావనలకు రూపాలు దిద్దుకుంటూ
మనల్ని మనమే వంచించుకుంటున్నాం
మనసుల్ని చంపుకుని మట్టిలో కలుపుకుంటున్నాం.
ఏదీ? మానవత? ఎక్కడుంది?
కథల్లోనూ కవితల్లోనూ
శాసనాల్లోనూ. ఉపన్యాసాల్లోనూ తప్ప
మరెక్కడా కనిపించదేం?
మరే కంఠంలోనూ వినిపించదేం?
ఇంటిని చక్కబెట్టుకోలేని మనం
మింటికెగరాలని ప్రయత్నిస్తున్నాం
సుఖజీవనాన్ని ఊహించుకుంటూ
చిత్రించుకుంటున్నాం మోడ్రన్ ఆర్ట్‌లా
కలలో శాంతి కనిపించి పలకరిస్తే
ఆనందంతో ఉప్పొంగిపోతున్నాం
శాంతి సౌభాగ్యాల ననుభవించలేకున్నాం మనం
మన హృదయాల్లోని కంపన. మనస్సుల్లోని మృగత.
మమత. మానవత్వాలపై ముసుగును కప్పేసింది
ఏం చేస్తున్నామో? ఏమైపోతున్నామో!
తెలుసుకోలేని స్థితిలో ఉన్నాం మనం.
మనుగడకు అర్థం తెలీని మన మనసుల్లో ఎలా ఉంటుంది మానవత?
పుస్తకాల్లోనూ. శాసనాల్లోనూ తప్ప..........



మనిషి చేసిన మేలు

(పెద్దకథ)

రచన
బొమ్మిరెడ్డిపల్లి సూర్యారావు

(గత సంచిక తరువాయి)

మర్నాడు సింహాద్రి "నా చొక్కా కట్టడమయిపోయిందా" అనుకుంటూ కొట్లోకొచ్చాడు. సింహాద్రి ఊళ్ళో ఒక వ్యాపారస్తుడు. వయసు నలభై అయిదేళ్ళుంటాయి చామనచాయగా, లావుగా, పొట్టిగా వుంటాడు. బట్టతలవల్ల బుర్రమీద వెంట్రుకలు లేవుగాని ఇంట్లో బోలెడు డబ్బుంది. పొట్ట చీరితే అక్షరం లేదుగాని రెండంతస్థుల మేడవుంది చర్మం ఊడదీసి చూసినా ఎక్కడా మంచితనమన్నది లేదు గాని ఊళ్ళో మంచి వడ్డీవ్యాపారముంది. దేవుడిచ్చిన కళ్ళున్నాయిగాని ఆ కళ్ళకందరూ కనబడరు తనకుపయోగపడేవాళ్ళే కనిపిస్తారు. చేతులున్నాయిగాని ఆ చేతులు మనుషుల్ని నాశనం చెయ్యడమేగాని ఏ నాడు ఎవరికీ బాగుచేసిన పాపాన పోవు. కాళ్లున్నాయిగాని అవి యింట్లో తప్ప బయట పడవ్వు (సింహాద్రికి లాంబ్రెట్టా స్కూటరుంది) ఆతని బుద్ధి చాకు లాంటిది. మంచి పదునైంది వస్తువు ఎక్కడ మెత్తగా వున్నదీ చప్పునతెలుసుకుని అక్కడ కోత పెట్టగలదు. ఎదటివాడి కళ్ళలోకి చూసి వీడి పెళ్ళాం బతికుందా చచ్చిందా. దాని శ్రాద్ధకర్మకి వీడి దగ్గర డబ్బుందా లేదా. చప్పున నిర్ణయించగలదు ఎదటివాడి మొహంచూసి వీడి ఇల్లు తగలబడిందో లేదో. వీడి పెళ్ళానికి క్షయవ్యాధి పట్టుకుందో లేదో వీడింట్లో వంటానికి బియ్యంగింజలున్నాయోలేవో. వీడి పిల్లలకి బడి జీతాలు కట్టాడో లేదో చప్పున పోల్చుకోగలదు.

"ఏం వీరాస్వామి నా... నా చొక్కా-

కట్టేవా లేదా'' అంటూ సింహాద్రి కొట్లో కొచ్చి బల్లమీద కూర్చున్నాడు.

''ఆ. కట్టడమయిందిగానీ యింకా ఇస్త్రీ చెయ్యలేదు. ఇప్పుడే మరీ అర్జంట యితే కూర్చో. ఇస్త్రీపెట్టె వెలిగిస్తాను. లేకపోతే సాయంత్రమొచ్చి తీసుకెళ్లు''

''మళ్ళీ సాయకాలం వస్తాలే. ఐనా ప్రతిదీ వాయిదా వెయ్యడంలో నీ తర వాతే.''

''అంటే ఏమిటయ్యా నీ ఉద్దేశం!''

''ఏం లేదులే. ఏదో తమాషాకన్నా''


''అదృష్టవంతుడివి. ఎన్ని తమాషా లేనా చేస్తావు.''

ఎవరైనా అదృష్టం పేరెత్తితే సింహాద్రి వేదాంతపరమైన చిన్న లెక్చ రిసూ వుంటాడు. ''అదృష్టం- దుర దృష్టం- ఏదైనా మన సేతిలో ఏటుం దయ్యా వీరాస్వామీ. అంతా ఆ ఆంజ నేయస్వామి చలవే అనుకో. ఆ స్వామి చలవవుంటే మేడలు కడతావు. లేకపోతే మట్టై పోతావు. ప్రతి మంగళవారం టెంకాయెందుకు కొడతాననుకున్నావ్ మరి? తోటలో కాసిన కాయలే అనుకో. అయినా డబ్బుకాదేటి? ఇప్పుడు కాయ ఏభై అరవై పైనఅమ్ముతూంది తెల్సా? కొబ్బరి పంటంటే ఏటి, బంగారమే అనుకో. అయినా వారం వారం ఆ స్వామికి కొబ్బరికాయ కొట్టాల్సిందే. ఆయన దయలేకపోతే పదెకరాల పొలం ముప్ఫయెకరాలెలా అయింది? సైకిలు స్కూటరుగా ఎలామారింది? ముప్ఫయి వేల రూపాయలు వడ్డీలకెలా తిప్పుతున్నా నంటావ్? అంతా ఆ స్వామి చలవే నయ్యా. లేకపోతే ఊళ్ళో ఇంతమంది దరిద్రులెందుకుంటారు. ఆళ్లు మనకాడకి అప్పులకెందుకొస్తారు? ఆ స్వామి చలవ మనమీదుంటేనేకదా ఈ రోజుల్లో ఆళ్ళ పెళ్ళాల చెవుల తమ్మెట్లు తెచ్చి మన కాడ తాకెట్టెడతారు. ఏమంటావ్? అంతా ఆ స్వామి చలవేనయ్యా. లేకపోతేనువ్వు బతుకంతా మిషను కుట్టుకుంటున్నట్లుగా నేను చింతపండువ్యాపారం చేసుకుంటూ వుండేవాడ్నే. ఏమంటావ్? ఏం వీరా స్వామీ. వింటున్నావా లేకపోతే నీమా నాన్న నువ్వు మిషను కుట్టుకుంటున్నావా,

''వింటున్నానయ్యా- నువ్వన్నదీ నిజ మేలే. రూపాయికి పావలాలు వడ్డీపుచ్చు కునే వాళ్ళమీదే వుంటుందా దేవుడిదయ. చొక్కా-కుట్టి రూపాయి కూలి పుచ్చుకునే వాళ్ళమీదెందుకుంటుంది?'' అన్నాడు వీరాస్వామి తన వేదాంతోపన్యాసంమీద వీరాస్వామి వ్యాఖ్య సింహాద్రికినచ్చలేదు.

'ఛీ. నీకు దేవుడూలేడు, దెయ్యమూ లేదు అందుకే అప్పటికి ఇప్పటికీ ఒక్క లాగే వున్నావు. ఆ దేవుడందుకే మని షిని చూసి దబ్బిస్తాడు. కనిపించిన ప్రతి వాడికీ యిచ్చేస్తాడా?''

''ఇవ్వడయ్యా. నీ లాటి వాడి కే యిస్తాడు.''



"అద్గదీ అలా అను. వీరాస్వామీ నాకు డబ్బుకేం లోటులేదు, కానీ...."

"ఇంకా మరి కానీ ఏమిటి?"

"నీకు తెలుసుకదా నా పెళ్ళాం చచ్చిపోయి ఏడాదయింది."

"డబ్బున్నవాడికి పెళ్ళాం చచ్చిపోతే లోటేమిటి? ఇంకో పెళ్ళాన్ని కొనుక్కొరావచ్చుగా?"

"ఛ, అదికాదయ్యా నేననేది. నువ్వూ నేనూ ఓ కులస్థులం. అక్కయ్య వేరే కులందే అనుకో అయినా మీ రిద్దరూ భార్యాభర్తల్లాగ మర్యాదగా కాపరం చేస్తున్నారు. ఇంతకీ నా కలాంటి పట్టింపులేం లేవు సుమా? మీ అమ్మాయి క మ ల బుద్ధిమంతురాలు, చదువుకుంది. పెళ్ళి చేసుకోడానికి నాకేం అభ్యంతరం లేదు" అంటూ మెల్లిగా తన మనసులోని ఉద్దేశం బయట పెట్టేడు సింహాద్రి.

"నీ కభ్యంతరం లేకపోవచ్చుకాని మాకుంది" అన్నాడు వీరాస్వామి ప్రతి మాట నొక్కి పలుకుతూ. సింహాద్రి ఇలాంటి జవాబు వస్తుందని అనుకోలేదు. తనంతగొప్ప వాడు కోరి పిల్లనడిగితే ఎగిరి గంతేసి ఒప్పేసుకుంటాడనుకున్నాడు. సింహాద్రి బుర్ర చాకులా పదునైనదేగాని, చాకనేది ఎలా నీరు, గాలి మొదలైన పదార్థాలను కొయ్య లేదో, అలాగే తనతో ఏకీభవించని వాళ్ళనీ, తన స్వార్థానికి ఉపయోగ పడని వాళ్ళనీ అర్థం

చేసుకోలేదు అందుకనే అతనికి ఎవరీ తంగా కోపం వచ్చింది.

"ఏం. ఎందుకనీ? మీకేం తీపిదిగేసిందా ఏభై వేల రూపాయల ఆస్తి వరుడ్ని అల్లు డుగా నువ్వెక్కడైనా తేగలవా? నాకేసి లోటని? ఇంతకీ మీరేటి సూసుకుని విర్ర వీగుతున్నారని? నీ కూతురు సదుకుందనా మీ గర్వం. వీరాస్వామీ నేచెప్పేది ఇను. వదువుకున్నోడికంటె వాకలాడు మేలని ఎందుకన్నారు మనోళ్ళు. నాకు చదువు లేదు నిజమే. అయితేనేం? నాకున్న వ్యవ హారజ్ఞానం ఎవరి కుందయ్యా? ఎన్ని దావాలు గెలిచానూ, ఎంత మందిని కట్టు కొచ్చానూ, ఎంత వ్యాపారం చేస్తున్నానూ "ఏమైనా ఆలోచించావా? నీ కూతురు చదువుకుంది నిజమే కాని ఏటిసేస్తూంది. పంతులమ్మ ఉద్యోగం సేస్తూంది. రేపొ ద్దున్న నేను ఎన్నికల్లో నిలబడతాను. మెంబరయి తీరుతాను. అప్పుడిలాంటి పంతులమ్మ లరడజను మందికి ఉద్యోగాలే యిస్తాను తెలుసా?" అంటూ సింహాద్రి శపథం చేశాడు.

"సింహాద్రీ, ఎందుకొచ్చిన వాద నిదంతా చెప్పు. అది నిన్ను చస్తే చేసు కోదు. పిల్ల దానికిష్టంలేని పెళ్ళి నేను చెయ్యను," అన్నాడు వీరాస్వామి.

సింహాద్రికి ఒళ్ళు మండింది. తన వేదాంతోపన్యాసమూ మంచి మాటలూ ఏమీ ఈ వీరాస్వామి దగ్గర పనిచెయ్యవు. ఇక బెదిరిస్తే కాని జరగదనుకున్నాడు.

"అయితే చెయ్యనంటావ్. ఓహో నరే. నీ మొండి పట్టుదలేమిటో నేనూ చూస్తాను."


"ఏం పీక తీసేస్తావేఁటి?"

"అదే, అదే. నీ కూతురికి పెళ్ళెలా చేస్తావో నేను చూడనా? నీ సంసారం గుట్టంతా నాకు తెలీదా? పార్వతమ్మ మొగుడు చచ్చిపోయాక చంటిపిల్లతో నీ దగ్గర చేరడం, మీరు పెళ్ళి పేరంటం లేకుండా కాపరం వెలిగించడం-యిదంతా నాకు తెలీదనుకున్నావా?' అని సింహాద్రి అనగానే, వీరాస్వామి మిషనాపి లోపలి కెళ్ళాడు.

పార్వతమ్మ ఈ మాటలన్నీ గదిలోంచే వింటూ బయటి కొచ్చింది. ఆవిడ సింహా ద్రిని పురుగుని చూసినట్టు చూస్తూ "ఛీ. నోరుముయ్యి నీకెందుకు మా గొడవ? నువ్వు మమ్మల్నేం పోషిస్తున్నావా? అంత మర్యాదలేని వాళ్ళమైనప్పుడు మా పిల్లని చేసుకుంటానని ఎందుకొచ్చావ్? వెళ్ళు బయటికి నడువు ముందు" అంటూ కోపంతో ద్వారం వేపు చెయ్యి చూపిం చింది. ఇంతలో వీరాస్వామి లోపలి నుంచో కర్ర పట్టుకుని వచ్చాడు.

"వెళ్తాలే అమ్మా. ఇదంతా మీ మంచి కోసమే చెబుతున్నాను" అంటూ సింహాద్రి వీరాస్వామి చేతిలో కర్ర చూసి చల్లారి పోయాడు.

"మా మంచి మేం చూసుకోగలం


NEW! SUPER
Surf
సూపర్ సర్ఫ్‌తో
ఒక్కసారి ఉతికితే ఏ ఇతర
ఉతికే పౌడర్‌కన్నా
ఎక్కువ తెల్లదనం ఇస్తుంది.
సూపర్ సర్ఫ్ అన్నిటికంటే
అతి తెల్లగా ఉతుకుతుంది
(మరే ఇతర తెలుపు చేసే పౌడర్‌నూ చేర్చక్కర్లేదు.)
హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

వెళ్ళవయ్యా మా పిల్లని మా యిష్టమొచ్చి నట్టు చేసుకుంటాం. నీ కెందుకా గొడవ. వెళ్ళు. ముందు బయటికెళ్ళు" అంది పార్వ తమ్మ.

వీరాస్వామి కర్రని నేలకొకసారి కొట్టి ఆ కర్ర ఎంత గట్టిదో ఒకసారి చూపిం చాడు.

"సింహాద్రీ నీ గుట్టు నాకూ తెలు సయ్యా. నువ్వెన్ని నీచాలు చేశావో నాకూ తెలుసు కాని మా జోలికి నువ్వు రాకపోతే నీ జోలికి మేమూరాము. నువ్వు నన్ను బెదిరించాలనుకుంటే, ఇదిగో ఇటేటో చూశావా ఈ కర్రతో తన్నులు తింటావు. తెలిసిందా. నా సంగతి నీకు తెలీదు సింహాద్రీ. నువ్వు మంచిగా వుంటే నేనూ మంచోడ్నే. బెదిరించావా జాగ్రత్త. ఎముకే లిరగ్గొడతాను. నీలాంటి వాళ్ళని చాల మందిని చూశాను. తెలుసా ఇంకెళ్ళు— ఊ—బయటికి నడువు. వెళ్తావా లేక పోతే దీన్తో ఒక్కటి ఒడ్డించమంటావా?" అంటూ కర్రెత్తేడు వీరాస్వామి.

సింహాద్రి భయంతో గజగజ వొణికి పోయాడు.


"బాబోయ్, కొట్టకురా వీరాస్వామీ, నువ్వూ నేనూ ఏదో ఓ కులమోళ్ళంగా బట్టి మాటవరస కన్నాన్రా. తన్నకురా పోతాను" అంటూ కొట్లోంచి ఒక దూకు దూకి బయటపడ్డాడు సింహాద్రి.

"ఒరే సింహాద్రీ ఇదిగో ఇలా రా" అన్నాడు వీరాస్వామి. సింహాద్రి వీధిలోనే నిలబడి వెనక్కి తిరిగి చూశాడుగాని కొట్లోకి రాలేదు. కొట్లో కొస్తే తంతా డేమోనని భయం. వీరాస్వామి సింహాద్రి చొక్కా చుట్ట చుట్టి "ఇదిగో నీ చొక్కా, పో. పట్టుకుపో" అంటూ విసిరేశాడు సింహాద్రి చొక్కా అందుకుని గబగబ రోడ్డు దాటి స్కూటరెక్కి వెళ్ళి పోయాడు.

* * *

ఆదివారం నాడు రామారావు లక్ష్మిని మోటారు సైకిలు మీద తన స్వగ్రామా నికి తీసుకెళ్లేడు.

ఆ గ్రామం పట్నానికి దగ్గరలోనే వుంది. ఊళ్ళోకి వెళ్ళాలంటే ఏరుదాటాలి వర్షకాలంలో కూడా ఏట్లో నీరు ఎక్కు వగా వుండదు. ఎడ్లబళ్ళు మనుషులూ నీటిలోంచే నడచి వెళ్ళి పోతూవుంటారు. గ్రామ ప్రజలు త్రాగేనీటికి ఈ ఏరే ఆధారం ఏటి వొడ్డున మామిడి తోపులూ సరుగుడు తోటలూ దట్టంగా వున్నాయి. ఏరూ, ఏటి ఒడ్డున పెద్ద మర్రి చెట్లు, వాటి దిగువ పావంచాలు, ప్రక్కనే గ్రామం ఎటికీ యింకో ఒడ్డున మామిడి, సరు గుడు తోటలూ ఈ మనోహరమైన దృశ్యం చూస్తూ నిలబడిపోయింది లక్ష్మి. రామారావు మోటారు సైకిలు నీట్లోంచి మామిడి తోటలో పెట్టివచ్చాడు. లక్ష్మి చెయ్యి పట్టుకుని నీటిలోంచి నడిపిస్తూ ఏరు దాటించాడు. ఏరుదాటి "అమ్మయ్య.



నేనిదే మొదటిసారి వీట్లోంచి నడవడం. అందుకే ఎంతో సరదాగా వుంది. కాని భయం కూడా వేసింది'' అన్నది లక్ష్మి. "భయమెందుకూ నీ చెయ్యి పట్టుకునే వున్నానుగా.'' అంటూ నవ్వేడు రామారావు. లక్ష్మి కొంచెం సిగ్గుపడింది. ఇద్దరూ నడుచుకుంటూ ఊళ్లో కొచ్చారు. రామారావు ఇల్లు డాబా ఇల్లు. విశాలమైన ఆవరణ. ఆవరణలో బంతి మొక్కలు విరగబూసి వున్నాయి.

లక్ష్మి ఆవరణలోని పూలమొక్కలన్నిటినీ శ్రద్ధగా చూసింది. ''ఈ తోట ఇంత శ్రద్ధగా ఎవరేశారు'' అన్నది లక్ష్మి.

''నేనే వేశాను.మాపనివాడి సాయంతో కాని శ్రద్ధగా వెయ్యలేదు. ఇక్కడి మొక్కలు అడ్డదిడ్డంగా అడివిలో పెరిగినట్టు పెరిగాయి.'' అన్నాడు రామారావు.

''కాని ఈ తోట ఎంతో సహజంగా అందంగా ఉంది' అన్నది లక్ష్మి.

ఇంట్లోంచి రామారావు తల్లి తలుపు తీసుకుని బయటి కొచ్చింది. ''ఏంరా రామం ఇప్పుడే వచ్చావా? బయట నిలుచున్నావేమిటి? లోపలికి రండి'' అన్నది.

''అమ్మా, ఈవిడ లక్ష్మి నాతో కలిసి చదువుకుంది. టీచరుగా పని చేస్తూంది.

"రామ్మా, లోపలికరండి'' అంటూ రామారావు తల్లి లక్ష్మి చెయ్యి పట్టుకుని లోపలికి తీసుకెళ్ళింది.

(సశేషం)



ఆమె నవ్వింది!

వింధ్యవాసిని

అనగనగా ఓ ఊరుంది. ఆ ఊళ్ళో ఒకానొకచోట ఒక చిన్న ఇల్లుంది. ఆ ఇంటి మేడమీద రెండు గదులున్నాయ్. ఆ రెండు గదుల్లోకి నిన్ననే ముగ్గురు బైరాగి పిల్లకాయలు ప్రవేశించారు. వాళ్ళల్లో ఒకరు విద్యార్థి ఒకరు చిరుద్యోగి; ఇంకొకరు నిరుద్యోగి, వారి నామధ్యేయాలు వరసగా గోపాలం, విశ్వనాథం, సూరిబాబులు.

గోపాలం ప్రతీరోజూ వేళ తప్పకుండా



ఏటుగా దసరాబుల్లోకిలా తయారయి ఇంజనీరింగు కాలేజికి వెళ్లే, విశ్వనాధం రోజూ. ఏదో పెళ్ళిమీద గుదిబండ మోస్తున్నవాడికి తల్లే తలవొంచుకుని. దళితనో ప్రైవేట్ [illegible] కాలేజీకాఫీసుకి వెళతాడు. ఇక మారిపోయి. అదృష్టమే చెప్పాలి. ఎల్లవేళలా వెన్నుపత్రకాలా.

ఓ పెళ్లిలా [illegible] [illegible] లాగేస్తూ. పసుపుకుంకుమ [illegible]

వాళ్ళ మూగుమా ప్రాణ [illegible] అయితే వాళ్ళ ఎప్పుడూ కొట్టుకుంటారు అర్థం అవుతుంది. ఎవళ్ళు [illegible] ఒకసారి పోట్లాడుకోరు. ఇద్దరు [illegible] ఉంటే మూర్ఖాలు కాబట్టి [illegible] టాయ

వాళ్ళు ముగ్గురూ ఒకే ఊరివాళ్ళు. చిన్నప్పట్నించీ ఒక కంచంలోతిని ఒక మంచంలో పడుకోకపోయినా, ఒకే స్కూలులో, కొంతవరకూ ఒకే కాలేజీ లోనూ చదువులు వెలగబెట్టారు తరువాత ముగ్గురిదార్లూ వేరయినా, ఒకేఊళ్ళో, ఒకే గదిలో, నివసిస్తున్నారు. ఇంకా చెప్పాలంటే ఒకే హోటల్లో భోంచేస్తారు. ఒకే బ్రాండు సిగిరెట్టు కాగుతారు.

ఆవాళ ఉదయమే. మొదటగా నిద్ర లేచిన గోపాలం దంతధావనం చేసు కుంటూ, రూములోంచి బయటికొచ్చి నీాబడి పరిసరాలు పరికించటం ప్రారం భించాడు. "ఇంజినీరింగు కాలేజీలో చేరినప్పటినుంచీ బ్రతుకు మరీ బోరుగా అయిపోయింది బాబూ!" అనుకున్నాడు. కాదుమరీ! వాళ్ళ కాలేజీలో వెతుకుదామన్నా ఒక్క ఆడ పురుగైనా కన్పించలేదు.


"ఇంతకు ముందన్న గదీ అంతే! మరీ వెధవకొంప! ఎదిరింట్లో ఓముసలి బామ్మగారూ, అటువైపింట్లో మహా కాయురాలైన ఓ మహాలక్ష్మమ్మగారూ, ఇటువైపింట్లో బురఖా ధరించే తురక బూబమ్మ తప్పిస్తే, గులాబీలాంటి ఒక్క ఆడపిల్లయినాలేదు" అని కూడా అను కున్నాడు గోపాలం

ఆ చిన్నవాడు కనీసం ఈకొత్తస్థలంలో నయినా తన కోరిక తీర్చమని తిరపతి వెంకన్నని ప్రార్థించేదేమో. తపస్సుకి మెచ్చిన వరంలా ఎదురుగా డాబా ఇంటి మేడమీది గది కిటికీలో ఓ సీతాకోక చిలుక బయటికి చూస్తూ కన్పించింది.

గోపాలం అటూ ఇటూ చూశాడు- ఎవరేనా ఉన్నారేమోనని. తను తప్పిస్తే ఎవరూ ఉన్నట్లులేదు. కాబట్టి ఆ సుంద రాంగి తనవైపే చూస్తూండాలని రూఢి చేసుకున్నాడు. ఆ పిల్లముఖం అప్పుడే చెట్లోంచి తెంపుకొచ్చిన గులాబీపువ్వులా ఉంది, ఆ కళ్ళల్లో ఏదో దిగులు ఉంది- ఎవరికోసమో నిరీక్షణ ఉంది. 'నాకోసమే' అన్పించింది గోపాలానికి, అతగాడి మనస్సులోంచి "నీకోసమే!...నీకోసమే" అంటూ ప్రతిధ్వనించింది. అంతలో గదిలోకెవరో వచ్చారు కాబోలు లోపలికెళ్ళి పోయిందా చిన్నది.

ఇంతలో గుర్తొచ్చింది గోపాలానికి ఆవాళ స్పెషల్‌క్లాసు ఉన్న విషయం. "ఈ వెధవలిద్దర్నీ త్వరగా లేపి, హోటలు అయ్యర్ను దర్శిస్తేగానీ క్లాసుకి అందు కోలేను" అనుకుంటూ లోపలికెళ్ళి సుప్ర భాతం సాగించాడు.

అటు తరవాత మిత్రులు ముగ్గురూ కడుపులు నింపుకోటానికి హోటలుకి బయలు దేరారు, ఆమేడ కిటికీలోంచి కన్పించిన సుందరి ఏమైనా క్రింద కని పిస్తుందేమో చూదామని, గోపాలం మిత్రులిద్దరి కంటే ముందే మెటుదిగేశి వీధిలోకొచ్చాడు, ఎందుక అమ్మా



యిలవైపు ఇలా చూపులు విసిరేయటం లాంటి వేషాలు విశ్వనాథానికి నచ్చవు.

"అనవసరంగా గొడవచేస్తాడు-వీడు చూసేడంటే" అనుకుంటూ ఆ ఇంటివైపు చూశాడు. వరండాలో పిట్టగోడ నానుకుని చిరునవ్వు ముఖంతో నిలబడి ఉంది సుందరి. ఇంకేముంది! 'ఏదో ఒకటి చేసెయ్యాలి! ఈ పిల్లతో ఎల్లాగైనా స్నేహం చెయ్యాలి! ఈమెలేని నా బతుకు కాల్చనా?' అనుకున్నాడు గోపాలం నాటక ఫక్కీలో.

వెనకనే సూరిబాబూ, విశ్వనాథం గది తాళంవేసి బయలుదేరి గోపాలాన్ని కలుసుకున్నారు.

గోపాలం అటునించి అదే కాలేజీకి వెళ్ళిపోయాడు. విశ్వనాథం, సూరిబాబూ ఇంటిదారి పట్టారు. ఇంటి ముందుకిరాగానే కాస్తంత దిక్కులు చూసే అలవాటున్న సూరిబాబుకి, ఎదురింటి గుమ్మంలోంచి లోనికెళ్తున్న ఓ జవ్వని బారుజడ కన్పించింది. ఆ జడలో మల్లెలు ఎవరికోసమో వేచి చూసి విసిగినట్లుగా వాడిపోయి ఉన్నాయి. "ఎవరీ అభిసారిక?" అనుకున్నాడు.

మేడపైకి ఎక్కాక, విశ్వనాథం తలుపు తాళం తీస్తున్నప్పుడు, సమయం చూసుకొని, ఆ ఇంటివైపు చూశాడు సూరిబాబు. మేడమీద కిటికీలోంచి, వాలుకుర్చీలో కూర్చుని ఏదో ఆలోచిస్తోన్న ఓ అప్సరస కన్పించింది. "అజడ

కాలూకు అభిసారిక తూనిదేశాలోలు'' అను కున్నాడు. ఇంతలో ఆవిడ కిటికీ దగ్గిర కొచ్చి నిలుచుంది. సూరిబాబు కామెకళ్ళు రాత్రంతా జాగారం చేసినట్లు ఎర్రగా కనిపించాయి. ఇంతలో లోపల్నుంచి విశ్వనాథం దేవికో పిలవటంతో గబుక్కున గదిలో దూరాడు. ''వీడొకడు కీచకుడిలా!'' అనుకుంటూ.

తీరిగ్గా మంచంమీద పడుకుని వార్తాపత్రిక మొదటి అక్షరంతో మొదలుపెట్టి. తొమ్మిదిమ్ముక్కాలు అయేదాకా తన శక్తి మేరకు చదివేసి ఆఫీసుకి బయలుదేరాడు విశ్వనాథం. మెట్లుదిగి కిందికొచ్చి, కింది భాగంముందు నిలబడి 'కృష్ణమూర్తిగారూ' అని పిలిచాడు. సదరు కృష్ణమూర్తి ఆ ఇల్లుగలవారి పుత్రుడు. విశ్వనాథం సహోద్యోగి. ఇంతకు ముందున్న గది ఖాళీ చేయాల్సివొచ్చినప్పుడు ఈ శాస్త్రిద్వారానే మేడమీది గదల్లో ప్రవేశించారు మన మిత్రత్రయం. 'వస్తున్నానండోయ్' అంటూ చెప్పులేసుకుని బయటికొచ్చాడు కృష్ణమూర్తి వచ్చినవాడూరుకోక ఎదురింటివైపో చూపు విసిరేశాడు. సరిగ్గా అదేసమయంలో విశ్వనాథం కూడా అటే చూశాడు. ఇద్దరికీ పిట్టగోడనానుకుని చిర్నవ్వుముఖంతో నిలుచుని ఉన్న ఎదురింటి అమ్మాయి కన్పించింది.

ఆ పిల్ల ఎవరివేపు చూస్తోందో, కృష్ణమూర్తివేపు చూస్తోందో, లేక ఇద్దరివేపూ చూస్తోందో విశ్వనాథానికి అర్థంకాలేదు. ఆ సమయంలో ఆతనికా అమ్మాయిమీ జాలేసింది 'ఆ అమ్మాయి తండ్రి నాలాగే ఓ ఎన్. జి. వో కాబోలు. పెళ్ళి చెయ్యలేక ఎదిగిన కూతుర్ని అల్లాగే ఉంచుకున్నాడు. అయినా ఓ అమ్మాయి! నువ్వేలాంటి పరిస్థితుల్లో ఉన్నప్పటికీ. మా ఇద్దరిలోనూ ఎవరివైపు చూసినా ప్రయోజనం శూన్యం. వీడికి ఆర్నెల్ల క్రితమే పెళ్ళయింది. ఇక నేనంటావా! నాకు పెళ్ళికావలసిన చెల్లెళ్ళున్నారు. వాళ్ళిద్దరి తరవాతే నాకు ప్రమోషను' అనుకున్నాడు తనలో తాను.

ఇలా మిత్రులిద్దరూ తమతమ పనుల మీద వెళ్ళిపోగానే. సూరిబాబు రోజూలాగే పరుపుక్రింద దాచుకున్న ఏ డిటెక్టివ్ పుస్తకాన్నో, సెక్సు పత్రికనో బయటికిలాగి తన ఉద్యోగాన్ని తను నిర్వహించేవాడు. కానీ ఇవాళ అతని మనస్సాపనిమీద లగ్నం కావటంలేదు. ఆలోచనలన్నీ ఎదురింటి అభిసారిక చుట్టూ తిరగటం ప్రారంభించాయి.

అయినా పట్టుదలగా ఓ పుస్తకాన్ని తెరచి ఏదో కథని ప్రారంభించాడు. '....... ఆ కిటికీ దగ్గిర నిలబడి ఎదిరింటి వరండాలో ఉన్న రామేశంవైపే తదేకంగా చూస్తోంది కమల. ఆమె కళ్ళు ఎర్రగా ఉబ్బి ఉన్నాయ్. వాటిలో భరించలేని వాంఛా, తాపమూ పెల్లుబుకుతోన్నాయ్ ఆమె బుగ్గలు ఉద్వేగంతో ఎర్రబడి వున్నాయ్. ఎర్రటి దొండపండ్లలా వున్న

ఆమె పెదవులు మోహావేశంతో కంపిస్తున్నాయ్. రామేశాన్ని తన దగ్గిరకి రమ్మని పిలుద్దామని చిన్నగా చెయ్యి ఎత్తబోయింది. ఇంతలో అతను ఆమెవైపు చూడకుండా లోపలికెళ్ళిపోయాడు.........'

ఇంక వదవలేకపోయాడు సూరిబాబు 'చచ్చుపీనుగ! పరువంలోవున్న అమ్మాయి పిలిచేదాకా అర్థంచేసుకోలేనివాడూ మగాడేనా?' అనుకున్నాడు. ఇంతకు ముందు కిటికీలో కనిపించిన ఎదురింటి అభిసారిక గుర్తొచ్చింది. మళ్ళీ కనిపిస్తుందేమోనని ఆ ఇంటివేపే చూడడం సాగించాడు.

సాయంత్రానికి సూరిబాబు నిరీక్షణ ఫలించింది. అయిదు గంటలకి సరిగ్గా ఎదిరింటి అమ్మాయి కిటికీ దగ్గిర కొచ్చి నుంచుని, ఒక్కచూపు ఇటుపారేసి సందు చివరి వైపుకి చూడసాగింది. 'నేను బ్రొద్దున్న చూపింది అబద్ధంకాదు. ఆమె నన్నుచూడాలనే మేడమీదికొచ్చింది అను కున్నాడు సూరిబాబు. అదే సమయంలో కాలేజీనించి తిరిగొచ్చిన గోపాలం మేడ మెట్లు ఎక్కివస్తూ, ఎదిరింటి కిటికీలో, ఆ సుందరిని చూసి, సరిగ్గా సూరిబాబు అను కున్న మాటలే అనుకున్నాడు. ఆ ఇద్దరూ అలా ఎంతసేపా అమ్మాయిని చూస్తూఉండి పోయేవారో కానీ, కింద వీధిలో విశ్వనాథం మాటలు వినిపించటంతో, 'గురువుగారొస్తున్నార్లా ఉంది' అనుకుంటూ లోపలికెళ్ళి పోయాడు గోపాలం.

మన వాళ్ళిద్దరికీ అలా దర్శన మిచ్చిన ఆ అమ్మాయి, విశ్వనాథం కృష్ణమూర్తితో కలిసి ఇంటి ముందుకి సరిగ్గా వచ్చేసరికి, కింద వాళ్ళింటి వరండాలో ప్రత్యక్షం పయింది. 'ఈ పిల్లకిదో రోగంలా ఉంది,

---

సూటులో ఉన్న ఒక తను 14 అంతస్తుల భవనం గేటు దగ్గర ఆగి, అక్కడే ఆడుకుంటున్న పన్నెండేళ్ళ అబ్బాయిని పిలిచి,

"అబ్బాయీ! ఫలానా బ్రిగేడియర్‌రావు గారిల్లు చూపగలవా?" అని అడిగాడు ఆ అబ్బాయి, వెంటనే తల వూపి తాతనయ్య అనుసరించమన్నాడు. వారిద్దరూ అత్యధిక ప్రయాసతో 12 అంతస్తులూ ఎక్కి చెమటలు కక్కుతూ ఒకచోటి దగ్గఱ ఆగారు.

అబ్బాయి: ఇదేనండీ! బ్రిగేడియర్ రావుగారిల్లు.

సూటు :- అయితే, ఇంటికి తాళం వేసుందే! ఆయన ఎక్కడికి వెళ్ళారు!

అబ్బాయి:- ఆయన క్రిందనే ఉన్నారండీ! ఆ గేటు ప్రక్కనే నిల్చొని సిగరెట్టు కాలుస్తున్నాయనే నండీ, బ్రిగేడియర్ రావుగారు!

—సి, వెంకటేశ్వర్లు, కొరట్లూరు పాడి.

అనుకుంటూ ఇటు తిరిగి చూశాడు విశ్వనాథం. ఏం ఉందీ—కృష్ణమూర్తి ఆపిల్ల వైపు దొంగ చూపులు చూస్తోన్నాడు. విశ్వనాథానికి వళ్లు మండింది.'' చక్కగా పెళ్ళి చేసుకుని వీడికిదేం పోయేకాలం' అనుకున్నాడు. అదే మాటని పైకిఅనేంత చనువులేదు కృష్ణమూర్తి దగ్గిర. అందుకని నోరు మూసుకుని పైకి వెళ్ళి పోయాడు.

ఆవాళ సాయంత్రం అంతా పెద్ద విశేషం అంటూ ఏమీ జరగలేదు. ఎందుకంటే చెప్పానుగా అమ్మాయిల వైపు దొంగ చూపులు చూడటం వాళ్ళనిగురించి చర్చించటం లాంటివి విశ్వనాథానికి నచ్చవని. అందుకే సూరిబాబూ. గోపాలం బుద్ధి మంతుల్లా ఉండిపోయారు. ఇంతకీ వాళ్ళిద్దరూ విశ్వనాథాని కంతగా ఎందుకు భయపడాలీ అంటే దానికాక్కారణం లేకపోలేదు. అతను ఒక ఉద్యోగం అంటూ చేస్తున్నాడు. కష్టకాలంలో పాతికోపరకో ఇచ్చి సహాయం చేస్తుంటాడు వీళ్ళకి

రోజూలాగే. ముగ్గురూ కలిసి వెళ్ళి భోజనాలు ముగించుకుని వచ్చి కాస్సేపు గప్పాలు కొట్టి నిద్ర కుపక్రమించారు.

రోజూలాగే విశ్వనాథం మాత్రం గుండెల మీద చెయ్యేసుకుని విశ్రాంతిగా నిద్రపోయాడు ఇక సూరిబాబూ, గోపాలాల అవస్థే చూడాలి! ఎంతోసేపు ఎదిరింటి సుందరిని గురించి ఆలోచిస్తూ పరుపుమీద దొర్లి నిద్రపోయారు.

ఆ నిద్రలో గోపాలానికి ఓ కల వచ్చింది-ఎదిరింటి అమ్మాయి తనకి లవ్ లెటరాసినట్లు తను తబ్బిబ్బు పడుతూ చదువుతున్నాడు.

''మైడియరెస్ట్ గోపాల్,

నిన్ను చూసినప్పట్నించీ నా మనసు మనసులో లేదు. నా ఆలోచనలన్నీ నీ చుట్టే తిరుగుతున్నాయ్ నీ దగ్గిరికి పరిగెత్తి వద్దామా అనిపిస్తోంది.

'ప్రియతమా! మనిద్దరికీ ఎన్నో జన్మల అనుబంధం ఉన్నట్లు కనిపిస్తోంది నాకు. ఇన్నాళ్ళూ నీ కోసమే ఎదురు చూస్తున్నానేమో నేను!" 'లవ్ ఎట్ ఫస్ట్ సైట్ అంటే ఇదే కాబోలు. నువ్వు కూడా నన్ను ప్రేమిస్తోన్నావని నీముఖమే చెబుతోంది

"నువ్వంటే నాకు ప్రాణం! నువ్వు లేందే నేను బ్రతకలేను........'' ఇల్లాగే ఏమేమో రాసింది గోపాలం మనసు సంతోషంతో గెంతుతోంది.

ఇక సూరిబాబు కొచ్చిన కల ఇంకా బ్రహ్మాండంగా ఉంది. కలలో—అది ఇంద్రసభలా ఉంది—అందులో సింహాసనం మీద ఇంద్రుడు కాబోలు కూచుని ఉన్నాడు. ఆశ్చర్యం ఏమిటంటే ఆ ఇంద్రుడు సూరిబాబే! అతనికి ఎదురుగుండా ఓ అప్సరస నృత్యం చేస్తోంది. ఆమె శరీరంలోని వంపులన్నీ ఆ నృత్యంలో సూరిబాబుకి పసందుగా,కనుల

వింతగా కనిపిస్తోన్నాయ్. నాట్యం అయిపోగానే, పరిగెత్తివెళ్ళి. ఆ అప్సరసని గట్టిగా కావిలించుకున్నాడు సూరిబాబు తీరా చూస్తే ఆ అప్సరస ఎవరో కాదు- ఎదిరింటి అభిసారికే!

ఇలా రాత్రంతా కలలతో వేగిపోయి తెల్లవారి ఆలస్యంగా లేచారు గోపాలం సూరిబాబులు. ఆవేళ సుప్రభాతం డ్యూటీ విశ్వనాథానికి పడింది.

ఆ రోజు ఉదయంనించీ సాయంత్రం అయిదు గంటలదాకా దాదాపు ముందు రోజు కథే రిపీట్ అయిందని చెప్పొచ్చు. సాయంత్రం విశ్వనాథానికి కాస్త పని ఎక్కువగా ఉండటంవల్ల కృష్ణమూర్తితో కలిసిరావటం పడలేదు. ఐదున్నర దాటి పోస్తున్నప్పుడు, తీరికగా నడుస్తూ సందు చివరికి వచ్చాడు. అంతలో ఎదురుగుండా కనిపిస్తోన్న దృశ్యాన్ని చూసి, కాస్తంత ఆశ్చర్యపోతూ విశ్వనాథం.

ఎదిరింటి అమ్మాయి. వరండాలో నించుని ఉన్నది ఓసారి వాళ్ళింట్లోకి. మరోసారి కృష్ణమూర్తి ఇంట్లోకి చూసి, గబగబా వీధిదాటివచ్చి. తమ ఇంటి వరండాలో నించుని ఉన్న కృష్ణమూర్తి చేతిలో ఓ కాగితంపెట్టి. ముసిముసిగా నవ్వుతూ వచ్చినదార్నే వెళ్ళిపోయింది.' అయితే వ్యవహారం ఇంతదాకా వొచ్చిందన్న మాట అయినా పెళ్ళయిన వాడిని పట్టుకుని ఊగులాడుతోందేమిటీ పిల్ల! నిజంగా వెర్రిపిలా ఉంది. పోనీ ఈ కృష్ణమూర్తిగాడికైనా బుద్ధి ఉండొద్దూ! నాకేగనక అధికారం ఉంటే చెప్పుచ్చుకు కొట్టి ఉండేవాణ్ణి." అనుకుని గబగబా మేడ మీదికెళ్ళిపోయాడు విశ్వనాథం.

అక్కడ గదిలో రామ రావణ యుద్ధం జరుగుతోంది. గోపాలం గొంతు ఖంగుమంటోంది- 'ఛీ! నీవింత మిత్రద్రోహి వనుకోలేదురా సూరిబాబూ! ఉద్యోగం సద్యోగం లేకుండా గొంతుకూర్చుని నువ్ చేస్తున్న పని ఇదట్రా దర్టీరోగ్! ఏ ఆడపిల్లయినా నీ దెయ్యపు ముఖాన్నెలా ప్రేమిస్తుందనుకున్నావ్? ఆడపిల్ల నావైపు ఎంత ప్రేమగా చూసిందో తెలుసా నిన్న

రచయితలకు మనవి

కథలు, వ్యాసాలు ప్రచురణార్హము కానిచో త్రిప్పి పంపగోరువారు తగినన్ని స్టాంపులు అతికించిన కవర్లు జతపరచి పంపవలసినదిగా కోరుతున్నాము. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

కథలు ఫుల్‌స్కేప్ సైజులో పది పేజీలు, వ్యాసాలు నాలుగు పేజీలు మించకుండా పంప ప్రార్థన.

—ఎడిటర్.


ఆమెని నేను నా ప్రాణానికి ప్రాణంగా ప్రేమిస్తున్నా. ఆమెవైపలా దొంగచూపులు చూడటానికి సిగ్గెన్ని దమ్ములుండాలి? హు!...” అంతలో సూరిబాబు గొంతుక ఇంకా గట్టిగా వినిపించింది- 'అనవసరంగా నోరు పారేసుకోకురా గోపాలం! కోపంవస్తే నేను మనిషినికాను తెలుసా? ఆ పిల్ల పిన్న టైంచీ నావైపు చూస్తోంటే నేనూ చూస్తోన్నాను అదేదో నీస్వంత ప్రాపర్టీ అయినట్టు మాట్లాడతావేం? నువ్వేమో మహా అందగాడి వయినట్టు నన్ను పేరుపెడతావట్రా రాస్కెల్!....”

కోపం ఎక్కువగా వొచ్చినప్పుడు సూరిబాబుకిక మాటలు పెగలవు. అలాంటప్పుడు అతనిచేతులు ఎదుటి వ్యక్తిని కొట్టటానికి లేవటం కూడా కద్దు.

గొడవంతా విన్నాడు విశ్వనాథం. లోపలికెళ్ళి ఇద్దరి చెవులు పిండితేగాని లాభంలేదు-కథ క్లైమాక్సు కెక్కేలా ఉంది అనుకున్నాడు. వెంటనే గాలి దుమారంలా లోపలికెళ్ళి “నోరు మూసుకోండ్రా చచ్చుపీనుగుల్లారా! ఎప్పుడు ఏ అమ్మాయి మనవైపు చూసిందా, ఏపిల్లకి ఎలా లోజాలు కొడదామా అన్న యావ తప్ప వేరే ఇంకోటిలేదు వెధవలకి. మీరిద్దరూ ఇక్కడ తన్నుకు చావండి, ఆపిల్లక్కడ ఆ పెళ్ళయిన కృష్ణమూర్తిగాడిని పట్టుకు వేళ్ళాడుతోంది. విన్నారింకీ, ఆపిల్ల కిటికీ లోంచీ వరండాలోంచీ చూస్తోన్నది మీ ఇద్దర్లో ఎవర్నీ కాదు తెలిసిందా!' అంటూ తాను చూసిందంతా వెళ్ళగక్కాడు.


అంతా అయ్యాక కొద్దిసేపు ఆ గదిలో నిశ్శబ్దం తాండవించింది. వాతావరణాన్ని ఎలాగో తేలికచెయ్యాలని సంకల్పించుకున్నవాడైన విశ్వనాథం. 'దేవలోక్' లో మంచి హిందీ పిక్చరొచ్చింది. వెళదాం లెవండి. ఎందుకలా దేభ్యం ముఖాలేసుక్కూర్చుంటారు' అన్నాడు. సినిమా ప్రియులైన సూరిబాబూ, గోపాలం జరిగిన గొడవంతా చిటికెలో మరచిపోయి భుజాలెగరేసుకుంటూ బయలుదేరారు విశ్వనాథం వెంబడి.

వాళ్ళయుద్ధం అంతా ముగించుకుని వెళ్ళేసరికి అక్కడ పిక్చర్ మొదలయే పోయింది. టిక్కెట్లు తీసుకుని చీకట్లో తడుముకుంటూ వెళ్ళి కూలబడ్డారో చోట. వాళ్ళకి ముందుసీట్లో ఎవరో ఓ జంట కూర్చుని ఉన్నారు. స్నేహితులిద్దరిమధ్య కూర్చునివున్న విశ్వనాథానికి ముందున్న వాళ్ళిద్దరూ అసలొచ్చింది సినిమా చూడటానికో కబుర్లాడుకోటానికో అర్థంకాలేదు ఆ అబ్బాయి ఓసారి ఆ అమ్మాయి భుజం చుట్టూ చెయ్యేసి మాట్లాడితే, ఆ అమ్మాయేమో మరోసారి పూర్తిగా అతని మీద పడిపోతూ గుసగుస లాడుతోంది. ఇంతకీ ఆ తెరవెలుగులో చూస్తే ముందున్న వాళ్ళు కృష్ణమూర్తీ, ఎదిరింటి అమ్మాయీను. ముగ్గురు మిత్రులూ నోర్లు తెర



చకొని వుండిపోయారు కాసేపు. ఉన్నట్లుండి వెనక్కు తిరిగి చూసిన కృష్ణమూర్తి 'హలో! విశ్వనాధంగారా? ఈవెనింగ్ ఆలస్యంగా వచ్చారుకదూ? అన్నట్టు చూడు సంధ్యా! ఈయన నా కొలీగ్ విశ్వనాథంగారు. వాళ్ళిద్దరూ ఆయన స్నేహితులు. ముగ్గురూ మనింట్లో మేడ మీద గదుల్లోకి మొన్ననే వచ్చారు. ఈవిడ నా భార్య మిసెస్ సంధ్యారాణి' అన్నాడు.

మనవాళ్ళు ముగ్గురికీ అతని మాటలేపీ అర్థంకాలేదు. వాళ్ళ ముఖాల్లోని ఆశ్చర్యం పసిగట్టారు కృష్ణమూర్తి 'ఓహో ఆదా? మనకెదురుగావున్న ఇల్లే మా మామగారిల్లు ఆషాఢమాసంకదూ? ఈవిడగారు పుట్టింటికెళ్ళారు. నేను వాళ్ళ ఇంటికెళ్ళగూడదట! తను మా ఇంటికి రాకూడదట. ఈ పెద్దవాళ్ళు శాస్త్రాలతో మన ప్రాణాలు తోడేస్తారండీ! ఇద్దరం కిటికీల్లోంచి చూసుకోలేకా, ఇలా సినిమాలలో, పార్కుల్లో కలుసుకోలేక ఛస్తున్నామంటే నమ్మండి' అన్నాడు. తన భర్త వాగ్ధాటికి మురిసిపోతూ, ఆ ఎదిరింటి అమ్మాయి- అంటే అతని భార్య ఫక్కుమని నవ్వింది.



గణేష్ పాత్రో

(గత సంచిక తరువాయి)

"పిల్లి కొంపముంచేసిందా? బయట వుండేఁవిటి? అనేసి ఒకమారు శ్యామలరావువైపు చూశాడు.

"అహఁహఁ! అదేం కాదు...." ఎలా చెప్పాలి? ఏదో వుందని తెలిసిపోయింది గదా? చెప్పేస్తేసరి. గానీ రాజశేఖరం యింకా రాలేదు. సీతాపతి కంగారు పడుతుండగా కాంతమ్మ ట్రేలో ఫలహారాలు పట్టుకొచ్చింది. ఆమె మొహమ్మీద కూడా అంటించుకున్న నవ్వే!

"ఐతే మరేఁవిటి? టిఫిన్ల కోసవేనా? తెలేవారేనండి! మా చెల్లెల్ని లోపల నానా హైరానా పెట్టేస్తున్నారన్నమాట!" అని కాంతమ్మ వైపు చిరునవ్వుతో తిరిగి,

"ఏమమ్మా? నీ పేరేఁవిటో చెప్పావు కాదు పీలకంఠం" అని ఆర్ద్రోక్తిలో ఆగాడు.

"లక్ష్మీకాంతం అన్నగారూ!" వినయంగా జవాబు చెప్పింది కాంతమ్మ.

"ఆఁ! అది! ఏఁవిటి మాకు ఫలహారాలు పట్టుకునేగానీ మరోవిధంగా పలకరించగూడదని పట్టుబట్టావేఁవిటమ్మా?" అన్నాడు రంగారావు.

"అదేంగాదు అన్నగారూ! ఆలస్యమైపోయింది. క్షమించండి"

సీరియల్

"ఏం పరవాలేదులే. చూడమ్మా. ఇది నా చెల్లెలు శారదమ్మ. అదిగో వాడు శ్యామలరావు. నా కొడుకు. నువ్వు చేసుకుంటే అల్లుడువుతాను. వాడికి ముందు టిఫిను ప్లేటు పెట్టు. లేకపోతే అలుగుతాడు."

అందరూ ఆనందంగా నవ్వారు.

గానీ ఈ ఆనందం నిజం చేసుకొనే అదృష్టం తమకుందా?

శ్యామలరావుని చూసింది కాంతమ్మ. చక్కగా ఉన్నాడు. సరోజనికి చక్కని జోడుకూడా. గానీ తమ అదృష్టం ఇలా తగలడింది.

అందరికీ ఫలహారాలిచ్చింది. తింటూ రంగారావే. ఏదేదో మాటాడుతున్నాడు. తనకి వేట సరదా అనీ, ఈమారు సీతాపతివాళ్ళు తమ యింటికి వచ్చినప్పుడు తాను కొట్టిన దుప్పికొమ్ములు యిస్తానని. అవి యెదురుగావున్న ద్వారాలకి రెండు వైపులా పెడితే చాలా అందంగా వుంటుందనీ. బావగారు తహశీల్దారుగిరీ నుండి రిటైరు కాగానే కాంతమ్మనీ. బిడ్డనీ తన ఇంటికి తీసుకుపోయి- సీతాపతికి మాత్రం పెద్దపులిచర్మం ప్రెజంటు చేస్తాననీ, ఆ కృష్ణాజనాన్ని చంకలో పెట్టి అతగాడ్ని సన్యాసుల్లో కలిపేస్తాననీ- ఇలా చాలా చొరవగా మాటలాడుతున్న రంగారావును చూస్తే. శ్యామలరావుకే విచిత్రం వేసింది. సమాజంలో ఇంత

జరిగిన కథ

శ్యామలరావు కృష్ణమోహన్ స్నేహితులు. లా స్టూడెంట్లు. శ్యామలరావు ఆశయం గొప్పది. కారణం తన తల్లి మూగది. ఆమె అనేక బాధలకు లోనై చనిపోయింది. మానసికంగా బాధపడే అమ్మాయినే పెళ్ళి చేసుకోవాలనే తన నిర్ణయాన్ని తెలుపుతాడు స్నేహితుడు. మోహన్ సెలవులకు వెళ్ళిపోతున్న రోజున మోహన్ తల్లి కామాక్షమ్మ కొడుకు విషయంలో అమిత ప్రేమ చూపుతుంది. కానీ మోహన్ సరోజ వివాహ విషయంలో మాత్రం విముఖత కనబరిచింది. కారణం సరోజకు ఫిట్స్ జబ్బు. శ్యామలరావు స్నానానికి వెళ్ళినప్పుడు చౌదరాణి విచిత్రంగా కలిపింది. స్నేహితుడు సాహూ శ్యామలరావు రాకను చూసి ఆనందపడిపోయాడు. చౌధరాణి భర్త తిరిగి వచ్చాడు. సరోజనికి వేరే పెళ్ళి సంబంధము గురించి సన్నాహాలు జరుగుతున్నాయి. శ్యామలరావు చౌధరాణి భర్తను చూచివచ్చేందుకు సాహూ ఇంటికి వెళ్ళాడు.

ఆమె పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. భర్త సాధింపులు ఎక్కువయ్యాయి. చౌధరాణి ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధమయింది శ్యామలరావు ఆమెను ఆ ప్రయత్నంనుంచి విరమింపజేశాడు. పెళ్ళిచూపులకు శ్యామలరావు సరోజనిని చూచేందుకు వచ్చిన సందర్భంలో ఫిట్సు వచ్చి పడిపోతుంది.)

సజీవంగా తనతండ్రి వుంటాడని, ఇంత వరకూ తనకి తెలియనందుకు ఆశ్చర్య పోయాడు

సీతాపతి నవ్వుతున్నాడేగాని. మన స్సంతా కలవరపెడుతునే వుంది. ఒక మారు వెళ్ళి చూసిరావాలనిపించింది. గానీ యింతలో రాజశేఖరం బయటికెళ్ళిన వాడు తిరిగొస్తూ కనిపించాడు.

"ఏఁవిటి రాజశేఖరంగారూ- మనలో ఎవరు పెద్దో. ఎవరు చిన్నో తెలియదు గనక పేరుపెట్టి పిలుస్తాను మరి. ఆఁ, అయితే బయటికెళ్ళిన పని ఏం జేసుకొ చ్చారు? మా కోసం రాత్రికి పొజేలు సిద్ధం చేయించారా. లేకపోతే మేకపోతు నేయిస్తున్నారా?"

మరొకమారు అందరూ నవ్వారు.

కాసేపు గడిచిన తరవాత ఈ యమ యాతన భరించలేకపోయాడు సీతాపతి. డాక్టరు కొద్దిసేపట్లో వచ్చేస్తాడు. అప్పుడు పిల్ల అడగటం తాము చెప్పడం కంటే ముందు తాము చెప్పాలని సిద్ధపడ్డాడు.

"తమతో నేనొక మనవి చేసుకో వాలి...."

"మామూలు భాషలో నే మాట్లాడండి" మధ్యలోనే చెక్ పేశాడు రంగారావు. "మనవలూ, మనవరాళ్ళూ నా కొద్దు. మాటాడండి. చాలు— గానీ మీ కంటే ముందు. నేనొక మనవి చేసుకుంటు న్నాను మీతో— కళ్యాణి కాపురపు విషయమై మాటాడకండి మీరు దయ చేసి। అసలంటే నాకు అసహ్యం।"

అతని సహృదయతకి కరిగిపోయాడు శ్యామలరావు. ఎంత మంచి తండ్రికి కొడుకనన్న దీమాతో ముందుకు వంగి కూచున్నాడు।

"ఆ విషయంకూడా కాదు...

"మరి?"

"మరేం లేదు...." రాజశేఖరం సాయంచేశాడు. "మీకు నీలకంఠం చెప్పలేదనుకుంటాను. చెప్పొద్దనికూడా అన్నాంలెండి. క్షమించండి. గా నీ ఇప్పుడు చెప్పక తప్పదు. అమ్మాయికి సంవత్సరంనుండీ హిస్టీరియా వుంది" చాలా శ్రమతో ఆ వాక్యం పూర్తిచేశాడు.

"హిస్టీరియానా?" దిగ్గున లేచి కూర్చు న్నాడు రంగారావు. మునుపటి ధోరణి మాయమైపోయింది. హటాత్తుగా గంభీ రంగా మారిపోయాడు. ఒక క్షణం మౌనంగా వుండి।తర్వాత ప్రశ్నించాడు. "ఎంతకాలం నుంచి వుంది."

"సంవత్సరం దాటింది. మందులిప్పి స్తున్నాం. పెళ్ళయితే నయం కావొచ్చు నని డాక్టర్లు చెపుతున్నారు" సీ తా ప తి ప్రతి అక్షరాన్ని ప్రాధేయ పూర్వకంగా ఉచ్ఛరిస్తూ నిజంగా మనవి చేశాడు.

"అరే. మాకు నీలకంఠం చెప్ప లేదే?..."



"అదే.... అదీ.... తమరూ...." కంగారుపడాడు నీలకంఠశాస్త్రి.

"మేమే చెప్పొద్దని అతన్ని బ్రతిమాలాం. హిపీరియా అనగానే ఎవరికయినా భయవేఁగదా? ఇదేం ప్రమాదకరంకాదు. ఆ మాట ఎవరూ వినిపించుకోరు. జీవితాంతం బాధపడవలసి వస్తుందేమోనని అనుమానంతో తిరస్కరిస్తారు.

గానీ తల్లిదండ్రులకు భారమైపోకూడదు ఆడపిల్ల, పెళ్ళయి, పిల్ల అత్తవారింట సుఖపడాలనే కోరిక. దాని అనారోగ్య కారణంగా, చంపుకోలేరుగదా ''

''మరేమైనా సంబంధాలు యింతకు ముందు చూశారా?'' రంగారావే అడిగాడు.

ఆ ప్రశ్నతో వాతావరణం ఒక క్షణం నిశ్శబ్దం ఆవరించుకొంది. ఏం చెప్పాలో ఎవరికీ తోచలేదు గానీ కాంతమ్మ ధైర్యంచేసింది ''ఒక సంబంధం అనుకున్నాం అన్నగారూ! గానీ పిల్లకి ఇలా అనారోగ్యమని తెలియగానే వాళ్లు తప్పుకున్నారు'' జవాబు చెప్పింది. రాజశేఖరం తలొంచుకున్నాడు.

''అరెరే! నీలకంఠం చేత ముందుగానే మాకు చెప్పించవలసింది ఈ రావడాలూ, పోవడాలూ మీకూ మాకూ శ్రమే కదా? హిస్టీరియా అంటే ఎలాంటి జబ్బో నాకు తెలుసు. రోగిని చంపేయదుగానీ బతక నివ్వదు కూడా. అదీ ఒక్క రోగి మాత్రం పడేబాధ కాదుగదా? హిస్టీరియా! పడేవాళ్ళ కంటే రోగికింద పాటు పడేవాళ్ళదే ఎక్కువ బాధ! అలాంటి పిల్లని మా వాడికిచ్చి చేస్తామని ఎలా అనుకున్నారు మీరు? క్షమించండి. ఈ మాట మీ ఎదురుగానే అనవలసింది. కాదేమో గానీ, మీకు మాత్రం తెలియదా! తెలిసి తెలిసి ఈ పని చెయ్యలేం! అబ్బాయి గొంతు కొయ్యడమే గదండీ యిది?''

అంతే!

అంతకంటే ఏ మంచివాడుగానీ మరేం వంటాడు?

మంచివాడు గనక శాంత మర్యాదగా తిరుతున్నాడు. అదే దురుసు పెళ్ళివాళ్ళయితే కస్సు బుస్సుమని గావు కేకలేసి వెళ్ళిపోతారు. గానీ ఎవరటగానీ తన పిల్లని చేసుకోవడం మాత్రం కల్ల!

సీతాపతికి కళ్ళ నీళ్ళ పర్యంతమైంది.

''ఐతే ఆ అమ్మాయికి పెళ్ళే కాదా?''


శ్యామలరావు తండ్రి నడిగాడు. వదుడు ఆలా కలగజేసుకోవడం అక్కడున్న వాళ్ళందరితోపాటు రంగారావుకి కూడా విచిత్రమనిపించింది. వెంటనే జవాబు చెప్పలేక పోయాడు.

''నీకు తెలియదులే చెప్తాను'' అన్నాడు.

''చెప్పండి. ఆ అమ్మాయికి పెళ్ళి కాదా?''

''ఔతుంది. మరో సంబంధం చూసుకుంటే...'' నసిగాడు రంగారావు. శ్యామలరావు సీతాపతి వైపు చూశాడు. క్షమించండి. నేను మీ అమ్మాయిని చూడొచ్చా?'' చాలా వినయంగా అడిగాడు. ఎందుకా అని విస్తుపోతున్నాడు రంగారావు శ్యామలరావు ప్రవర్తన అర్థం కావడం లేదు.

సీతాపతికి ఏం జవాబు చెప్పాలో తోచలేదు.



ఇంతవరకూ వచ్చింది గనక నీలకంఠం వున్న సంగతి కాస్త చెప్పేశాడు. "మీరు రావడానికి క్షణం ముందే అమ్మాయి ఫిట్స్ వచ్చి పడిపోయింది. ఇంకా తేరుకోలేదు."

"డాక్టరుకి కబురు పెట్టాం." చెప్పాడు రాజశేఖరం.

ఇంక ఒక్క క్షణం ఆ యింట్లో ఉండ కూడదనిపించింది రంగారావుకి. ఎంత దగా! జబ్బు పిల్లని గదిలో పెట్టుకుని, తమతో పెళ్ళి కబుర్లు ఆడేస్తున్నారా? మోసం చేసి పెళ్ళి చేసి తన కొడుకు గొంతు కొయ్యాలని చూశారు.

మాటల్లో డాక్టరొచ్చారు. రాజశేఖరం లేచి డాక్టర్ని ఇంట్లోకి తీసుకొని వెళ్లాడు.

"మరిమేం కూడా వెళ్తాం." నిల్చున్నాడు రంగారావు.

"కూర్చోండి. వెళ్దాం." అంటూ తాను లేచి నిల్చున్నాడు శ్యామలరావు. "నేను మీ అమ్మాయి నొకసారి చూస్తాను." అన్నాడు సీతాపతితో.

"ఇప్పుడా." సీతాపతి ఆశ్చర్యపోయాడు.

"అవును, ఇప్పుడే, ఈ పరిస్థితిలోనే చూస్తాను. దయచేసి మరోలా అనుకోకండి. జబ్బు పిల్లని చూడాలని ఏదో తమాషా కోసం నేను అనడం లేదు. చాలా సిన్సియర్‌గా అడుగుతున్నాను. చూపిస్తారా?' అడిగాను.

రంగారావు వైపు చూస్తూ సీతాపతి నిల్చున్నాడు.

రంగారావు కేంపి అర్థం కావడం లేదు.

సీతాపతి వెంట శ్యామలరావు లోపలి కెళ్ళాడు. ఒక్కడే పట్టబడి పోవడానికి జడిసి నీలకంఠశాస్త్రి కూడా వాళ్ళ వెంట జారుకున్నాడు. తిరపతమ్మ, రంగారావు మిగిలిపోయారు.

"ఏంవిటిది? ఎందుకు చూస్తానంటున్నాడు శ్యామల్రావ్?"

"ఏమో, అతగాడి తిక్కకి అర్థాలు నన్నడగొద్దు. అయినా నీకు మరీ తిక్క. హిస్టీరియా కేంపిటి, పింగినాదం. మా అత్తగారింట్లో నైతే ప్రతిఆడదానికి హిస్టీరియానే శుభ్రంగా ఆ మూడు ముళ్ళూ పడేయించక...."

"నోర్ముయ్!" మధ్యలోనే అరిచాడు రంగారావు.

కొడుకు బ్రతుకుకంటే తిరపతమ్మ మాట ఎక్కువ కాదు తనకి. తనుచచ్చినా వొప్పుకోడు ఈ పెళ్ళికి.

అన్న మొహం లోకి చూడగానే భయం వేసింది తిరపతమ్మకి. అతనికి కోపం రానే రాదు. ఒస్తే మాత్రం ప్రళయ రుద్రుడు. వాళ్ళకి కూడా మరేం తోచక లోపలి కెళ్ళారు. భీతావహంగా వుంది రోగి పరిస్థితి. వెక్కి విరుచుకు పడిపోతూ, దొంగలు తన్నుకుంటోంది. "ఏం భయంలేదు పరవాలేదు. ఒక్క ఇంజక్షన్‌తో సర్దుకుంటుంది." అంటున్నాడు డాక్టరు.

సర్దుకునే దాకా చాలా భీభత్సమై పోయింది.

చూస్తూ నిల్చున్నాడు శ్యామల్రావు.

ఇంత అందమైన అమ్మాయికి, అంత వికారమైన రోగమా? అన్యాయం!! అలా చూస్తుండగా డక్టరు చెప్పినట్టు పదినిమషాల్లో సర్దుకుంది. ప్రశాంతంగా సరోజని నిద్రపోతోంది.

అంతేనన్న మాట, పది నిమిషాల్లో ఒక ఇంజక్షన్‌తో సర్దుకునే జబ్బు ఖరీదు ఒక జీవిత కాలం అవివాహితగా గడపడమా? దారుణం!

బయట కొస్తుండగా గుమ్మం దగ్గిర సీతాపతితో చెప్పాడు నెమ్మదిగా. "నేను మీ అమ్మాయిని చేసుకుంటాను. తప్పక చేసుకుంటాను దిగులు పడకండి."

(సశేషం)


టీచర్ : నిన్న ఇంటి దగ్గర వ్రాసుకొని రమ్మన్న కాంపోజిషన్ అందరూ వ్రాసుకొని వచ్చారా? వ్రాయని వాళ్ళందరూ నిలబడండి.

(గోపి సగం కూర్చున్నట్లుగా. సగం నిలబడి నట్లుగా ఉండును)

టీచర్ : అదేమిటిరా గోపీ అలా నిలబడ్డావేం? ఇంతకి నువ్వు వ్రాసినట్లా వ్రాయనట్లా?

గోపి : నేను సగమే వ్రాసానండి నిలబడాలో. కూర్చోవాలో అర్థం కాలేదండి.

—ఎమ్. ఎన్. వరమూర్తి, అనకాపుత్తూర్.



అనగనగా ఒక ఆఫీసు

"దేశంలో వున్న అన్ని ఆఫీసులు చేస్తున్న పన్లొకటే, మా ఆఫీసు పేరు తెలుసుకొని ఏం చేస్తావులేవోయ్!" అంటారు ఆ ఆఫీసులో పన్జేసే కుట్ర గుమస్తాలు. ఎవరైనా వాళ్ళ ఆఫీసు పేరు అడిగితే.

''మా ఆఫీసు బహు చక్కనిది. వెరీ సిన్సియర్ ఇన్ ఎవరిథింగ్'' అంటారు ఆఫీసరు.

''వెధవది మా ఆఫీసులో పనిచేసే వాళ్ళెవరూ లేరు. అందరూ బద్ధకస్థులే। నే లేకపోతే, నామాట భయం లేకపోతే, మా ఆఫీసులో ఒక్కవెధవ పన్జేసేవాడు కాదు. నేనుండటంవల్ల యీ ఆఫీసు ఒక దారో నడుస్తూంది। నేనుగాని లేకపో

తీనా!!" ఆఫీసు సూపరిన్ టెన్ డెంటుగారి కామెంటు.

మా ఆఫీసులో పనిచేసే కుర్రాళ్ళు ఉత్త కబుర్లరాయుళ్ళు! పని చేతకాదు! నేర్చుకోవాలన్న ఆసక్తి లేదు! అన్ని పన్లు మా వల్లె జరగిపోతున్నాయి!!" సీనియర్ క్లార్కుల గోల.

"అందరు బాబులు మంచోళ్లు! మా రాజులు!" అఫీసు జవాను కాంప్లిమెంటు.

ఇంత చరిత్ర వున్న ఆ ఒకానొక ఆఫీసు అందరికీ దూరంగా ఊరికి ఓ మూల పడివుంది. ఆ మూలకి వెళ్ళాలంటే రెండు బస్సులు మారాలి.

రెండు బస్సులు మారి చేరతారు సీనియర్ క్లార్కులు.

ఐదు మైళ్ళ సైకిల్ మీద "చల్ మోహనరంగా" పాట పాడుతూ లోపల "ఈ బ్రతుకింతే" పాట పాడుకుంటూ ఆఫీసుకు చేరతారు కుర్రగుమాస్తాలు.

మొదటివారంలో బస్సుల్లో, మిగతా రోజులలో కాలినడకన చేరుకుంటాడు జవాను. వీళ్ళందరూ చేరిన ఐదు నిము షాలకి సూపరిన్ టెన్ డెంటు స్కూటరు మీద హాజరు.

మరో పదినిమిషాలకి కార్లో ఆఫీసరు ప్రవేశం. ఒకానొకరోజు ఆ ఒకానొక ఆఫీసులో —

గడియారం పదిన్నర అయిందంటూ వుండగా, గుమాస్తాలు నలుగురూ సీట్లలో కూర్చుని ప్రయాణ బడలిక తీర్చు కుంటున్నారు.

జవాను పనిచేస్తున్నట్టే పనిచేయటం లేదు. కుర్రగుమాస్తాలు సినిమా కబుర్లు, సీనియర్ గుమాస్తాలు ఇంటి కబుర్లుమొదలయ్యాయ్. ఒక రెండు నిమిషాల్లో మరో రెండు నిమిషాల్లో అంటే సూప రిన్ టెండెంట్ గారి రాకతో అవి ఆగి పోయాయ్.

ఆఫీసరుగారి రాకతో ఆఫీసంతా పూర్తి నిశ్శబ్దాన్ని వింపుకొంది.

ఆఫీసరుగారు వొచ్చిన ఐయిదు నిమిషాల్లో సూపరిన్ టెంటుగారికి, పిలుపొచ్చింది. అంత త్వరగా పిలుపు ఎందుకు వచ్చిందో అర్థం కాలేదెవరికీ

ఎవరి వూహా కందినట్టు వాళ్ళు వూహించుకోవడం మొదలెట్టారు.

ఆలోచిస్తూనే లోపలికి వెళ్ళాడు సూప రిన్ టెన్ డెంట్, లోపలికి వచ్చిన సూపరిన్ టెన్ డెంట్ ఆఫీసరుగారి మొహంలోకి డైరక్టుగా చూడలేకపోయాడు ఆ ప్రయత్నంలో ఆఫీసరుగారి మొహంలో రంగులు మహా భయంకరంగా వున్నట్టూ. ఆయన గారి చూపులు, ఈయనగార్ని కాల్చేసే టంత దారుణంగా వున్నట్టూ గ్రహించాడు సూపరిన్ టెన్ డెంటు.

ఆఫీసరుగారు మాట్లాడటానికి ప్రయ

త్నిస్తూవున్నారు. కానీ ఆయన్లోని కోపం, మాటని బయటకి రానీయడంలేదు.

"సార్" సూపరింటెండెంటే కలుగ జేసుకుంటున్నాడు. ఆఫీసరుగారికి కోపం ఎక్కువవుతోంది. చూపుల్లో, వొంట్లో సర్వం కోపమయమే!

"సార్!!" విషయం తెలియని సూపరింటెండెంటు మళ్ళీ అన్నాడు కంగారుగా, భయం భయంగా వినయాతి వినయంగా అన్నాడు.

ఆఫీసరుగారు కాస్త తమాయించుకొని "చూడండి" అన్నారు.


సూపరింటెండెంటుకి విషయం కొంచెం కొంచెంగా అర్థమవుతూన్నటనిపించింది.

"చూడండీ! రేపు డెలివర్ చేయ్యాల్సినఫైలు కనబట్టంలేదు."

విషయం అర్థమయింది సూపరింటెండెంటుకి ఆ తర్వాత ఆఫీసరుగారు "ధాం" అని ప్రేలుతారని. ఆ ప్రేలుడికి తన మొహం పగులు తుందని కూడా తెలుసు. తెలిసినా తెలియనట్టుగానే నిలబడ్డవాడు నిలబడ్డట్టే వుండిపోయాడు.

"ఇది ఎలా జరిగింది ఎందుకు జరిగింది?" ఆఫీసరుగారి కంఠస్థాయి, ఇంతై అంతై అంతంతాయె! ఆ కంఠస్థాయి సూపరింటెండెంటుని "ఎ" క్లాసు జైల్లో పడేసింది.

"ఆ ఫైలు దొరక్కపోతే ఏమవుతుందో తెలుసా?" తెలుసు సూపరింటెండెంటుకి. కానీ తెలుసుకున్నట్టు పెదాలు కదుపలేదు తల ఆడించలేదు.



"మాట్లాడరేం?...."

మాట్లాడితే ఆ కోపస్థాయి యింకా ప్తమసాలాని కలుపుకుంటుందని తెలుసు.

"అదిగానీ దొరక్కపోతే, వి ఆల్ విల్ గోటుడాగ్స్" ఆ సంగతి తెలుసు సూపరింటెండెంటుకి "వెళ్ళండి వెతికించండి! లేకపోతే....లేకపోతే" ఆయన మరో పది మాటల్ని వెతుక్కోకముందే- సూపరింటెండెంటు అతి వినయంగా తలూపి బయటకు దారి తీసాడు.

అతి జాగ్రత్తగా బయటకొచ్చిన

ఆయన అతి జాగ్రత్తగా హెడ్ గుమాస్తా వైపుకి దూసుకుపోయాడు. హెడ్డు మంచి బాలుడిలా లేచి నిలబడ్డాడు.

హెడ్డు సూపరిన్ టెన్ డెంటుగారి మొహం పరిశీలించాడు. మొహంలో కోపం ఎంత మోతాదులో వుందో తెలుసుకోడానికి ఎంతోసేపు పట్టలేదు హెడ్డుకి.

హెడ్డు మరీ మంచి బాలుడై పోయాడు. "రేపు డెలివర్ చేయాల్సిన ఫైలు కన పట్టంలేదు" "అరెరే!!"

"అరెరే ఏమిటయ్యా అరెరే!!"

అరెరే అంటే ఏమిటో చెబుదామను కున్నాడు హెడ్డు చెబితే-

సూపరిన్ డెంటుకి చాలా గుర్తుకొస్తాయ్.

తను ఆ మధ్య ఆయన్ని సినిమాకి తీసుకెళతానని తీసుకెళ్ళలేదు; మొన్నామధ్య వాళ్ళ పెద్దమ్మాయ్ కారు నలుపు పెళ్ళవటం కష్టమని నోరు జారాడు; వాళ్ళావిడ లావని తనతోటి గుమాస్తాతో అంటే అదికాస్త ఆయన చెవిలో వూదాడా గుమాస్తా. ఇలా ఎన్నో

అమ్మో ఇవన్నీ గుర్తుకొచ్చేయవూ!

"ఏమయ్యా. నీ కింద వున్నవాళ్ళంతే కుట్టాళ్ళు, నువ్వయినా జాగ్రత్త పడొద్దూ! ఛి ఛీ"

కుట్టాళ్ళయితే జాగ్రత్త వుండకూడదా! హెడ్డు కర్థంకాలేదు.

"ఆ ఫైలుపోతే ఏమవుతుందో తెలుసా!" అంటూ సీట్లో కెళ్ళిపోయాడు సూపరిన్ టెన్ డెంటు.

ఏమవుతుందో ఆలోచించు కొనేటప్పటికి హెడ్డుకంతా అయోమయంగా వుంది.

తనూ, తనపెళ్ళాం బిడ్డలూ, అమ్మో తన వాళ్ళంతా అన్యాయం అయిపోరూ!

తనకీ, తన పెళ్ళాం బిడ్డలకీ జరగబోయే అన్యాయం గుర్తొచ్చేటప్పటికి, ఈ ప్రపంచం మీద కోపం పుట్టుకొచ్చింది హెడ్డుకి రేపు రాబోయే చీకాకులు ఎల్లుండి మిగలబోయే చీకటి హెడ్డుకి గుర్తొచ్చి ప్రాణం లేకుండా చేసాయి అతగాడ్ని. వాళ్ళంతా కోపాన్ని వింపుకొని తన కంటే ఓ రెండు సంవత్సరాలు సర్వీసులోనూ తక్కువగావున్న గుమాస్తా దగ్గరకి వెళ్ళాడు

"ఫైలు పోయింది"

"రేపు డెలివర్ చేయాల్సిందేగా!"

"అయితే విషయం తెలుసు నన్నమాట!"

"విన్నాను"

హెడ్డుకి సీనియర్ గుమాస్తా ధోరణి నచ్చలేదు.

"విషయం తెలిసినా పట్టనట్టు కూర్చున్నారే!" అన్నాడు పట్టినట్టు నిలుచుంటే లాభం ఏమిటీ! అడగాలను కున్నాడు సీనియర్ గుమాస్తా. కానీ అడగలేదు. అతన్ని అలా ఎదురు

ప్రశ్నలేస్తే వూరుకోడని. తను మొన్న కాఫీ పోయించలేదన్న కోపం. ఆ మధ్య సూపరింటెండెంట్ చెవిలో వేసిన విషయం విన్న సినిమా చూపించలేదన్న విషయం-ఇత్యాదులన్నీ గుర్తొచ్చి పేట్రేగి పోతాడని-ఏం మాట్లాడకుండా కూర్చున్నాడు.

"చూడండీ! ఫైలు దొరక్కపోతే మనపని గోవిందా-మన పిల్లలపని గోవిందా! అంతా గోవిందమయ మవుతుంది. వెళ్ళండి వెతికించండి-ఫో!"

అంటూ అక్కడనుండి తన సీట్లోకి ఒక్క అడుగులో వెళ్ళి కూర్చున్నాడు హెడ్డు.

సీనియర్ క్లార్కుకి కోపం వచ్చింది. బాధేసింది. అరెంటినీ కలుపుకొని జూ. గుమాస్తాల దగ్గరకెళ్ళాడు.

"మీరెందుకు ఇక్కడికొచ్చారో మాకు తెలుసు" కోరస్‌లో పలికాయి జూ. గుమాస్తాల గొంతుకలు.

"ఆహా! అలాగేం! ఏమిటి తెలుసూ" కాస్త గట్టిగా అన్నాడు. సీనియర్ గుమాస్తా.

"మీరు కాస మెల్లగా మాట్లాడే ప్రయత్నం చేయండి" ఇద్దర్లో ఒకడే అన్నాడు.

సీనియర్ వాళ్ళని కిందకీ పైకీ చూడటం తప్ప ఏమీ చేయలేదు.

"ఫైలు పోయింది యింతేగా!!"



''అంతపెద్ద విషయం మీకింత చిన్నదిగా కనబడుతోందా''

''పోతే పోయింది. దొరికితే ఇక్కడ పనిజేస్తాం. దొరక్కపోతే వేరొకచోట''

''ఊఁ వేరేచోట-ఎవడోయ్ మీకు వేరేచోట వుద్యోగమిచ్చేవాడు.

''నీ కిస్తారేం?''

''మా రాజులా''

''పుచ్చిపోయిన నీ మొహానికివ్వగా లేంది మాకేం తక్కువ''

''ఎవరిదీ పుచ్చిపోయిన మొహం?''

''వేరే చెప్పాలా?''

''పనీపాట చేయలేని వాళ్ళకి మాటల దాటునరి మా ఎక్కువ''

''నువ్వు పనిజేస్తున్నావా?''

''చేయటంలేదూ? నే చేఁ...''

''వరి సర్లే. నీ పెళ్లాందగ్గిర చెప్పు కోవోయ్ ఈ బోడిమాటలు''

''ఏమిటా మాటలు''

''వున్నమాటే.''

''మర్యాదగా మాట్లాడండి''

''నీకా? మర్యాదా!!!''

''తున్'' ఇద్దరూ కోరస్‌లో నవ్వారు.

ఆ నవ్వు సీనియర్ కోపాన్ని రెట్టించింది. కోపం అసహ్యం మొహంలోకి తెచ్చుకుని-

''వరి సర్లే వెధవ నవ్వులూ, వెళ్ళండి వెతకండి ఫైలు'' అని అన్నాడు.

''నువ్వు వెతకవా?''

''ఎందుకు వెతకమూ?''.

''మరి వెతుకూ''

''ఏం ముందు మేం ఎందుకు వెతకాలి?'' నువ్వు ఎందుకు వెతకవ్?''

''నేను మీకంటే సీనియర్ని''

''సీనియర్ గీనియర్ జాంతానయ్. రేపు ఫైలు దొరక్కపోతే, రేపు మనమంతా చెట్టు కింద మనుషుల మవుతా మోయ్''

''హోయ్ ఏమిటోయ్ వోయ్''

''నువ్వు మమ్మల్ని అనొచ్చా?''

''నేను మీకంటే పెద్దాడ్ని''

''ఓయబ్బో!''

''వరి సర్లె వెక్కిరించారు. వెళ్ళండి. వెతకండి.''

''మీరు వెళ్ళండి వెతకండి''

''మీరు నాకు చెప్పేవాళ్ళయ్యారా?''

ఆ ముగ్గురి వాదనా ఆగడం లేదు. వాళ్ళ వాదన ఆపటానికి వచ్చిన జవాను మీదకి ముగ్గురూ విరుచుకుపడ్డారు.

''అసలు వీడే దీనికంతటికీ కారణం''

''ఈ వెధవ జాగ్రత్తగావుంటే ఇంత పని జరిగేదా?''

''అరేభయ్! తిని కూర్చోవడంతో సరిపోతుంది వీడికి.''

ఇలా సాగుతున్న వాళ్ళ ధోరణి సాగి సాగి ఫుల్‌స్టాప్ పెట్టుకుంది.


ఈతకు మించిన లోతు లేదు!

చిన్న కాలువైనా, పెద్ద చెరువైనా, లోతు తక్కువైనా, ఎక్కువైనా, ఈతగానికి ఒక్కటే! నీటిపైన ఈదుకుంటూ పోయే ఈతగాణ్ణి ఆ లోతు ఏమీ చేయలేదు. కాని, అక్కడక్కడ సుడిగుండాలు ఉంటవి. ఆ ప్రమాదాన్ని నేర్పరి అయిన ఈతగాడు ముందుగానే ఊహించి, తెలివిగా తప్పుకుంటాడు! అతని ఈతకు మించిన లోతులేదు, ఏరులేదు!

జీవిత సముద్రంలో కూడా ఎన్నో అవాంతరాలు ఉంటాయి. ప్రాణాలకే ముప్పురావచ్చు! కాని, నేర్పుగా, క్రమబద్ధంగా, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ఏర్పాటు చేసుకొనే సమర్థుడికి ఎంతమాత్రం భయంలేదు.

ఇలాగ వ్యవహరించడానికి, జీవితంలో ఒడుదుడుకులను తట్టుకోవడానికి ఒక్కటే మార్గం-
జీవిత బీమావారి భవిష్యదవసరముల ఎండోమెంట్ విధానం! భవిష్యత్తులో రాగల అవాంతరాల కోసం అక్కరాల ఏర్పడిన బీమా విధానం ఇది!

పూర్తి వివరాలు తెలుసుకొనే నిమిత్తం మీకు దగ్గరలోగల బీమా కార్యాలయానికి దయచేయండి.



జీవిత బీమాను
మించినది మరియొకటి ఏదియూ లేదు.



EP. LIC. 29 73

జవానుకి బాధేసింది, తను ఎలా— అర్థంకాలేదు! కోపం వచ్చింది వాళ్ళమీద ఏమీ అనలేక పోయాడు. కానీ వాడికి తెలుసు ఇంటికి వెళ్ళిన తరువాత, పెళ్ళాం బిడ్డల్ని ఈ నెపంతో తెగతిట్టేస్తాడని.

అనగనగా ఆఫీసు గొడవ గొడవగా వుంది.

అందరికీ రేపు తలపు కొచ్చి. రేపటి పరిస్థితి వూహకొచ్చి. తమని ఎవరో తుపాకితో నిలువునా కాల్చి చంపేస్తున్నట్టు బాధపడి పోతున్నారు. ఆఫీసరు గారికి మతి మతిలో లేదు.

సూపరింటెండెంటుకి, ఎవరో గొంతు నులిమేస్తున్నట్టుగా వుంది.

హెడ్ క్లార్కుకి కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయ్. సీనియర్ కుర్రకారుని ఎదిరించిన ఎదిరింపులు ప్లస్ ఫైలు విషయం కలిసి వొంటిని కండలు కండలుగా కోస్తున్నాయ్.

కుర్రకారుకి రేపు కాఫీలు. సినిమాలు తమ జీవితం విడిచి వెళ్ళిపోతున్నాయ్. అవి తెగబాధగా వుంది. జవాను తను చచ్చి పీనుగై పోయినట్టే. అయిపోతున్నాడు.

(కానీ, కానీ ఫైలు ఎవరూ వెదకడం లేదు) యిలా ఉండగా,

లోపల్నుంచి ఆఫీసరుగారి పిలుపొచ్చింది. అందరూ లోపలి కెళ్ళారు.

'బాయిస్' బాస్‌గారికి ఆ క్షణంలో అందరూ "బాయిస్" లా కనబడ్డారు.

"యూప్‌హార్!" అందరి కంఠాలు ఏక కంఠాలయినాయ్

"మనలో అంటే మీ అందర్లో అజాగ్రత్త పెరిగిపోతుంది" అందరి తలలూ కిందకి వేళ్ళాడాయి.

"లేకపోతే మాడండి ఫైలు ఈ బీరువా క్రిందే వుంది కానీ అది మనకంట పడలేదు. కనపడకుండా మనని ఏడిపించింది. మనని ఏడిపించిందీ అంటే మీ అజాగ్రత్తే దానికి కారణం."

అందరి మొహాల్లో హండ్రెడ్ క్యాండిల్స్‌ల బల్బులు వెలిగాయ్. శతకోటి దీపపు కాంతుల్ని మొహంలోకి పుంజుకొని వెయ్యేనుగుల బలాన్ని వొంట్లోకి తెచ్చుకొని. ఆనందంగా తలలు పైకి లేపారు

"నిజంగా మనం అదృష్టవంతులం. బాయిస్! ఇకమీరు జాగ్రత్తగా వుండాలి"

'ఆఫీసరుగారి ఆర్డరు విన్నారా?" అన్నట్టు సూపరింటెండెంట్, హెడ్డు గుమాస్తా వైపు చూశాడు "జాగ్రత్తోయ్" అన్నట్టు సీనియర్ కుర్రగుమాస్తాలవైపుకి చూడబోయి, చటుక్కున మొహం తిప్పేసుకున్నాడు.

"జాగ్రత్త! జాగ్రత్త!" అన్నట్టు కుర్రగుమాస్తాలు జవాను వైపుకి చూసారు.

జవాను గోడ వైపుకి చూసాడు. శుభ్రంగావున్న ఆ గోడ ఆ క్షణంలో జవాను కళ్ళకి పగిలిపోయినట్టనిపించింది. పగిలిపోయిన ఆ గోడ కూలబడిపోతే బావుండుననిపించింది జవానుకి.

సినిమా

అతి త్వరలో విడుదల కానున్న

దీప్తి ఇంటర్ నేషనల్ వారి సాంఘిక చిత్ర రాజము

“దేశోద్ధారకులు”

శ్రీ యు విశ్వేశ్వరరావుగారు చిత్ర సీమకు చిరకాల పరిచితులు ఆయన నిర్మించిన ప్రతిచిత్రం దేశభక్తి సాంఘిక జీవన విలువలతో నిండి వుంటుంది అంతే గాక పటుతరమైన కథ, సంభాషణలు, సంగీత సమ్మేళనంతో ప్రేక్షకులకు ఆనందాహ్లాదాలతోబాటు మరువరాని సన్నివేశాలతో నిండి వుంటాయి వీరిచిత్రాలు, ప్రేక్షకులకు ఏదో ఒక ప్రబోధాన్ని అందించటమే శ్రీ యు విశ్వేశ్వరరావుగారి ఆశయం అనటంలో సందేహం లేదు

నేటి దేశకాల రీతుల దృష్ట్యా అతి ప్రయాసల కోర్చి నిర్మించిన సాంఘిక చిత్ర రాజము 'దేశోద్ధారకులు' ఈ చిత్రంలో ప్రతి సన్నివేశము ప్రేక్షకుల హృదయాలను హత్తుకొనే రీతిని చిత్రీకరించారు ప్రఖ్యాత చలన చిత్ర దర్శకులు శ్రీ పి యస్ రావుగారు.

పద్మశ్రీ ఎన్ టి రామారావు అత్యద్భుతంగా నటించి విడుదలకు సిద్ధంగా వున్న ఈ చిత్రంలో వాణిశ్రీ సావిత్రి శుభ నాగభూషణం, రాజబాల, ప్రభాకర రెడ్డి, అల్లు రామలింగయ్య, పద్మనాభం ముఖ్య భూమికలు ధరిస్తున్నారు

సంగీతం కె వి మహాదేవన్ కెమేరా, జి కె రాము కళ ఎస్ కృష్ణారావు దర్శకత్వం పి యస్. రావ్ బి ఏ (లిట్) నిర్మాత యు విశ్వేశ్వరరావు బి యస్ సి విడుదల విజయా




"దేశోద్ధారకులు" లో ఎన్. టి. ఆర్, శుభ.

సావిత్రి ఆర్ట్స్ పిక్చర్స్ ప్రొడక్షన్ నెం. 1

అశేష ఆంధ్ర ప్రేక్షకుల ఆదరాభిమానాలు చూరగొని అపూర్వ కళాకారిణిగా, దర్శకురాలిగా, నిర్మాత్రిగా గొప్పప్రఖ్యాతి పొందిన కళాతపస్వి శ్రీమతి సావిత్రి శ్రీయుతులు వెంకటరత్నం పి సుబ్రహ్మణ్యం నిర్మాతలుగా స్థాపించిన సావిత్రీ ఆర్ట్ పిక్చర్స్ వారి ప్రథమ కానుక "ప్రొడక్షన్ నెం. 1"

ప్రముఖ బాక్సాపీస్ దర్శకుడు శ్రీ బి వి ప్రసాద్ దర్శకత్వంలో నిర్మించనున్న ఈ చిత్రానికి కథ శ్రీ టి. వి పాటు సమకూర్చారు. న్యాయం ఒక్కొక్కప్పుడు అన్యాయంగా ప్రవర్తించే అవకాశం వుంది న్యాయ స్థానాలకు గుడ్డి కొన్ని సమయాల్లో అబద్ధమైన నిజాన్ని వినే చెవులేతప్ప, నిజాన్ని నిజంగా దర్శించే నేత్రదృష్టి కొరవడు తుందని అటువంటి సమయాల్లో కొంత మంది నిర్దోషులు ఆ అన్యాయానికి ఆహుతి అవక తప్పదని- ఏది ఏమైనా



"దేశోద్ధారకులు" లో రామారావు, వాణిశ్రీ, నాగభూషణం.

దోషులు తాత్కాలికంగా తప్పించుకున్నా, చట్టాన్నుంచీ శిక్షనుంచీ శాశ్వతంగా తప్పించుకోలేరనే గొప్ప నీతిని పునరుద్ఘాటించే చక్కని చిత్రం "ప్రొడక్షన్ నెం. 1"

"మంచి మనసులు" చిత్రం తరువాత శ్రీమతి సావిత్రి న్యాయవాది పాత్రలో చేయబోయే మేఘ గర్జనలు అన్యాయాన్ని కూకటివ్రేళ్ళతో కదిలిస్తాయి దోషుల హృదయాల్లో విద్యుత్ పిడుగులు సృష్టిస్తాయి. ఉదాత్తమైన ఈ పాత్రలో శ్రీమతి సావిత్రి తనకు తానే సాటి అని నిరూపించుకోనున్న ఈ చిత్రానికి జనవరి పదిహేనవ తేదీన విజయా గార్డెన్స్‌లో రెండు రికార్ చేయబడడంతో నాంది ప్రస్తావన జరిగింది. జనవరి ఇరువది ఐదవతేదీనుంచి సెట్స్‌మీదికి వెళ్ళిన ఈ చిత్రానికి ఒకేసారి తెలుగు-తమిళభాషల్లో కూడా చిత్రీకరించనున్నారు. ఏప్రిల్ నెలాఖరులోగా షూటింగ్ కార్యక్రమం పూర్తిచెయ్యాలని నిర్మాతల సంకల్పం. చాలాకాలం తరువాత హాస్యచక్రవర్తి పద్మశ్రీ రేలంగి వెంకట్రామయ్య మళ్ళీ ఈ చిత్రంలో వెండితెరమీద సాక్షాత్కా-

రించి ప్రేక్షకులకు కనువల విందుగ కావించనున్నారు

నటీనటవర్గం సావిత్రి కృష్ణం రాజు. విజయనిర్మల. ప్రభాకరరెడ్డి రాజ నాల. అల్లు రామలింగయ్య ఛాయాదేవి. మీనాకుమారి పి వెంకటేశ్వరరావు. గోకిన రామారావు. ఆనందమోహన్. ప్రముఖ స్టేజి నటుడు తారా కృష్ణ. ఆర్జా జనార్ధనరావు మ స్టర్ సతీష్ మొద లైనవారు ముఖ్య భూమికలను ధరించ నున్న ఈ చిత్రంలో ప్రముఖ హాస్య చక్రవర్తి రేలంగి వెంకట్రామయ్య. తమిళ, తెలుగు ప్రేక్షకునను ఏకధాటిగా నవ్వించగల నవ్వుల నటుడు న గే ష్ చక్కని హాస్య పాత్రలను పోషిస్తు న్నాడు.

సాంకేతిక వర్గం కథ టి వి బాబు. సంభాషణలు మోదుకూరి జా న్స న్ సంగీతం కోదండపాణి కెమేరా ముఖ దేవ్ కళ కళాకార్ కూర్పు అంకిరెడ్డి మేకప్ చక్రపాణీ. కాస్ట్యూమ్స్ వెంకట రావు. ప్రొడక్షన్ యం వి. రామా రావు కో-డైరెక్టర్ ఇ మోహనదాస్ సహకార దర్శకులు వి విద్యాసాగరరెడ్డి. నత్యం నిర్వహణ డి. పార్థసారధి

దర్శకత్వం బి. వి ప్రసాద్


నిర్మాతలు . సావిత్రి. టి. వెంకట రత్నం. పి. సుబ్రహ్మణ్యం.

బంగారు మనసులు

కె యస్ ఆర్. పిక్చర్స్ వారి "బంగారు మనసులు" చిత్రం పూర్తయి రీరికార్డింగ్‌కు సిద్ధమౌతున్నది ప్రముఖ నవలా రచయిత శ్రీ కృష్ణమోహన్ రచ నలో అతి సర్వాంగ సుందరంగా తయా రయిన ఈ చిత్రంలో నాయకిగా జమున ఇంతవరకూ ప్రేక్షకులు ఊహించని విధంగా నటించి తన పాత్రకు న్యాయం చేకూరుస్తూ జీవంపోశారు ఈచిత్రంలో యింకో చెప్పుకోదగ్గ విశేషం- వి లన్ పాత్రలకే అంకితమైపోయినట్లుగా ఊహిం చబడుతున్న సత్యనారాయణ ఇంతవరకూ కనీ వినీ ఎరుగని క్రొత్త తరహాపాత్రను పోషించారు ఆయన నటనా కౌశల్యానికే ఆంధ్రప్రేక్షకులు ఆశ్చర్యపోక తప్పదు

రెండు నరిక్రొత్త తరహా పాత్రలతో విశాలాంధ్ర అంతటా త్వరలో విడుదల కాబోతున్న ఈచిత్రం సాహితీరంగంలో వినూత్నను సృష్టించబోతున్నది డిటె క్టివ్ సాహిత్యంలో పేరు ప్రఖ్యాతులు గడించిన శ్రీ కృష్ణమోహన్ రచనను ఆదరించి అత్యంత ప్రయాసల కోర్చి చక్కని చిత్రంగా రూపుదిద్దిన దర్శక నిర్మాత శ్రీ కె. ఎస్. రెడ్డి అభినంద నీయులు?

అగ్రశ్రేణి సంగీత దర్శకునిగా పేరు గడించిన శ్రీ సత్యం ఈ చిత్రంలోని ఆరుపాటలకు జీవం పోశారు. ఆరు



ఎస్. వి. ఎస్. వారి "డబ్బుకు లోకం దాసోహం" లో
జమున, ఎస్. టి. రామారావు.

పాటలూ ఆణిముత్యాల్లాంటివే. సందేహం లేదు. ఛాయాగ్రహణంలో సిద్ధహస్తులైన శ్రీ కన్నప్ప ఈ చిత్రానికి ఛాయాగ్రహకులు.

ఈ చిత్రంలో యింకా రాజసులోచన, చంద్రమోహన్, అల్లు రామలింగయ్య, త్యాగరాజు, కె. వి. చలం లీలారాణి, రామదాసు, మాగోపి, ఛాయాదేవి, మీనాకుమారి, శ్రీరంజని (జూ). బేబీ గౌరి, ధూసారపు వెంకటేశ్వరరావు. అంజిబాబు, వేళంగి, వెంకటేష్ అప్పారావు, సుశీల, మంజుల, సుజాత నటీ నటులు. కృష్ణకుమారి అతిథినటిగా కనుపిస్తారు.

అసోసియేట్ దర్శకుడు : కె యస్. ప్రసాదు.

ఆంధ్ర శ్రీ లక్ష్మీనారాయణ ఫిలింస్, సీడెడ్ జయలక్ష్మీ పిక్చర్స్, నైజాం ఉషా ఫిలింస్; మైసూర్ నటేష్ మూవీ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా విడుదల.

జీ వి త ం

శ్రీయుతులు సూర్యచంద్రరావు, గిరిబాబు గారలు శ్రీధర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో నిర్మిస్తున్న చిత్రం "జీ వి త ం" సెన్సారు పూర్తిచేసుకొని, విడుదలకు సిద్ధంగా వున్నది. ఈ చిత్రంలో పసం



పూర్ణా మూవీస్‌వారి "స్త్రీ" లో చంద్రకళ

దయిన ఐదుపాటలున్నాయి. రెండు పాటలు చక్కని ఔట్‌డోర్ దృశ్యాలతో చిత్రీకరించారు ఇన్‌డోర్‌లో చిత్రీకరించిన మిగిలిన మూడు పాటలలో ఒకపాట వయ్యారి నాట్యతార జ్యోతిలక్ష్మిపై చిత్రీకరించబడింది

జీవితంయొక్క పరమార్థమేమిటో తెలియజెప్పే ఈ చక్కని సాంఘిక చిత్రంలో శోభన్‌బాబు, శారద, జయంతి కృష్ణంరాజు జ్యోతిలక్ష్మి బేబి డాలీ ముఖ్యపాత్రలలో కనుపిస్తారు

సుప్రసిద్ధ దర్శకులు శ్రీ కె యస్ ప్రకాశరావ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి మాటలు భమిడిపాటి రాధాకృష్ణ. సంగీతం రమేష్‌నాయుడు కూర్పు బి. గోపాలం. కెమెరా సత్యనారాయణ. సహకార దర్శకుడు కె. రాఘవేంద్రరావు సహాయ దర్శకుడు వి సత్యనారాయణ రెడ్డి లక్ష్మి ఫిలింస్ విడుదల

విశ్వభారతి ద్వితీయ చిత్రం

విశ్వభారతివారి రెండవ చిత్రం లాలూకు రికార్డయిన మూడు పాటలను

వరి ఒకటినుండి ఏడవ తేది వరకు మైసూర్ బృందావన్ గార్డెన్స్ లాల్ బాగ్ మొదలైన రమణీయ ప్రదేశాలలో అక్కినేని నాగేశ్వరరావు, లక్ష్మి కృష్ణం రాజు, జయకౌశల్య, రాజ్ బాబు, రమా ప్రభలపై చిత్రీకరిస్తారు

వి మధుసూదనరావు దర్శకత్వంలో తయారవుతున్న ఈ చిత్రంలో యింకా గుమ్మడి, అంజలి సూర్యకాంతం, సాక్షి రంగారావు, సారధి కె వి, చలం, ధూళిపాళ, కాంచన (జూ) మొదలగు వారు నటీనటులు

నవయుగ ద్వారా విడుదలకానున్న ఈ చిత్రానికి సంగీతం టి, వి చలపతిరావు, సంభాషణలు బొల్లిముంత శివరామకృష్ణ కెమెరా సెల్వరాజ్, కూర్పు శ్రీ హ రి. నిర్మాత జి రాధాకృష్ణమూర్తి.

ఆజన్మ బ్రహ్మచారి

సుప్రసిద్ధ దిర్శకుల జాబితాలో ఒక రుగా నిలిచిపోయిన హాస్య నటుడు శ్రీ పద్మనాభం రేఖా అండ్ మురళి బ్యానర్ లో నిర్మిస్తున్న "ఆజన్మ బ్రహ్మచారి" హాస్య చిత్రం పూర్తయి అతి త్వరలో విశాలాంధ్ర అంతటా లక్ష్మి ఫిలింస్ ద్వారా విడుదల కాబోతున్నది

ఫుల్ లెంగ్త్ కామెడీతో నిర్మించిన ఈ చిత్రం ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొందగలదు అడుగడుగునా కడుపుబ్బ నవ్వించే సన్నివేశాలు ఈ చిత్రంలో కోకొల్లలు



వాసంతి సమర్పించు శ్రీ కల్పనాలయా వారి ప్రొడక్షన్ నెం-2 లో క్రొత్త తరహా పాత్రలో జమున.

స్క్రీన్ ప్లే, దర్శకత్వం శ్రీ పద్మనాభం వహిస్తున్న ఈ చిత్రంలో నాగభూషణం, పద్మనాభం రామకృష్ణ, కె వి, చలం రాజబాబు, గీతాంజలి, రాజనులోచన, లీలారాణి రాధాకుమారి ముఖ్య పాత్రధారులు



అన్నపూర్ణ కంబైన్స్ వారి "శారద"లో శోభన్‌బాబు.

శ్రీ వి పురుషోత్తం నిర్మిస్తున్న ఈ చిత్రానికి మాటలు పద్మరాజు, అప్పలాచార్య. సంగీతం కోదండపాణి, కెమేరా సత్యనారాయణ.

విడుదల : లక్ష్మీఫిలింస్.

రామరాజ్యం

ప్రముఖ దర్శక నిర్మాతలుగా పేరు గడించిన ఆదర్శ సోదరులు శ్రీయుతులు బాబూరావు. ప్రభాకర్‌గారలు అత్యంత రమణీయంగా చిత్రీకరించిన "రామరాజ్యం" మద్రాసులోని ప్రెస్‌వారందరికీ చిత్రాన్ని చూపించారు.


గ్రామ రాజకీయాల్లోని పట్టువిడుపులు ప్రతివారికీ అర్థమయ్యేట్లు యువదర్శకుడు శ్రీ బాబూరావు చక్కగా చిత్రీకరించారు ప్రతిషాట్‌లోనూ చక్కని వాతావరణం కల్పించి మేటి చిత్రంగా రూపొందించడంలో ఆయన ఎంత శ్రమ తీసుకున్నారో స్పష్టీకృతమౌతుంది చిత్రం ప్రారంభించేముందు దాదాపు సంవత్సరం పాటు ఎంతో ఆసక్తితో పేపరు వర్కు ముగించిన ఆయన కృషి రాణించిందీ చిత్రంలో. చక్కని టీమ్‌వర్కుతో. నటీనటుల సహకారంతో నిర్మించిన ఈ చిత్రం తప్పక ప్రజాదరణ పొంది తీరు



రమణ చిత్ర ఇంటర్ నేషనల్ వారి "దేవుడమ్మ"లో చలం.

తుంది ఇటువంటి చిత్రాలకోసమే ప్రజలు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్న ఈ తరుణంలో "రామరాజ్యం" ప్రేక్షకులను ఆనందింపజేయగలదు

రామవిజేత బ్యానర్ లో నిర్మించబడిన ఈ చిత్రంలో జగ్గయ్య, ఎస్. వి. రంగారావు, గుమ్మడి చంద్రమోహన్, నూతన నటుడు శరత్ బాబు కె. వి. చలం.



మద్రాసు, మైలాపూరులో జరిగిన నేతాజీ 76 వ జన్మదినోత్సవ మహాసభకు అధ్యక్షత వహించిన గవర్నరు శ్రీ కె. కె. షాను పూలమాలా కృతుల్ని చేస్తున్న ప్రెస్టేజి కల్చరల్ ఎకాడమి వైస్ ప్రెసిడెంటు శ్రీ డి. జయశంకర్.

రాజ్‌బాబు, అల్లు రామలింగయ్య. ప్రభాకరరెడ్డి. సావిత్రి. చంద్రకళ. లీలారాణి. శోజారమణి ముఖ్యపాత్రధారులు.

లక్ష్మీఫిలింస్ విడుదల.

జీవన తరంగాలు

ప్రముఖ నిర్మాత శ్రీ డి. రామానాయుడు నిర్మిస్తున్న "జీవన తరంగాలు" సాంఘిక చిత్రం "ఈ అందానికి బంధం వేశానొకనాడు" అని అతనంటే "ఆ బంధమే నా కందమైనదీనాడు...." అన్న ఆమె సమాధానంతో పూర్తయింది. ఈ పాటను జనవరి 30, 31 వ తేదీలలో మైసూరు బృందావన్ గార్డెన్స్ లో వాణిశ్రీ. శోభన్‌బాబుల పై అత్యంత సుందర రమణీయ ప్రకృతితో చిత్రీకరించారు దర్శకులు శ్రీ తాతినేని రామారావు.

సంగీత దర్శకులు శ్రీ జె. వి. రాఘ



రేఖా అండ్ మురళి వారి "అజన్మ బ్రహ్మచారి"లో నాగభూషణం.

వులు సంగీత సారథ్యం వహిస్తున్న ఈ చిత్రంలో మొత్తం ఏడుపాటలున్నాయి.

ప్రముఖ నవలా రచయిత్రి శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి కథ ఆధారంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో శోభన్‌బాబు, గుమ్మడి, చంద్రమోహన్, కృష్ణంరాజు, త్యాగరాజు, పద్మనాభం, రమణారెడ్డి, రావి కొండలరావు, వాణిశ్రీ, లక్ష్మి, సూర్యకాంతం, లీలారాణి, జూనియర్ శ్రీరంజని, నల్లరామ్మూర్తి, సీతారాం ముఖ్య తారాగణం.

నవయుగ ఫిలింస్ద్వారా విడుదలకాబోతున్న ఈచిత్రానికి సంభాషణలు ఆత్రేయ, పి. శెట్టి. పాటలు ఆత్రేయ, సి. నారాయణరెడ్డి, దాశరధి. కూర్పు మార్తాండ్. కెమెరా యస్ వెంకటరత్నం కళ ఎస్. కృష్ణారావు. అసోసియేట్ డైరెక్టర్ చెరువు ఆంజనేయశాస్త్రి సాంకేతిక నిపుణులు.

యాజమాన్యం తదితర వివరాలు

"జ్యోతి"

ఫారం 4 (8 వ నిబంధన ప్రకారం)

ప్రచురణ స్థలం	:	మద్రాసు
ఎంతకాలాని కొకసారి	:	మాస పత్రిక
ముద్రాపకుని పేరు	:	టి. వి నరసింహారావు
జాతి	:	భారతీయుడు
విలాసం	:	7. నాగేశ్వరరావు రోడ్, మద్రాసు-17.
ప్రకాశకుని పేరు	:	శ్రీమతి వి. లీలావతి
జాతి	:	హిందు
విలాసం	:	7A శివాజి స్ట్రీట్, టి. నగర్. మద్రాసు-17.
సంపాదకుని పేరు	:	శ్రీమతి వి. లీలావతి
జాతి	:	హిందు
విలాసం	:	7A, శివాజి స్ట్రీట్, టి. నగర్, మద్రాసు-17
పత్రిక యజమానులు	:	శ్రీమతి వి లీలావతి 7A, శివాజి స్ట్రీట్, టి. నగర్, మద్రాసు-17.

పై విషయాలు నాకు తెలిసినంతవరకు వాస్తవమైనవని తెలియచేయుచున్నాను.

మద్రాసు-17 [సం] వి. లీలావతి

పుస్తక సమీక్ష


మహతి-వ్యాస సంకలనం-ప్రచురణ: యువభారతి, 5 కింగ్స్వే. సికింద్రాబాదు-3 వెల-20 రూ.

స్వాతంత్ర్యానంతరం తెలుగువారి సంస్కృతిని సాహిత్యాన్ని సమీక్షించే నూరు వ్యాసాల సంకలనాన్ని ప్రచురించడమనేది ఏ విశ్వ విద్యాలయమో చెయ్యగలిగినపని. అటువంటిది పరిమిత వనరులూ, అవకాశాలూగల ఔత్సాహికుల సంస్థ. యువభారతి యిలాంటికృషి జరపడం ఎంతో అభినందనీయం. ఈ కార్యనిర్వహణకు యువభారతి కార్యకర్తలు పడ్డ కష్ట విషూరాలను తొలిపలుకులో వివరించారు. తెలుగువారు ఎందుకిలా ప్రవర్తిస్తారో అర్థం కావడంలేదనీ వాపోయారు. మేధావులు మన్నుతిన్న పాముల్లా నిర్వీర్యులై నారనీ. ఎందుకొచ్చిన స్వాతంత్ర్యం అంటూ మొహాలు వేలేసుకుని వున్నారనీ నిజం చెప్పేరు దీనంతటికీ కారణం ఆర్థికవ్యవస్థ అనీ దాని నంటిపెటుకుని వున్న సాంఘిక వ్యవస్థ అనీ అది మారితే గాని పరిస్థితులు మారవనీ. కాబటి నూతన సమాజ నిర్మాణానికి దోహదమయే సాహిత్యాన్ని ప్రోత్సహించడం అందరి ఆశయం కావాలనీ చెప్పినట్లయితే సాహిత్యంలోంచి రాజకీయాల్లోకి వెళ్లి పోతున్నావేమోననే భయం కలగవచ్చును ఏది ఏమైనా యువభారతి వారికృషి హర్షనీయం. చేతులు ముడుచుకుని కూర్చునే కంటె ఏదో ఒకటి చెయ్యడం మంచిది కదా.

ఈ సంపుటిలో కొందరు ప్రసిద్ధ రచయితల వ్యాసాలు మహతికి న్యాయం చేకూర్చేవిగా వున్నాయి. ఉదాహరణకు. యువతరం-కవిత. సమాజంమీద సినీమా ప్రభావం, స్వాతంత్ర్య యుగోదయంలో తెలుగు కవిత. తెలుగు సాహిత్యం మార్క్సిజం ప్రభావం. తెలుగు నవల నరి కొత్తపోకడలు మొదలగు వ్యాసాలు విషయ జ్ఞానంతో శ్రద్ధగా వ్రాసినవి కావడంవల్ల వర్ధమాన యువరచయితలకు విజ్ఞానదాయకంగా వున్నాయి కాని మరికొందరి వ్యాసకర్తలసాహిత్య పరిజ్ఞానం వినాశికి స్వాతంత్ర్యానంతరం నిలచిపోయినటుగా సందేహం కలుగుతుంది. వారు ఇటీవల తెలుగు సాహిత్యంలో వచ్చిన పోకడలను గాని, సాహితీ ప్రసంతిని ప్రభావితం చేసినవారి రచనలనుగాని శ్రద్ధగా పరిశీలించినటులేదు ఉదాహరణకు "పత్రికలు, కథలు" అనే వ్యాసంలో స్వాతంత్ర్యానంతరం వెలువడిన ముఖ్యమైన పత్రికలు, అవి కథా సాహిత్యానిచ్చిన ప్రాముఖ్యము కథా సాహిత్యాన్ని కొత్తమలుపు తిప్పిన ఉత్తమ కథలు. మొదలైన విషయాలగూర్చి వివరంగా వ్రాయలేదు. ఇలా కొన్ని ముఖ్య విషయాలను విస్మరించి నేలవిడిచిన సాముచేసిన వ్యాసాలు కొన్ని కనిపిస్తాయి మనకి

ఇలాంటి అనేక గంధకులకు బాధ్యులు రచయితలే అయినప్పటికీ, నూరు వ్యాసాల సంఖ్య పూర్తి కావడమనేది కాకుండా, ఉత్తమ రచనల సంకలనం వేయడమనేదే యువభారతివారి లక్ష్యమైనంతే బాగుండే ఉత్సాహవంతులతో కూడిన యువభారతి యీ లక్ష్యంతో మున్ముందు ఉత్తమ సాహిత్యాన్ని మరింతగా వెలువరించి సాహిత్యసేవ చేయగలదని ఆశిద్దాము.

డా. సూ



TYO11

MARCH 73



JYOTI-[redacted]
REGD NO: 8669
NO.14/71(N.P&P)
దీప్తి ఇంటర్‌నేషనల్
దేశోద్ధారకులు
ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాత: U.విశ్వేశ్వరరావు, బి.కాం; దర్శకత్వం: C.S.రావు, B.A.(Litt.)
సంగీతం: K.V.మహాదేవన్; కెమేరా: G.K.రాము - కళ: S.కృష్ణారావు